RNI No. APTEL/2008/23088
# తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in
తెలంగాణ తల్లి



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :213 సోమవారం , నవంబర్ 24, 2025, పేజీలు -20 వెల :5/-

### పాఠశాల సమీపంలో 20 కిలోల
## పేలుడు పదార్థాలు..



తెలంగాణ పత్రిక ప్రతినిధి: ఉత్తరాఖండ్‌లోని ఓ పాఠశాల సమీపంలో భారీగా పేలుడు పదార్థాలు లభ్యం కావడం తీవ్ర కలకలం సృష్టించింది. అల్మోరా జిల్లా సుల్ట్ ప్రాంతంలోని దబారా గ్రామంలో ఉన్న ప్రభుత్వ హయ్యర్ సెకండరీ స్కూల్ పక్కన పొదల్లో 161 జిలెటిన్ స్టిక్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. 20 కిలోలకు పైగా బరువున్న ఈ పేలుడు పదార్థాలు బయటపడటంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. పాఠశాల ప్రిన్సిపాల్ సుభాష్ సింగ్ మొదటగా పొదల్లో అనుమానాస్పద ప్యాకెట్లను గమనించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. హుటాహుటిన రెండు పోలీసు బృందాలు అక్కడచేరుకుని ఆ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నాయి. ఉధమ్ సింగ్ నగర్, నైనిటాల్ జిల్లాల నుంచి బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌లను కూడా రప్పించారు. డాగ్ స్క్వాడ్ జరిపిన గాలింపులో పొదల్లో కొన్ని జిలెటిన్ స్టిక్స్ ప్యాకెట్లు లభించగా, మరికొన్ని 20 అడుగుల దూరంలో దొరికాయి -మిగతా2లో

# అంతర్జాతీయ స్థాయిలో గ్లోబల్ సమ్మిట్

- రెండేండ్ల ప్రభుత్వ ప్రగతి, భవిష్యత్ ప్రణాళికలకు వేదిక
- ఫ్యూచర్ సిటీలో భారీ ఏర్పాట్లు
- దేశ, విదేశీ ప్రముఖులకు ఆహ్వానం
- అతిథులకు అత్యున్నత భద్రత
- పారిశ్రామికవేత్తలతో రౌండ్‌టేబుల్ సమావేశాలు
- విజన్ 2047 డాక్యుమెంట్‌కు తుది మెరుగులు
- 25 నుంచి సీఎం రేవంత్‌రెడ్డి వరుస సమీక్షలు





తెలంగాణ పత్రిక ప్రతినిధి: తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు ఘనంగా ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఉన్నతాధికారులను ఆదేశించారు. ఫ్యూచర్ సిటీలో డిసెంబర్ 8, 9 తేదీల్లో ప్రభుత్వం ఏర్పడి రెండేండ్లు పూర్తయిన సందర్భంగా గ్లోబల్ సమ్మిట్ పేరుతో విజయోత్సవాలను నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. దీని ఏర్పాట్లపై శనివారం మధ్యాహ్నం ముఖ్యమంత్రి సీఎంవో అధికారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్‌రంజన్, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి తదితరులు పాల్గొన్నారు. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేండ్లు పూర్తయిన నేపథ్యంలో విజయోత్సవాలను ప్రతిబింబించేలా ఫ్యూచర్ 2లో



## గాజాలో దారుణ పరిస్థితులు

'కాల్పుల విరమణ'లోనూ చిన్నారుల మరణాలు
ఒప్పందం తర్వాత 67 మంది పాలస్తీనా పిల్లలు మృతి
ఈ ధోరణి భయంకరమైనది : యూనిసెఫ్ ఆందోళన

తెలంగాణ పత్రిక ప్రతినిధి: అమెరికా మధ్య వర్తిత్వంతో ఇజ్రాయిల్-హమాస్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చినా.. అది నిత్యం ఉల్లంఘనలకు గురవుతున్నది. ఇజ్రాయిల్ ఈ ఒప్పందానికి పదే పదే తూట్లు పొడుస్తున్నది. గతనెల 11 నుంచి కాల్పుల విరమణ అమల్లోకి వచ్చిన విషయం విదితమే.ఇక అప్పటి నుంచి ఇజ్రాయిల్ జరుపుతున్న 2లో

# సత్యసాయి ప్రేమతో మనుషులను గెలిచారు
## సీఎం రేవంత్‌రెడ్డి




తెలంగాణ పత్రిక ప్రతినిధి: ప్రేమ ద్వారా ఏదైనా సాధించవచ్చని నిరూపించిన మహనీయులు సత్యసాయిబా అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, భారత ఉప రాష్ట్రపతితో కలిసి పుట్టపర్తిలో జరుగుతున్న సత్యసాయిబాబా జయంతి ఉత్సవాలకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ సత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాల్లో పాల్గొనడం అరుదైన అవకాశంగా భావిస్తున్నాం అన్నారు. ఆయన ప్రేమతో మనుషులను గెలిచారు. సేవలతో దేవుడిగా -మిగతా2లో

### పంచాయతీల్లో 50శాతంలోపే
# రిజర్వేషన్లు




- మార్గదర్శకాలు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- ఎంపీడీవోలకు వార్డు మెంబర్
- స్థానాలు.. ఆర్డీవోలకు సర్పంచ్ స్థానాల ఖరారు బాధ్యతలు
- 2011 జనాభా ప్రకారం ఎస్సీ, ఎస్టీ సర్పంచ్ రిజర్వేషన్లు
- 2024 కులగణన సర్వే ప్రకారం బీసీ రిజర్వేషన్లు
- జీవో 46ను విడుదల చేసిన సీఎస్

తెలంగాణ పత్రిక ప్రతినిధి: గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం రిజర్వేషన్లు ఖరారయ్యాయి. డెడికేటెడ్ కమిషన్ ఇచ్చిన నివేదికకు తెలంగాణ క్యాబినెట్ ఆమోదం తెలుపడంతో సర్పంచ్, వార్డు మెంబర్ల రిజర్వేషన్లకు విధివిధానాలను ఖరారు చేస్తూ శనివారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు జీవో నెం.46ను జారీ చేశారు.సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు 50 శాతం మించకుండా రిజర్వేషన్లు ఖరారు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.రాజకీయ పార్టీల సమక్షంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ -మిగతా2లో

## ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఒక గేమ్ చేంజర్

**మన పిల్లలు ప్రపంచంతో పోటీపడాలన్నదే లక్ష్యం**



తెలంగాణ పత్రిక ప్రతినిధి: యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఒక గేమ్ చేంజర్ అని, ఈ స్కూళ్లలో చదివే పిల్లలు ప్రపంచంతో పోటీపడాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి ఖమ్మం జిల్లా వైరాలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో శనివారం శంకుస్థాపన చేశారు.ఒక్కో స్కూల్ నిర్మాణానికి రూ.200 కోట్లు కేటాయిస్తున్నట్టు తెలిపారు. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అధ్యక్షతన జరిగిన సభలో భట్టి విక్రమార్క రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ -మిగతా2లో

## బీసీ రిజర్వేషన్లపై మరో మోసానికి తెర తీసిన కాంగ్రెస్

**బీసీలను నమ్మించి.. తడి గుడ్డతో గొంతు కోశారు: దాసోజు**
**తలుచుకుంటే భూకంపం సృష్టిస్తాం: కేటీఆర్**




తెలంగాణ పత్రిక ప్రతినిధి: బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీ మరో మోసానికి తెర లేపిందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మండిపడ్డారు. తెలంగాణలో కులగణన ఎక్కడా సరిగ్గా జరగలేదన్నారు. కుల గణన సరిగ్గా జరగలేదని మరోసారి చేశారని.. అది కూడా పూర్తి స్థాయిలో జరగలేదని తెలిపారు.డెడికేషన్ కమిషన్ వివరాలు సైతం పబ్లిక్ డొమైన్‌లో పెట్టలేదని చెప్పారు. ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ఏర్పాటు చేసిన ధర్నాకు కాంగ్రెస్ పార్టీ పెద్దలు హాజరుకాలేదని -మిగతా2లో

## తాటి, ఈత మొక్కల పెంపకానికి ముందుకు రావాలి

**తెలంగాణ గీత పనివారల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు**
**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**



తెలంగాణ పత్రిక ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం 45 లక్షల తాటి, ఈత మొక్కలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉందని, వాటి పెంపకానికి కల్లుగీత సంఘాలు ముందుకు రావాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. 2లో

## 'సర్' కి వ్యతిరేకంగా గళం విప్పిన టీవీకే పార్టీ



తెలంగాణ పత్రిక ప్రతినిధి: తమిళనాడులో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌కి వ్యతిరేకంగా తమిళగ వెట్రి కళగం(టీవీకే) పార్టీ గళం విప్పింది. 'సర్'ని నిలిపివేయాలంటూ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో ఆ పార్టీ పిటిషన్ దాఖలు చేసింది. పై ఇప్పటికే అధికార డీఎంకే పార్టీ సుప్రీంను ఆశ్రయించింది. టీవీకే వేసిన పిటిషన్ రేపు -2లో

## ఫైనల్‌కు లక్ష్యసేన్

**ఆస్ట్రేలియన్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ**

తెలంగాణ పత్రిక ప్రతినిధి:భారత యువ షట్లర్ లక్ష్యసేన్ సంచలనం సృష్టించాడు. కెరీర్‌లో తొలిసారి ఆస్ట్రేలి యన్ ఓపెన్ సూపర్-500 బ్యాడ్మింటన్ టోర్నీ ఫైనల్లోకి దూసుకెళ్లాడు. శనివారం జరిగిన సెమీఫైనల్లో తనకంటే మెరుగైన ర్యాంక్‌లో ఉన్న చైనీస్ తైపీకి చెందిన ఛౌ-టిన్-చెన్‌ను చిత్తుచేశాడు. -2లో



## ఎస్ఐఆర్ సంస్కరణ కాదు, బలవంతపు అణచివేత



తెలంగాణ పత్రిక ప్రతినిధి: స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మరోసారి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తీవ్రమైన పని ఒత్తిళ్ల కారణంగా పలువురు బూత్ లెవెల్ ఆఫీసర్లు ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఉదంతాలపై ఘాటుగా స్పందించారు. 2లో

## కన్నీటితో ఆ పైలట్‌కు అంతిమ వీడ్కోలు పలికిన భార్య..



తెలంగాణ పత్రిక ప్రతినిధి: దుబాయ్ ఎయిర్ షోలో తేజస్ ప్రమాదంలో మృతిచెందిన పైలట్, వింగ్ కమాండర్ నమాన్ష్ సియాల్ మృతదేహాన్ని హిమాచల్ ప్రదేశ్‌లోని ఆయన స్వగ్రామమైన కాంగ్రాలోని పాటియాల్కర్ ప్రాంతానికి తరలించారు. ఆయన భార్య, వింగ్ కమాండర్ అఫ్షాన్.. ఆయనకు తుది వీడ్కోలు 2లో

## పాఠశాల సమీపంలో 20 కిలోల పేలుడు పదార్థాలు..

**-మొదటిపేజీ తరువాయి:** మొత్తం 161 జిలెటిన్ స్టిక్స్‌ను బాంబ్ స్క్వాడ్ సిబ్బంది సురక్షితంగా సీల్ చేసి భద్రపరిచారు. ఈ విషయాన్ని సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్ఎస్పీ) దేవేంద్ర పించా ధ్రువీకరించారు. "దబారా గ్రామ పాఠశాల దగ్గర పొదల్లో 161 జిలెటిన్ స్టిక్స్ స్వాధీనం చేసుకున్నాం. బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్‌తో కలిసి పరిసర ప్రాంతాల్లో గాలింపు చేపట్టాం" అని ఆయన తెలిపారు. సాధారణంగా నిర్మాణాలు, మైనింగ్ పనుల్లో రాళ్లను పేల్చేందుకు జిలెటిన్ స్టిక్స్‌ను ఉపయోగిస్తారు. అయితే, ఇంత భారీ మొత్తంలో వీటిని గ్రామానికి ఎందుకు తీసుకొచ్చారనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు అధికారి వివరించారు. ఈ ఘటనపై పోలీసులు గుర్తుతెలియని వ్యక్తులపై ఎక్స్‌ప్లోజివ్ సబ్‌స్టాన్సెస్ యాక్ట్ 1908, భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) కింద కేసు నమోదు చేశారు. లోతైన విచారణ కోసం నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు ఎస్ఎస్పి వెల్లడించారు.

## సత్యసాయి ప్రేమతో మనుషులను గెలిచారు: సీఎం రేవంత్‌రెడ్డి

**-మొదటిపేజీ తరువాయి:** సేవలతో దేవుడిగా కొలవబడుతున్నారన్నారు. ప్రేమ ద్వారా ఏదైనా సాధించవచ్చని సత్యసాయిబాబా నిరూపించారన్నారు. బాబా ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకోవడం ప్రతిఒక్కరి బాధ్యతన్నారు. ప్రభుత్వాలు కూడా చేయలేని పనులను సత్యసాయిబాబా ట్రస్టు నెరవేర్చిందని పేర్కొన్నారు. ప్రతిఒక్కరికి చదువు అందించాలని సత్యసాయిబాబా బలంగా విశ్వసించారన్నారు. కేజీ నుంచి పీజీ వరకు పేదలకు ఉచిత విద్యను అందించారని తెలిపారు. చివరి దశలో ఉన్న లక్షల మంది పేదలకు సరైన వైద్యం అందేలా చూశారన్నారు. పాలమూరు వంటి వలస జిల్లాకు తాగునీటి సదుపాయం కల్పించారని గుర్తు చేసుకున్నారు. అనంతపురం జిల్లాకు కూడా తాగునీటి వసతులను కల్పించారన్నారు.

## ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఒక గేమ్ చేంజర్

**-మొదటిపేజీ తరువాయి:** భట్టి విక్రమార్క రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఈ స్కూళ్లలో ఉపాధ్యాయులు కూడా ఇక్కడే నివాసం ఉండేలా క్వార్టర్స్ నిర్మాణం జరుగుతుందన్నారు. వైరాలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి ఇప్పటికే రూ.30 కోట్లను కలెక్టర్ ఖాతాకు జమ చేసినట్టు తెలిపారు. గత ప్రభుత్వ 10 సంవత్సరాల కాలంలో ధరల పెరుగుదలకు అనుగుణంగా మెనూ, కాస్మోటిక్ ఛార్జీలను పెంచలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం 40 శాతం మెనూ, 200 శాతం కాస్మోటిక్స్ ఛార్జీలను పెంచిందని అన్నారు. విద్య ద్వారానే సామాజిక మార్పు సాధ్యమని ప్రభుత్వం కృతనిశ్చయానికి వచ్చి ఈ స్కూళ్లను నిర్మిస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరెలను ఇంటింటికీ వెళ్లి బొట్టుపెట్టి పంపిణీ చేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ దురిశెట్టి అనుదీప్, ఎన్‌పీడీసీపీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి, సీపీ సునీల్ దత్, జిల్లా విద్యా శాఖాధికారి చైతన్య జైన్ తదితరులు పాల్గొన్నారు.

## 'సర్' కి వ్యతిరేకంగా గళం విప్పిన టీవీకే పార్టీ

**-మొదటిపేజీ తరువాయి:** టీవీకే వేసిన పిటిషన్ రేపు విచారణకు వచ్చే అవకాశం ఉంది. దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాలను సరిచేయడానికి, దొంగ ఓట్లను తొలగించడానికి ఎన్నికల సంఘం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ అనే కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఇటీవల బిహార్ రాష్ట్రంలో సర్ ను అమలు చేసిన సంగతి తెలిసిందే. బీహార్‌లో విజయవంతంగా అమలు చేసిన ఈ ప్రక్రియను దేశమంతా చేపట్టాలని ఎలక్షన్ కమీషన్ నిర్ణయించింది. ఓటరు జాబితా కంప్యూటరీకరణ జరిగిన గత రెండు దశాబ్దాలుగా గణనీయమైన మార్పులు సంభవించాయని ఈసీ గుర్తించింది. గతంలో బీహార్‌లో సర్ కారణంగా 68.66 లక్షల ఓటర్లను జాబితా నుండి తొలగించారు. ఈ తరహా ప్రక్షాళన దేశవ్యాప్తంగా జరపాలని ఈసీ లక్ష్యంగా పెట్టుకుంది. అయితే సర్ ను ప్రతిపక్ష కాంగ్రెస్, ఇతర పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి. సర్ తోనే బిహార్ ఎన్నికల్లో ఎన్డీయే గెలిచిందని ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్, సమాజ్ వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ ఆరోపించారు. యూపీ, బెంగాల్ వంటి రాష్ట్రాల్లో సర్ ఆటలు సాగనివ్వమని అఖిలేష్ , బెంగాల్ సీఎం మమత అన్నారు. అలానే తమిళనాడులోని అధికార డీఎంకే సైతం సర్ వ్యతిరేకంగా న్యాయస్థానంలో పిటిషన్లు దాఖలు చేసింది. తాజాగా సినీ నటుడు విజయ్ పార్టీకు అదే దారిలో వెళ్తోంది.

## ఫైనల్‌కు లక్ష్యసేన్

**-మొదటిపేజీ తరువాయి:** దీంతో ఈ ఏడాదిలో రెండోసారి ఒక టోర్నమెంట్ ఫైనల్‌కు చేరాడు. హోరాహోరీగా సాగిన సెమీస్‌లో ఒలింపిక్ పార్క్ స్పోర్ట్స్ సెంటర్‌లో జరిగిన సెమీస్‌లో లక్ష్యసేన్ 17-21, 24-22, 21-16తో దాదాపు గంటా 26 నిమిషాలసేపు పోరాడి ఛౌ-టిన్‌కు చెక్ పెట్టాడు. దీంతో ముఖాముఖి పోరును 4-4తో సమం చేశాడు. ఈ ఏడాది జరిగిన హాంకాంగ్ ఓపెన్‌లోనూ లక్ష్యసేన్ 23-21, 22-20తో ఛౌ-టిన్-చెన్‌ను చిత్తుచేశాడు. ఆదివారం జరిగే ఫైనల్లో ప్రపంచ 12వ ర్యాంకర్, జపాన్‌కు చెందిన 26వ ర్యాంకర్ యాషీ తనకతో తలపడనున్నాడు. రెండో సెమీస్‌లో యాషీ తనక 21-18, 21-15తో 5వ ర్యాంకర్, చైనీస్ తైపీకి చెందిన లిన్-చౌన్-హీను ఓడించాడు. తొలిరౌండ్‌లో యుషీ టాప్‌సీడ్ జొనాథన్ క్రిస్టీ, క్వార్టర్స్‌లో రాస్మస్ జెంకే(డెన్మార్క్)లను చిత్తుచేసి టాప్ ఫామ్‌లో ఉన్నాడు.

## ఎస్ఐఆర్ సంస్కరణ కాదు, బలవంతపు అణచివేత

**-మొదటిపేజీ తరువాయి:** ఎస్ఐఆర్‌ను బలవంతపు అణిచివేత గా అభివర్ణించారు. ఈ ప్రక్రియ దేశ ప్రజలను వేధించేందుకు చేపట్టిన 'ఉద్దేశపూర్వక కుట్ర' అని ఆరోపించారు. సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఈమేరకు ఆయన ఒక ట్వీట్ చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియ దేశంలో అలజడి రేపిందని, ప్రజాస్వామ్యానికి తిలోదకాలు వదిలి అధికారంలో ఉన్నవారికి కొమ్ము కాసేందుకు ఉద్దేశించిన ప్రక్రియ అని రాహుల్ పేర్కొన్నారు. నిజమైన ఓటర్లను తప్పించడం ద్వారా ఎలక్టోరల్ ప్రక్రియను ఉద్దేశపూర్వకంగా తారుమారు చేయడం, ఓట్ల చోరీని అప్రతిహతంగా కొనసాగించం ఎస్ఐఆర్ లక్ష్యమని ఆరోపించారు. 'ఎస్ఐఆర్ పేరుతో పౌరులను వేధించేందుకు ఉద్దేశపూర్వకంగా కుట్ర జరిగింది. విపరీతమైన ఒత్తిడి బీఎల్ఓల మృతికి కారణమవుతోంది' అని తప్పుపట్టారు.

**ఫలితం ఏమిటంటే..**ఎస్ఐఆర్ ఒత్తిళ్ల కారణంగా మూడు వారాల్లో 16 మంది బీఎల్ఓలు ప్రాణాలు కోల్పోయారని, గుండెపోట్లు, ఒత్తిళ్లు, ఆత్మహత్యలు చోటుచేసుకుంటున్నాయని అన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియ సంస్కరణ కాదని, బలవంతపు అణిచివేత అని అరోపించారు. ప్రపంచానికి కట్టింగ్-ఎడ్జ్ సాఫ్ట్‌వేర్‌ను దేశం సృష్టిస్తుంటే, ఎన్నికల కమిషన్ 'జంగిల్ ఆఫ్ పేపర్‌వర్క్'ను సృష్టిస్తోందని ఆక్షేపణ తెలిపారు. ఎన్నికల కమిషన్ ఉద్దేశాలు మంచివైతే ఎన్నికల జాబితాను డిజిటల్ చేయాలని, సెర్చబుల్‌గా ఉండాలని, మెషీన్-రీడబుల్ సౌకర్యం ఉండాలని అన్నారు. 30 రోజుల్లో తూతూమంత్రంగా జాబితాలు తయారు చేయడానికి బదులు జవాబుదారీతనం, పారదర్శకత కోసం తగిన సమయం తీసుకుని ఉండాల్సిందని అన్నారు. కాగా, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే సైతం వివిధ రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ ప్రక్రియలో పలువురు బూత్ లెవల్ అధికారుల మరణాలకు బీజేపీని తప్పుపట్టారు. పని ఒత్తిళ్ల కారణంగా బీఎల్ఓలు, పోలింగ్ అధికారులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. హడావిడిగా ఎస్ఐఆర్ అమలు చేయాలనుకోవడం గతంలో పెద్దనోట్ల రద్దు, కోవిడ్ 19 లాక్‌డౌన్ పరిస్థితిని గుర్తుచేస్తోందని విమర్శించారు. బీజేపీ 'ఓట్ చోరీ' ఇప్పుడు ప్రాణాంతకంగా మారిందన్నారు.

# అంతర్జాతీయ స్థాయిలో గ్లోబల్ సమ్మిట్

**-మొదటిపేజీ తరువాయి:** ఫ్యూచర్ సిటీలో విశాలమైన ప్రాంగణంలో భారీ వేదిక ఏర్పాటు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. గ్లోబల్ సమ్మిట్ అందరినీ ఆకట్టుకునే అంతర్జాతీయ స్థాయి ఉత్సవాన్ని తలపించేలా ఉండాలని చెప్పారు. డిసెంబర్ 8న చేపట్టే కార్యక్రమాలు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల విజయాన్ని చాటి చెప్పేలా ఉండాలన్నారు. డిసెంబరు 9న జరిగే కార్యక్రమంలో తెలంగాణ భవిష్యత్తు దార్శనికత, భవిష్యత్తు ప్రణాళికలు పొందుపరిచిన తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంటును ఆవిష్కరించే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఇదే ప్రాంగణంలో తెలంగాణలో పారిశ్రామిక విధానాన్ని, పెట్టుబడులకు ఇస్తున్న ప్రాధాన్యతను ప్రపంచానికి చాటిచెప్పేలా రౌండ్ టేబుల్ సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. అన్ని విభాగాలు తమ భవిష్యత్ లక్ష్యాలను కండ్లకు కట్టించే ఆడియో, వీడియో ప్రదర్శనలు, ప్రెజెంటేషన్లు తయారు చేసుకోవాలని సూచించారు. దేశ విదేశాలకు చెందిన ప్రముఖులు, అన్ని రంగాల్లో పేరొందిన పారిశ్రామికవేత్తలను ప్రత్యేకంగా ఆహ్వానించాలని అధికారులను ఆదేశించారు. వేడుకలకు వచ్చిన అతిథులకు తగిన వసతి సదుపాయాలతో పాటు అత్యున్నత భద్రత కల్పించాలని చెప్పారు. ఏర్పాట్లలో ఎక్కడా లోటుపాట్లు లేకుండా చూడాలనీ, అన్ని విభాగాలు సమన్వయంతో ఈ వేడుకలను విజయవంతం చేయాలని సూచించారు. 2047 నాటికి తెలంగాణను మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దటంలో క్రియాశీల పాత్ర పోషించాల్సిన అన్ని విభాగాలు గ్లోబల్ సమ్మిట్లో కీలక భాగస్వాములు కావాలని తెలిపారు. భవిష్యత్ లక్ష్యాలను నిర్దేశించుకోవటం, రైజింగ్ డాక్యుమెంట్‌లో పొందుపరిచే ప్రతి అంశంపై లోతైన అధ్యయనం చేసుకోవాలని అధికారులను సీఎం అప్రమత్తం చేశారు. ఈ ప్రణాళికపై ఈనెల 25 నుంచి తానే స్వయంగా వరుస సమీక్షలు నిర్వహిస్తానని తెలిపారు. ఇప్పటికే ప్రజాభిప్రాయాలు, సలహాలు సూచనలతో పాటు అన్ని రంగాల్లోని నిపుణుల దూరదష్టితో తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్ 2047 రూపకల్పన జరిగిందని సీఎం తెలిపారు. వివిధ విభాగాల అధికారులతో నిర్వహించే సమీక్షల్లో వచ్చే విలువైన సలహాలు, నిర్దిష్టమైన సూచనలను పొందుపరిచి డాక్యుమెంట్‌కు తుదిరూపం ఇస్తామని ప్రకటించారు.

# గాజాలో దారుణ పరిస్థితులు

**-మొదటిపేజీ తరువాయి:** దాడులతో గాజా పట్టణంలో 67 మంది పాలస్తీనా చిన్నారులు మృతి చెందారు. ఈ విషయాన్ని ఐక్యరాజ్యసమితి బాలల నిధి (యూనిసెఫ్) వెల్లడించింది. జెనీ వాలో జరిగిన విలేకరుల సమావేశంలో యూనిసెఫ్ ప్రతినిధి రికార్డో పైరెస్ ఈ వివరాలను వెల్లడించారు. ఈ వివరాల ప్రకారం.. దక్షిణ గాజాలోని ఖాన్ యూనిస్‌లో ఇజ్రాయిల్ జరిపిన వైమాని కదాడిలో ఒక శిశువు ప్రాణాలు కోల్పోయింది. బుధవారం జరిగిన దాడుల్లో మరో ఏడుగురు పిల్లలు మరణించారు. "ఇది కాల్పుల విరమణ సమయంలో జరుగుతోంది. ఈ ధోరణి భయం కరమైంది" అని రికార్డో పైరెస్ అన్నారు. ప్రతి మరణం వెనుక ఒక కుటుంబం.. ఒక కల ఉంది. నిరసంతర హింస వీటన్నిటినీ క్షణాల్లో నేలమట్టం చేస్తోంది" అని ఆయన ఆందోళన వెలిబుచ్చారు. అంతర్జాతీయ సమాజం నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చినా కూడా ఇజ్రాయిల్ తన యుద్ధోన్మాద చర్యలను కొనసాగిస్తున్నది. కాల్పుల విరమణ ఒప్పందాన్ని పదే పదే ఉల్లంఘిస్తున్నది. దీంతో అమాయకు లైన చిన్నారులు, మహిళలు ప్రాణాలు కోల్పోతున్నారు. ఇజ్రాయిల్ చర్యలతో గాజాలో అత్యవసర సేవలకు అంతరాయం ఏర్పడింది. ఆస్పత్రులు దాదాపు పని చేయలేని స్థితికి చేరు కున్నాయి. విద్యుత్ లేకపోవటంతో శస్త్రచికిత్సలకు ఆటంకం ఏర్పడుతోంది. మందులు, బెడ్లు, నర్సులు అందు బాటులో లేరు. దీంతో చిన్న గాయాలు కూడా ప్రాణాంతకంగా మారుతున్నాయి. ఇక గాజాలోని పిల్లలు విద్యకు దూరమయ్యారు. ఏకంగా ఒక తరమే చదువుకు దూరమైందని పలువురు మేధావులు చెప్తు న్నారు. ఈ పరిస్థితులు గాజా భవిష్యత్‌పై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**పిల్లలపై యుద్ధ ప్రభావం**

ఇజ్రాయిల్ వరుస దాడులతో పాలస్తీనాలోని సాధారణ పౌరులేగాక.. మహిళలు, చిన్నారులు కూడా చనిపోతున్నారు. 2023 అక్టోబర్ నుంచి ఇప్పటి వరకు ఇజ్రాయిల్ చేసినదాడులలో 64వేల మంది పాలస్తీనా చిన్నారులు మరణించటం, గాయపడటం జరిగిందని యూనిసెఫ్ అంచనా వేస్తోంది. సేవ్ ద చిల్డ్రన్ నివేదిక ప్రకారం.. సగటున 475 మంది పాలస్తీ నా చిన్నారులు 'జీవితాంతం మిగిలిపోయే గాయాల'తో బాధపడు తున్నారు. అలాగే గాజాపై ఇజ్రాయిల్ విధిస్తున్న ఆంక్షల కారణంగా ఆహార కొరత తీవ్రమై.. పిల్లలు ఆకలితో మరణించే ఘటనలూ అక్కడ నమోదవు తున్నాయి. ఈ వారం ఖాన్ యూనిస్ ప్రాంతంలో తమ సైనికులపై కాల్పులు జరిగాయన్న కారణం చూపి ఇజ్రాయిల్ గాజాపై వైమానిక దాడులకు దిగింది. ఈ దాడుల్లో కనీసం 32 మంది పాలస్తీనీయులు మరణించారని కథనాలు వెలువడ్డాయి.

**చలిలో వణుకుతున్న చిన్నారులు**

ఇజ్రాయిల్ సహాయక సరుకుల రవాణాపై కొనసాగిస్తున్న ఆంక్షలతో గాజా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా శీతాకాలంలో అవసరమైన గూడారాలు, వేడి ఏర్పాట్లు లేకపోవటంతో పిల్లలు బయటే పడుకుంటూ వణుకు తున్నారు. "గాజాలో పిల్లలకు సురక్షిత స్థలం ఎక్కడా లేదు. వారి బాధల్ని ప్రపం చం సాధారణంగా తీసుకోవద్దు" అని పైరెస్ పిలుపునిచ్చారు.

# పంచాయతీల్లో 50శాతంలోపే రిజర్వేషన్లు

**-మొదటిపేజీ తరువాయి:** రాజకీయ పార్టీల సమక్షంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మహిళలకు రొటేషన్ పద్ధతిలో సీట్లను కేటాయిస్తారు. రెండ్రోజుల్లో రాష్ట్రంలోని అన్ని జిల్లాల యంత్రాంగం రిజర్వేషన్ల ప్రక్రియను పూర్తి చేస్తారు. రిజర్వేషన్ల కేటాయింపు తర్వాత పంచాయతీ ఎన్నికలకు సంసిద్ధత వ్యక్తం చేస్తూ రాష్ట్ర ఎన్నికల సంఘానికి ప్రభుత్వం లేఖ రాయనుంది. స్థానిక ఎన్నికలపై ఈ నెల 24న హైకోర్టులో కేసు విచారణ ఉంది. ఈ నేపథ్యంలో రిజర్వేషన్ల ఖరారు, ఎన్నికల నిర్వహణ ప్రక్రియను ప్రారంభించినట్టు కోర్టుకు రాష్ట్ర ప్రభుత్వం తెలియజేయనుంది. అలాగే విచారణ ముగించాలని కోరతారని సమాచారం. దీనిపై హైకోర్టు ఇచ్చే ఉత్తర్వుల ప్రకారం ఈ నెల 25 లేదా 26న స్థానిక ఎన్నికల షెడ్యూలను రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసే అవకాశం ఉంది.

**2024 కుల సర్వే ప్రకారమే బీసీ సర్పంచ్‌ల ఖరారు**

%బీసీ సర్పంచ్ స్థానాలకు 2024 కులగణన సర్వే ఆధారంగా రిజర్వేషన్లు కల్పిస్తారు. ఎస్సీ, ఎస్టీ సర్పంచ్‌ల స్థానాలకు 2011 జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్లను ఖరారు చేస్తారు. అయితే ఎస్సీ, ఎస్టీ, బీసీ వార్డు మెంబర్ల రిజర్వేషన్లను 2024 కులగణన సర్వే అధారంగా నిర్ణయిస్తారు. గత ఎన్నికల్లో రిజర్వ్ చేసిన వార్డులు/గ్రామాలు అదే కేటగిరీకి మళ్లీ రిజర్వ్ చేయరాదు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 244 ప్రకారం షెడ్యూల్డ్ ఏరియాల్లో రిజర్వేషన్లను అమలు చేస్తారు. వంద శాతం ఎస్టీ గ్రామాల్లో అన్ని వార్డులు, సర్పంచ్ స్థానాలు ఎస్టీలకు మాత్రమే రిజర్వ్ చేయాలి. ఎస్టీ రిజర్వేషన్లను మొదట ఖరారు చేసి, ఆ తర్వాత ఎస్సీలు, ఆ తర్వాతే బీసీ కేటాయింపులు చేస్తారు. మహిళా రిజర్వేషన్లను అన్ని కేటగిరీల్లో జనాభా ప్రాతిపదికగా లెక్కించి ఖరారు చేయాలి. గ్రామ పంచాయతీ వార్డుల సంఖ్య తక్కువైతే, మొదట మహిళా ప్రాధాన్యత ఆ తర్వాత లాటరీ పద్ధతి పాటించాలి. 2019 ఎన్నికల్లో అమలు కాని రిజర్వేషన్లు యథాతథంగా కొనసాగిస్తూనే, కొత్తగా ఏర్పడిన గ్రామ పంచాయతీలకు రిజర్వేషన్లు మొదటి సాధారణ ఎన్నికలుగా పరిగణిస్తారు. వార్డు రిజర్వేషన్ల నిర్ణయం ఎంపీడీవో, సర్పంచ్ రిజర్వేషన్ల ఖరారు ఆర్డీవోల ఆధ్వర్యంలో జరగాలి. ఈ మేరకు అన్ని జిల్లాల కలెక్టర్లు రిజర్వేషన్ల ఖరారుకు చర్యలు తీసుకోవాలని ఉత్తర్వుల్లో ప్రభుత్వం పేర్కొంది.

**24లోగా సమర్పించండి : పంచాయతీ రాజ్ శాఖ**

ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ రిజర్వేషన్లను పూర్తి చేసి ఈ నెల 24లోగా అందజేయాలని పంచాయతీరాజ్ శాఖ అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులను ఆదేశించింది. ఈ మేరకు శనివారం ఆ శాఖ డైరెక్టర్ సర్క్యులర్ జారీ చేశారు. ఖరారు కాపీలను పెన్ డ్రైవ్-రిజిస్టర్‌లో సంతకం చేసి జిల్లా గెజిట్ కాపీలు మూడు సెట్‌లతో పాటు వాటిని స్కాన్ చేసి పంపించాలని ఆదేశించింది. గెజిట్ కాపీలను జిల్లా పంచాయతీ అధికారి స్వయంగా అందజేయాలని సర్క్యులర్‌లో పేర్కొన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై మరో మోసానికి తెర తీసిన కాంగ్రెస్

**-మొదటిపేజీ తరువాయి:** ఆదివారం తెలంగాణ భవన్‌లో దాసోజ్ శ్రావణ్‌తో కలిసి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. బీసీ బిల్లు అమలు కాకుండానే రేవంత్ సర్కార్ జీవో తెచ్చిందంటూ మండిపడ్డారు. బీసీల జీవోను కోర్టులో కొట్టేశారని తెలిపారు. శనివారం జీవో 46ను విడుదల చేశారని.. కానీ ఇది స్థానిక ఎన్నికలు నిర్వహించేందుకు చెల్లదని కుండ బద్దలు కొట్టారు.

**బీసీలను నమ్మించి.. తడి గుడ్డతో గొంతు కోశారు: దాసోజు**

రేవంత్ సర్కార్ బీసీలను నమ్మించి తడి గుడ్డతో గొంతు కోశారని దాసోజ్ శ్రవణ్ ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లపై ట్రిబుల్ టెస్టు నిర్వహించాలని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. డెడికేషన్ కమిషన్ ద్వారా కుల గణన చెయ్యాలి కానీ ఈ ప్రభుత్వం అలా చెయ్య లేదని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ మీకు మద్దతు ఇచ్చిందని.. మరి మీరు ఏం సాధించారంటూ అధికార పార్టీ నేతలకు దాసోజ్ శ్రవణ్ ప్రశ్నించారు. బిల్లులు, ఆర్డినెన్సుల పేరుతో నాటకాలు.. బయట పెయిడ్ బ్యాచ్‌తో పూలాభిషేకాలు చేయడం మీకే చెల్లిందంటూ కాంగ్రెస్ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు ఇప్పుడు జీవో 46 తీసుకొచ్చి మరో సారి బీసీలను మోసగిస్తున్నారంటూ కాంగ్రెస్ పార్టీ నేతలపై దాసోజు శ్రవణ్ నిప్పులు చెరిగారు.

**తలుచుకుంటే భూకంపం సృష్టిస్తాం: కేటీఆర్**

బీసీ రిజర్వేషన్లపై చట్టబద్ధత కల్పించాలంటూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని కాంగ్రెస్ పార్టీని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. బీసీ నేతల్ని ఏకతాటిపైకి తీసుకొచ్చి పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. పార్టీ గుర్తు లేని సర్పంచి ఎన్నికల్లో 50 శాతం రిజర్వేషన్లు ఎలా అమలు చేస్తారంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. తాము తలుచుకుంటే భూకంపం సృష్టిస్తామన్నారు. బీసీలను తక్కువ అంచనా వేయకండంటూ కాంగ్రెస్ పార్టీ నేతలకు సూచించారు. ఇది ఆషామాషీ వ్యవహారం కాదని.. మీ పీఠాలు కదిలి పోతాయని హెచ్చరించారు. బీసీ ఉద్యమం మరో తెలంగాణ ఉద్యమంగా మారుతుందని ఆయన జోస్యం చెప్పారు. బీసీ రిజర్వేషన్లు అమలు కాకుంటే.. అవసరమైతే సర్పంచ్ ఎన్నికలను బాయ్‌కాట్ చేయాలని పిలుపునిస్తామన్నారు. నవంబర్ 29వ తేదీన దీక్షా దివస్ పెద్ద ఎత్తున నిర్వహిస్తామని చెప్పారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ దీక్ష చేపట్టిన రోజు దీక్షా దివస్‌గా జరుపుతున్నామని వివరించారు.

# తాటి, ఈత మొక్కల పెంపకానికి ముందుకు రావాలి

**-మొదటిపేజీ తరువాయి:** శనివారం హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ గీత పనివారల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొమ్మగాని ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించిన రాష్ట్ర సదస్సులో మంత్రి మాట్లాడారు. మొక్కలు నాటేందుకు, వాటిని పెంచేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా ఆర్థిక సాయం చేస్తుందని తెలిపారు. గీత పనివారల సంఘం వ్యవస్థాపకులు, మాజీ ఎంపీ బొమ్మగాని ధర్మభిక్షం అంటే తనకెంతో గౌరవమని, ప్రభుత్వంతో చర్చించి మర్రిగూడ మండలం చర్లగూడెం రిజర్వాయర్‌కు ధర్మభిక్షం పేరు పెట్టే విధంగా కృషి చేస్తానన్నారు. గీత కార్మికులు కులవృత్తి రక్షణతోపాటు వారి పిల్లల విద్యాభ్యాసానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో పిల్లలు నెగ్గేందుకు విద్య చాలా అవసరమని, వారిని చదివించాలన్నారు. రాష్ట్ర మంత్రిగా తనవంతు బాధ్యతగా గీత కార్మికులకు ఎక్స్‌గ్రేషియా, కాటమయ్య రక్ష, సంఘపరమైన భవనాలకు సంబంధించి అన్ని గౌడ కుల పెద్దలతో కలిసి అమలయ్యే విధంగా చేద్దామన్నారు. టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్, తాను కలిసి సీఎంతో మాట్లాడి ట్యాంక్‌బండ్ వద్ద సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఏర్పాటును త్వరలో చేపట్టనున్నట్టు చెప్పారు. ఏ విషయంలోనూ నిరాశ చెందొద్దని, ఐక్యంగా ఉండి సమస్యలను పరిష్కరించుకోవచ్చన్నారు. సీపీఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో కల్లు గీత వృత్తి ప్రధానమైందని, కొన్ని ప్రాంతాల్లో గౌడ కులస్థులే కాకుండా ఇతర కులాల వారూ కల్లు గీత వృత్తి చేస్తుండేవారన్నారు. బొమ్మగాని ధర్మభిక్షం పార్టీలు, కులాలకు అతీతంగా గీత పనివారల సంఘం స్థాపించి, గీత వృత్తి రక్షణకు పాటుపడ్డారని కొనియాడారు. గీత వృత్తి గ్రామీణ పరిశ్రమగా అభివృద్ధి చెందాలని సంఘం అనేక మార్గాలను ప్రభుత్వాలకు సూచించిందన్నారు. సూర్యాపేట జిల్లాకు ధర్మభిక్షం పేరును పెట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రజల ఆలోచనలో మార్పు వచ్చిందని, కాలం మారిందని, కమ్యూనిస్టులు మరింత బలోపేతం కావాలంటే మరింత ఐక్యత అవసరమన్నారు. ఈ సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి డీజీ సాయిలు గౌడ్, సమన్వయ కార్యదర్శి బొమ్మగాని నాగభూషణం, ఉపాధ్యక్షులు కేవీఎల్, దూసరి శ్రీరాములు, పండ్ల రాములు, కార్యదర్శులు పబ్బూరి దేవేందర్ గౌడ్, బొమ్మగాని శ్రీనివాస్, గౌడ్ సంఘం నేతలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం

**-వట్టెముల గ్రామంలో ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన విప్ అది శ్రీనివాస్**

**వేములవాడ రూరల్, నవంబర్, 23, తెలంగాణ పత్రిక.**

అర్హులందరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు..ఆదివారం వేములవాడ రూరల్ మండలం వట్టెముల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.. అనంతరం లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేశారు. విప్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరంతరం పనిచేస్తున్నారని తెలిపారు..పేదలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. 200 యూనిట్లకు ఉచిత విద్యుత్, ఆర్టీసీ బస్సుల్లో మహిళకు ఉచిత బస్సు సౌకర్యం, ఆరోగ్య శ్రీ 10 లక్షలకు పెంపు, నూతన రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామని తెలిపారు. ఉచిత బస్సు సౌకర్యం ద్వారా





సుమారు ఇప్పటి వరకు 200 కోట్లు ఉచిత ప్రయాణలు పూర్తి చేసుకున్నట్లు తెలిపారు..ఇళ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు..ఇప్పటికే రెండవ విడతలో వేములవాడ నియోజకవర్గనికి 3500 ఇళ్లు మంజూరు చేసానని వాటి నిర్మాణలు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు..ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మహిళలకు ఇందిరమ్మ మహిళా శక్తి పేరిట చీరలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు..రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి చీరలు ఇస్తామని స్పష్టం చేశారు. జిల్లాలో 1 లక్ష 45 వేల మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. మహిళా సంఘాలలో లేని వారికి కూడా పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు,వైస్ చైర్మన్ కనికరపు రాకేష్,రూరల్ మండల అధ్యక్షులు వకులభరణం శ్రీనివాస్,మాజీ ఎంపీపీ రంగు వెంకటేష్ మార్కెట్ కమిటీ సభ్యులు పాలకుర్తి పర్శరములు,దైత కుమార్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రోమాల ప్రవీణ్,గ్రామ శాఖ అధ్యక్షులు శంకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# జిల్లా కేంద్రములో జరిగే సిఐటీయు,4వ మహాసభలు విజయవంతం చేద్దాం

**-మహిళా బీడీ కార్మికులకు పిలుపు**
**-సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ జిల్లా యూనియన్ పిలుపు**

**సిరిసిల్ల ప్రతినిధి, నవంబర్ 23, తెలంగాణ పత్రిక**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం రత్నంపేట,గ్రామంలో జిల్లా సిఐటియు,4వ, మహాసభల కరపత్రం ఆదివారం మహిళా బీడీకార్మికుల ఆధ్వర్యంలో పోస్టరు విడుదల చేయడం జరిగింది. ఈ మహాసభలకు ఈ జిల్లాలో పనిచేస్తున్నటువంటి అన్ని రంగాల శ్రామిక కార్మిక వర్గం కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా జిల్లా సీఐటీయూ యూనియన్ పిలుపునివ్వడం జరుగుతుంది. వ్యాపారవేత్తలు, బిజినెస్ దారులు, మానవతవాదులు , ఆలోచన పరులు ఈ మహాసభలకు తోడ్పాటు అందించి ఆర్థిక సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా సీఐటీయూ సహాయ కార్యదర్శి, గురిజలా శ్రీధర్, జిల్లా సీఐటీయూ బీడీ వర్కర్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యురాలు గురి జాల మమత, మరియు బీడీ



మహిళా కార్మికురాలు ఇటిక్యాల నిర్మల, ఇటిక్యాల విమల, గొండ అనిత, ఏ డిగే జ్యోతి, గొండా శారద,బూత్కూరు రేణుక, గర్వాంధుల లచ్చవ్వ, అత్తెన లచ్చవ్వ, అత్తేన సత్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు..

# వైష్ణవి ఒలంపాడ్ స్కూల్లో ఫుడ్ ఫెస్టివల్ లో ముఖ్యఅతిథిగా మందముల పరమేశ్వర్ రెడ్డి





**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 23 తెలంగాణ పత్రిక**

ఫుడ్ ఫెస్టివల్ లో చిన్నారులు తెచ్చిన వంటలే కాదు వారి ఆప్యాయత మరిచి పోలేనిదని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి రమేశ్వర్ రెడ్డి అన్నారు కేవలం మార్కులు- ర్యాంకుల వెనుక పరిగెత్తే ప్రైవేటు విద్యా సంస్థలు ఉన్న ఈ రోజుల్లో హబ్సిగూడ డివిజన్ గణేశ్ నగర్ లోని వైష్ణవి ఒలింపాడ్ స్కూల్ లో ఏర్పాటు చేసిన ఫుడ్ ఫెస్టివల్ ఎంతగానో ఆకట్టుకుందని మందముల పరమేశ్వర్ రెడ్డి తెలిపారు స్కూల్ యాజమాన్యానికి విద్యార్థులకు తల్లిదండ్రులకు శు భాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమం లో స్కూల్ చైర్మెన్ మహమ్మద్ కబీర్ హబ్సిగూడ కార్పొరేటర్ చేతనహరీష్ తోఫిక్ రఫిక్ సందీప్ ఉపేందర్ రెడ్డి నయీమ్ పాల్గొనడం జరిగింది

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం...

**-35 వేల రూపాయలను అందజేసిన శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థాన కమిటీ సభ్యులు...**

**తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) నవంబర్ 23**



వంగూరు మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన వంగూరి బైండ్ల బాలయ్య ఇటీవల గుండెపోటుతో మరణించాడు ఆదివారం వంగూరు గ్రామ శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి 35 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు అతి చిన్న వయస్సు లో కథలు , ఆటపాటలతో అందర్నీ ఉత్సాహపరిచే వ్యక్తి నేడు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరం అని ఆయన చేసిన సేవలు కొనియాడారు బాలయ్య మరణం తీరని లోటు అని అన్నారు, కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటామని మనోధైర్యాన్ని కల్పించారు ఆర్థిక సహాయం అందించిన వారిలో శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థాన కమిటీ అధ్యక్షులు బండపల్లి శివకుమార్ ఉపాధ్యక్షులు శ్రీశైలం, వగ్గు నారాయణ ప్రధాన కార్యదర్శి బండపల్లి సైదులు,సహాయ కార్యదర్శులు కోటయ్య మోహన్, కోశాధికారి అయినాల రమేష్, సాంస్కృతిక మరియు ప్రచార కార్యదర్శులు బండపల్లి రామస్వామి, శివుడు, ప్రవీణ్, గౌరవ అధ్యక్షులు బండపల్లి శివరాములు, పరమేష్ మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కల్వకుర్తిలో ఘనంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు...

**-ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉప్పల ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్..**




**తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) నవంబర్ 23.**

కల్వకుర్తిలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆర్ఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో అభిమానుల సమక్షంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు అనంతరం ఉప్పల వెంకటేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వృద్ధులకు దుప్పట్ల పంపిణీ చేయడం జరిగింది . అనంతరం ప్రభుత్వాసుపత్రిలో పండ్ల పంపిణీ చేశారు, ఉప్పల ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ జ్ఞాన సమాజ నిర్మాణమే ధ్యేయంగా విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలనే లక్ష్యంతో అణగారిన పిల్లలకు విద్యా ప్రాముఖ్యతను తెలియజేసి చదువే ఆయుధంగా మలుచుకొని చదువుతోనే జీవితాలు బాగుపడతాయి అని ప్రతి ఒక్కరికీ విద్య అందాలి, ఎదగాలి, స్థిర పడాలనే నినాదంతో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విద్యార్థుల చదువుల కోసం కృషి చేశారని అన్నారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు , ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అభిమానులు, ఉప్పల వెంకటేష్ ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

# వృద్ధులకు అండగా 'కేపీఆర్ యువసేన' చలి తీవ్రత దృష్ట్యా దుప్పట్ల పంపిణీ

**తెలంగాణ పత్రిక ప్రతినిధి జితేందర్ నవంబర్ 23 :**



ప్రస్తుతం రాష్ట్రంలో చలి తీవ్రత అధికంగా ఉండటంతో వృద్ధులకు అండగా నిలుస్తూ 'కేపీఆర్ యువసేన' మానవత్వాన్ని



చాటుకుంది. ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం ఏమైపల్లి గ్రామంలో కేపీఆర్ యువసేన ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిధిలోని ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున, నిస్సహాయ స్థితిలో ఉన్న వృద్ధులను ఆదుకునేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. కేవలం సేవా కార్యక్రమాలే కాకుండా, మారుమూల గ్రామాల్లోని యువతను చైతన్యవంతులను చేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కేపీఆర్ యువసేన పనిచేస్తోందని స్పష్టం చేశారు. చలికాలంలో వృద్ధులు, ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఏవైనా అనారోగ్య సమస్యలు తలెత్తితే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్స పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కత్తెరపాక రాజేష్, కేపీఆర్ యువసేన బృంద సభ్యులు బాబురావు, రాజు, బానేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మన ఊరు మన దేవాలయాల అభివృద్ధి

**కథలాపూర్ తెలంగాణ పత్రిక నవంబర్ 23**



మన దుంపేట గ్రామ అభివృద్ధి లో భాగంగా యువకుడు సేవ దయ భావి యాటకర్ల నవీన్ పుట్టిన రోజు సందర్భంగా ఈరోజు దుంపేట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా తన పుట్టిన రోజు సందర్భంగా గ్రామ విడిస్ సభ్యులకు 15 పదిహేను వేల వేల రూపాయలు ఆలయ అభివృద్ధి పనులలో తన వంతు సహాయంగా విడిసి సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా విడీసీ సభ్యులు గుండెటి రవికుమార్ , ఊడుగుల ప్రభాకర్ , పాలేపు రాజేందర్ మరియు గ్రామ యూత్ సభ్యులు కలిసి వారికి సత్కరించి స్వామివారి ఆశీస్సులను ఉండాలి కోరుకొని శుభాకాంక్షలు తెలపండి. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఎంపిటిసి మల్యాల రమేష్ తీగల మల్లేశం గారు ఊడుగుల ఓంకార్ గారు నక్క శ్రావణ్ గారు ఆకుల విష్ణు గారు మారం పెల్లి కిషోర్ గారు జుపాక నర్సయ్య తదితరులు ఉన్నారు.

# యుద్ధనికి సిద్ధం కండి స్థానిక ఎన్నికలకు బిఆర్ఎస్ గెలుపు కొరకు

**-రైకోడ్ మండల్ బిఆరెస్ పార్టీ బిసిసేల్ అధ్యక్షులు :ఎం. అంజన్న**

**తెలంగాణ దిన పత్రిక రైకోడ్ మండల్ :నవంబర్ 23న్యూస్ :-**



రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రతి ఒక్క బి ఆర్ ఎస్ కార్యకర్త కష్టపడి పార్టీని గెలిపించాలి. పల్లె పల్లె నా గులాబీ జెండా ఎగరాలి అని బిసిసేల్ అధ్యక్షుడు అంజన్న తన అభిప్రాయాన్ని తెలంగాణ పత్రిక ద్వార ప్రజలకు తెలుపడం జరిగింది.

# లేబర్ కోడ్ ల అమలుకు ఇచ్చిన నోటిఫికేషన్ ను వెంటనే ఉపసంహరించుకోవాలి



**-సిఐటియు జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు ఎగమంటి ఎల్లారెడ్డి , కోడం రమణ లు డిమాండ్స్**

**సిరిసిల్ల ప్రతినిధి, నవంబర్ 23, తెలంగాణ పత్రిక**

భారత కార్మిక వర్గాన్ని బానిసత్వంలోకి నెట్టే విధంగా కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ ల అమలు కోసం విడుదల చేసిన నోటిఫికేషన్ ను ఉపసంహరించుకోవాలని సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు ఎగమంటి ఎల్లారెడ్డి , కోడం రమణ లు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఆదివారం రోజున జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నోటిఫికేషన్ గెజిట్ ను ఉపసంహరించుకోవాలని సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసి , నోటిఫికేషన్ కాపీలను దద్దం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యానికి పూర్వం నుండి కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో పెట్టుబడిదారులు , కార్పొరేట్ యజమాన్యాలకు ప్రయోజనం చేర్చుకూర్చడంలో భాగంగా నాలుగు లేబర్ కొడ్ లను నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకు వచ్చిందని వాటి అమలు కోసం నోటిఫికేషన్ విడుదల చేసిందని వెంటనే నోటిఫికేషన్ ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు దేశంలో లక్షలాది మందికి ఉద్యోగ , ఉపాధి కల్పించే ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా తన మిత్రులైన అంబానీ , అదానీలకి నరేంద్ర మోడీ ప్రభుత్వం కట్టబెడుతుందని విమర్శించారు. ఇన్సూరెన్స్, టెలికం ,బ్యాంకు రంగాలలో సైతం విస్తృత ప్రవేట్ పెట్టుబడులకు అవకాశం ఇచ్చి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తున్నాడని విమర్శించారు . ప్రభుత్వ రంగ సంస్థలను ఒక వైపు ప్రైవేటుపరం చేస్తూ కార్మికుల మేలుకోసమే లేబర్ కోడ్ లని నమ్మబలుకుతున్నాడని ఇది ముమ్మాటికి కార్మికులను ఆధునిక బానిసలుగా తయారుచేసి విధానం అని విమర్శించారు. కార్పొరేట్ ప్రయోజనాల కోసం కార్మికుల శ్రమ గంటలను పెంచుతూ యూనియన్లు ఏర్పాటు చేసుకునే హక్కును ,సమ్మె చేసే హక్కును ప్రశ్నార్థకం చేస్తూ ఇలా అనేక అంశాలను యజమాన్యాల అనుకూలంగా పొందుపరిచి కార్మికులను ఆధునిక బానిసలుగా మార్చే విధంగా లేబర్ కోడ్ లను తీసుకొచ్చాడని ఈ సమస్త కార్మికులకు నష్టం చేసే విధంగా లేబర్ కోడ్ లు ఉన్నాయని వీటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు . యావత్ కార్మిక లోకం లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు సూరం పద్మ , శ్రీరాముల రమేష్ చంద్ర , దాసరి రూప , గోవిందు లక్ష్మణ్ , ఉడుత రవి , ఎలిగేటి శ్రీనివాస్ , జిందం కమలాకర్ , బెజగం సురేష్ , కోల శ్రీనివాస్ , సబ్బని చంద్రకాంత్ , వంగ కుమార్ , సూరం వీరేశం , సందుపట్ల పోచమల్లు , బింగి సంపత్ , మహేషుని యాదగిరి , పేరాల వినోద్ తదితరులు పాల్గొన్నారు

## వేములవాడ భీమన్న గుడిలో భక్తుల సందడి





వేములవాడ, నవంబర్,23, తెలంగాణ పత్రిక.

వేములవాడ రాజన్న ఆలయానికి అనుబంధంగా ఉన్న భీమన్న గుడి ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. రాజన్న భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి భీమన్న స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు భీమన్న స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాంప్రదాయాన్ని పాటిస్తూ, రాజన్న భక్తులు భీమన్న ఆలయంలో తమ మొక్కుబడులను, ముఖ్యంగా కోడె మొక్కులను శ్రద్ధతో చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మహిళా భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి వచ్చి ప్రజలందరినీ చల్లంగా చూడాలని భక్తులు రాజన్న స్వామిని, భీమన్న స్వామిని వేడుకున్నారు. మొత్తంమీద, వేములవాడ భీమన్న గుడిలో ఆదివారం భక్తుల సందడితో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

## జాతీయ ఖ్యాతి తెచ్చిన కలెక్టర్ రాజర్షిషాకు ఘన సన్మానం

-జల సంరక్షణ అవార్డు రావడం జిల్లాకే గర్వకారణం: టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క



తెలంగాణ పత్రిక ప్రతినిధి జితేందర్ నవంబర్ 23 :

ఆదిలాబాద్: జల సంరక్షణలో విశేష కృషి చేసి జాతీయ స్థాయిలో జిల్లాకు గుర్తింపు తెచ్చిన జిల్లా కలెక్టర్ రాజర్షిషాను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఇటీవల భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా కలెక్టర్ జాతీయ పురస్కారాన్ని అందుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శనివారం టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్‌ఛార్జ్ ఆత్రం సుగుణక్క, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఇతర నాయకులతో కలిసి కలెక్టర్ కార్యాలయానికి వెళ్లారు. అక్కడ కలెక్టర్ రాజర్షిషాను మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆత్రం సుగుణక్క మాట్లాడుతూ.. జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకోవడం ద్వారా కలెక్టర్ జిల్లా ఖ్యాతిని పెంచారని హర్షం వ్యక్తం చేశారు. ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకుని మరిన్ని ప్రజాప్రయోజన కార్యక్రమాలు అమలు చేయాలని, జల సంరక్షణలో జిల్లా దేశానికే ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎస్టీ విభాగం రాష్ట్ర కన్వీనర్ సునిల్ జాదవ్, మావల మండల అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, సంతోష్ జాదవ్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు తడిసిన వెంకట్ రెడ్డి, మావల మండల మాజీ ఎంపీపీ అట్ల గోవర్ధన్ రెడ్డి, మాజీ కో-ఆప్షన్ సభ్యులు రహీమ్ ఖాన్, ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు గౌతం, ఎస్.కే. అలీమ్, కుదురుపాక సురేష్, వసీం, దత్తు, సముల ఖాన్, అప్సర్ ఖాన్, పాహిమ్ ఖాన్, రహిమాన్ ఖాన్, ఫెరోజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## గంభీరావుపేటలో ఇందిరమ్మ చీరల పంపిణీ





గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 23

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో జిల్లా మహిళ సమాఖ్య అధ్యక్షురాలు లింగారెడ్డి గారి భాగ్య ఆధ్వర్యంలో ఆదివారం రోజున ఇందిర మహిళా శక్తి పథకంలో భాగంగా మహిళలకు చీరల పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ తిరుపతి హాజరయ్యారు అనంతరం వారు మాట్లాడుతూ ఇందిరమ్మ స్ఫూర్తితో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళు తుంది. మహిళల సంక్షేమతో పాటు ఆర్థిక ఉన్నత కలిగించాలని ఆడబిడ్డల పేరుతోనే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయిస్తూ రాజకీయాల్లోని మహిళలకు తగిన ప్రాధాన్యత కల్పించడం కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని, తెలంగాణ ఆడబిడ్డలకు ప్రభుత్వం తరపున సారే పెట్టి గౌరవించాలన్న తపనతో కోటి మంది ఆడబిడ్డలకు కోటి చీరలు పంపిణీ చేయాలన్న నిర్ణయం సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యమని ఈ సందర్భంగా మండలంలో 44 గ్రామ సంఘాలు 15600 సభ్యులకు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి మాజీ సర్పంచ్ అక్కపెల్లి బాలయ్య ఏపీఎం దేవరాజు పిసి పర్శరాములు సిఏ వివో అధ్యక్షులు సభ్యులతో పాటు పంచాయతీ కార్యదర్శి వినీల్ రెడ్డి ఇందిరమ్మ కమిటీ సభ్యులు లక్కం నాంపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏడబోయిన ప్రభాకర్ నాయకులు ఎగదండి మహేష్ బంగ్లా రాజుగౌడ్ యువజన నాయకులు దేశెట్టి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు

## మహిళలను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం : రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ,








-జిల్లాలో డ్వాక్రా మహిళలకు రూ. 590 కోట్ల రుణాల పంపిణీ.
-రూ. 32 కోట్ల వడ్డీ రాయితీ పంపిణీ.
-18 సంవత్సరాల పైబడిన మహిళలందరికీ ఇందిరమ్మ చీరలు పంపిణీ.

సంగారెడ్డి నవంబర్ 23 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి

మహిళలను అన్ని రంగాలలో అభివృద్ధి పరచడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా ఆదివారం సంగారెడ్డి కలెక్టరేట్లో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అధ్యక్షత న జరిగిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి టీజీఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి తో కలిసి దామోదర్ రాజనర్సింహ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. 1990లో మొదలైన మహిళా సంఘాల గ్రూపులు కాల క్రమంలో 2004, 2014 మధ్య పావల వడ్డీ లేని రుణాలు అందించింది,ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత తిరిగి వడ్డీ లేని రుణాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం డ్వాక్రా మహిళలను ఆర్థికంగా ఎదిగేలా చేయడం కోసం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళల అభివృద్ధి కోసం అనేక రకాల కార్యక్రమాలను చేపట్టిందన్నారు.మహిళల ఆర్థికాభివృద్ధి కోసం ప్రభుత్వం చేపట్టిన పథకాలలు సోలార్ ప్లాంట్లు, మహిళా శక్తి క్యాంటీన్లు, పెట్రోల్ బంకులు, బస్సుల కొనుగోలు వంటి పలు వ్యాపారాల్లో మహిళా సంఘాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. స్వయం ఉపాధి పథకాల ద్వారా వేలాది మహిళలు ఆర్థికంగా ఎదుగుతున్నారని చెప్పారు. "ఆడబిడ్డల ఆశీర్వాదం అన్ని దేవుళ్ల కంటే శ్రేష్ఠం. మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబాలు, గ్రామాలు, సమాజం అభివృద్ధి చెందుతుందని మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. ముఖ్యంగా మహిళలకు విద్య అవకాశాలను మెరుగుపరచడం కోసం ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తున్నట్లు తెలిపారు. మహిళలు చదువుకుంటే వారి కుటుంబం బాగుపడుతుందని కుటుంబాలు బాగుపడతే గ్రామాలు బాగుపడతాయి అని దామోదర్ రాజనర్సింహ అన్నారు. తెల్ల రేషన్ కార్డులో పేరు నమోదై ఉండి పార్టీలతో సంబంధం లేకుండా 18 సంవత్సరాలు పైబడిన మహిళలందరికీ ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. సందర్భంగా టి జి ఐ సి చైర్మన్ మహిళలను అన్ని రకాలుగా ప్రజా ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా ఎన్నో రకాల సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని వాటిని సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి అని ఆమె సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ జిల్లాలో డ్వాక్రా మహిళలకు ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమ పథకాల ద్వారా కలిగిన ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఫయీమ్, జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ అంజయ్య, సీడీసీ చైర్మన్ రామ్ రెడ్డి అడిషనల్ డిఆర్డిఓ సూర్యారావు, జిల్లామహిళ సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

## మహిళలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది

- ఆడబిడ్డలకు చీర, సారె పెట్టడం తెలంగాణ సంప్రదాయం ఎమ్మెల్యే..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక: (నవంబర్, 23)






మహిళలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే జీఎస్సార్ అన్నారు. ఆదివారం భూపాలపల్లి నియోజకవర్గంలోని మొగుళ్ళ పల్లి,టేకుమట్ల మరియు చిట్యాల మండలం కేంద్రంలోని మండల రైతువేదిక , పి ఆర్ ఎం ఆర్ గార్డెన్స్,రైతువేదికలలో ఇందిర మహిళా శక్తి పథకంలో భాగంగా మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భూపాలపల్లి శాసనసభ్యులు శ్రీ గండ్ర సత్యనారాయణ రావు లి హాజరై లాంఛనంగా ప్రారంభించి మహిళలకు చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల ఉన్నతే తెలంగాణ ప్రగతి అనే నినాదంతో తమ ప్రభుత్వం కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు.ఆడబిడ్డలకు చీర,సారె పెట్టడం తెలంగాణ సంప్రదాయమని, అందుకనుగుణంగానే ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రతి ఆడబిడ్డనూ తోబుట్టువుగా భావించి చీర పెడుతోందని చెప్పారు. కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేస్తున్నామన్నారు. ఇందిరాగాంధీ జయంతి రోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని ఇందిర గాంధీ ఒక రోల్ మోడల్ అని,బలహీన వర్గాలకు ఇందిరమ్మ పాలన సువర్ణ అధ్యాయమని కొనియాడారు. దేశంలో అనేక విప్లవాత్మకమైన, స్ఫూర్తిదాయకమైన నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు. "ఇందిరాగాంధీ స్ఫూర్తితోనే స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లతోపాటు మహిళా సంఘాలకు జీరో వడ్డీ రుణాలు, పెట్రోల్ బంక్‌లు అప్పగించడం, రూ.500కే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతోపాటు బస్సులకు యజమానులను కూడా ఆడబిడ్డలను చేశాం.'అని వివరించారు. మహిళా సంఘాలు ఉత్పత్తి చేస్తున్న వస్తువులను ఆన్‌లైన్ మార్కెటింగ్ ద్వారా అంతర్జాతీయ మార్కెట్‌కు తీసుకెళతామని తెలిపారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం ముందుకు వెళుతోందని అన్నారు. గత ప్రభుత్వం పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు నిర్మించి ఇస్తామని ఆశ చూపించి మోసం చేసిందని విమర్శించారు. తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే మొదటి విడతగా రూ.22,500 కోట్లతో 4.50 లక్షల ఇళ్లు కట్టిస్తున్నామని, ప్రతి ఇంటికీ రూ.5 లక్షలను ఆడబిడ్డల పేరుతో ఉచితంగా ఇస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన చీరలను పొలాల వద్ద పిట్టలను తరిమేందుకు కట్టుకునే పరిస్థితి ఉండేదని,వాటిపై చాలా మంది మహిళలు నిరసన తెలిపారని గుర్తు చేశారు.మహిళలు ఆకాశమే హద్దుగా ఎదగాలనే సంకేతాన్నిచ్చేలా చీరలకు ఆకాశం రంగును ఎంచుకున్నామన్నారు.అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే.. మొగుళ్ళపల్లి , టేకుమట్ల మరియు చిట్యాల మండలంలోని సీఎం రిలీఫ్ ఫండ్ 43 మంది లబ్ధిదారులకు రూ.14,62,000 విలువ గల చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట సంబంధిత శాఖ అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళా సంఘం సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవం లో పాల్గొన్న ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

తెలంగాణ దిన పత్రిక : నవంబర్ 23. బోధన్ పట్టణం :







బోధన్ పట్టణంలో హెడ్ పోస్ట్ ఆఫీస్ దగ్గర 16 వార్డులో ని గ్రామం పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు గంగాధర్ రావు పట్వారి, సభ్యులు ఆధ్వర్యంలోని శ్రీ పెద్ద పోచమ్మ ఆలయ విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమనికి ప్రభుత్వం ముఖ్య సలహాదారుడు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, విగ్రహ ప్రతిష్టపనకు ముఖ్యఅతిథిగా పాల్గొని ఆలయ గర్భగుడిలోని ఎమ్మెల్యే సమక్షంలో అమ్మవారికి వేద పండితులు విశేష ప్రత్యేక పూజ పునస్కారాలు, అభిషేకము, మంగళహారతి నిర్వహించి నైవేద్యము ప్రసాదాలు సమర్పించారు. అనంతరం ఆలయ ఆవరణలో మధ్యాహ్నం అమ్మవారి ప్రసాదముగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు, భక్తులు అన్న ప్రసాదం స్వీకరించి దేవి కృప దయకు పాత్రులైనారు. ఈ వేడుకకు స్థానిక ఎమ్మెల్యే గ్రామ పట్టణ అభివృద్ధి కమిటీ, స్థానిక ప్రజలు, భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి విగ్ర ప్రతిష్టాపన విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, గ్రామ పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు గంగాధర్ రావు పట్వారి, ప్రధాన కార్యదర్శి బీర్కూర్ శంకర్ (బుజ్జి), కోశాధికారి శ్రీనివాస్, సభ్యులు మారుతి మందిరం ఆలయ కమిటీ మాజీ అధ్యక్షులు గుండెడి శంకర్, సంగ్రామ్, పోశెట్టి, బాలకృష్ణ, ఎమ్మార్వో విటల్, పట్టణ సీఐ వెంకటనారాయణ, ఉర్దూ అకాడమీ చైర్మన్ తహర్ బీన్ ,మార్కెట్ కమిటీ చైర్మన్ శీల శంకర్, గంగ శంకర్, నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ ప్రముఖ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో భక్తులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు

## క్రీడలు క్రమశిక్షణ, ఆరోగ్యం, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయి

- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోవర్ధన్ రెడ్డి

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 23 తెలంగాణ పత్రిక



క్రమశిక్షణ, శారీరక ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం పెంపొందించేది క్రీడలేనని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. పటాన్చెరువు నియోజకవర్గంలోని భానూర్‌లో ఆర్.కె. క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన "ఓపెన్ టు ఆల్" అండర్-14 బాలికల క్రీడా పోటీలలో గుమ్మడిదల మండలంలోని అన్నారం గ్రామానికి చెందిన స్పార్టెన్స్ టీమ్ మొదటి బహుమతి గెలుచుకుంది. మొదటి బహుమతి సాధించిన విద్యార్థులు, వారి కోచ్‌లు సంపత్, మల్లేష్‌లు గుమ్మడిదలలోని సిజిఆర్ ట్రస్ట్ కార్యాలయంలో గోవర్ధన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు పొందారు.ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, "క్రీడల్లో పాల్గొనడం వల్ల యువతలో క్రమశిక్షణ, శారీరక దృఢత్వం, ఆత్మవిశ్వాసం పెరుగుతాయి. గ్రామీణ ప్రాంతాల నుంచి ఇలాంటి ప్రతిభ వెలుగులోకి రావడం ఎంతో ఆనందదాయకం" అన్నారు. యువత క్రీడలు, చదువుల్లో రాణించేందుకు సిజిఆర్ ట్రస్ట్ తరపున అన్ని విధాల సహాయం అందిస్తామని గోవర్ధన్ రెడ్డి హామీ ఇచ్చారు.

## బేర్గ్ ఆర్గానిక్ ఐస్ క్రీం ను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే




మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 23 తెలంగాణ పత్రిక

డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని వటెక్స్ కాంప్లెక్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన బేర్గ్ ఆర్గానిక్ ఐస్ క్రీం ను ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ సందర్భగా నిర్వహకులు శుభాకాంక్షలు తెలిపారు వ్యాపార రంగంలో రాణించాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో భరణి డాక్టర్ ఎస్ ఏ రావు నగర్ డివిజన్ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి చర్లపల్లి డివిజన్ అధ్యక్షుడు మహేష్ గౌడ్ కుమార స్వామి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పొట్లం బిర్యానీ నీ ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే




మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 23 తెలంగాణ పత్రిక

మల్లాపూర్ మెయిన్ రోడ్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన పొట్లం బిర్యానీ నీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ సందర్భగా నిర్వహకులు శుభాకాంక్షలు తెలిపారు వ్యాపార రంగంలో రాణించాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి మీర్ పేట హౌసింగ్ బోర్డు డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్ బి ఆర్ ఎస్ పార్టీ గ్రేటర్ నాయకులు సాయి జెన్ శేఖర్ హమాలీ శ్రీను వాసు ఉస్మాన్ నర్సింహా బుచన్న తదితరులు పాల్గొన్నారు

# ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తే సహించేది లేదు..ప్రణవ్

- విచారణ కొనసాగుతుంది,బాధ్యులపై కఠిన చర్యలు..
- మరమ్మత్తుల కోసం నిధులు కేటాయిస్తాం..
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికీ తీసుకెళ్లిన ప్రణవ్.

హుజూరాబాద్ నవంబర్ 23 (తెలంగాణ పత్రిక)




జమ్మికుంట మండల పరిధిలోని శంభునిపల్లి–గుంపుల పరిమిల సొసైటీ చెక్ డ్యాం నష్టం వాటిల్లడం బాధాకరమని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.ఆదివారం రోజున శంభునిపల్లి పరిధిలోని చెక్ డ్యాంను ఆయన స్వయంగా వెళ్ళి పరిశీలించి,స్థానిక రైతులతో మాట్లాడారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత రైతులకు ఉపయోగంగా ఉండే చెక్ డ్యాం నిర్మాణం ఇలా నష్టం వాటిల్లడం పట్ల పూర్తి స్థాయి నివేదిక రాగానే బాధ్యులు ఎవరైనా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని,దాంట్లో ఎంతటి వారున్నా ఉపేక్షించేది లేదని అన్నారు. ఈ విషయంపై ఇప్పటికే అధికారులతో మాట్లాడానని,రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళామని వారు సానుకూలంగా స్పందించారని తక్షణమే మరమ్మతుల కోసం నిధులు కేటాయిస్తా అని తెలపడం జరిగిందని,ఈ విషయమై పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావుతో మాట్లాడమని,ఆయన కూడా సంఘటన స్థలాన్ని పరిశీలిస్తారని అన్నారు.ఇరిగేషన్ శాఖ అధికారులు, బాంబ్ స్క్వాడ్,పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించారని,రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని రైతులకు ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## 278వ వారం బాబాసాహెబ్ కు ఘన నివాళి

- ్ఞన మాల సమర్పించిన జొన్నపల్లి క్రాంతిరాజు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 23 తెలంగాణ పత్రిక



ఉప్పల్ జైభీమ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతి వారం ప్రపంచ మేదావికి మణిహారం కార్యక్రమంలో భాగంగా 278వ ఆదివారం ఉప్పల్ రింగ్ రోడ్డు లోని నాలెడ్జి పార్క్ లో గల బోదిసత్వ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహంనకు ఉప్పల్ జై భీమ్ అసోషియేషన్ సలహాదారు జొన్నపల్లి క్రాంతి రాజ్ఞున పూల మాల వేశారు ఈ సందర్భంగా జై భీమ్ అసోసియేషన్ నేతలు మాట్లాడుతూ గత 278 వారాలుగా ఈ కార్యక్రమం నిర్విఘ్నంగా కోసాగిస్తున్నమని ఇదే విధంగా భవిష్యత్తులో కూడా కొనసాగించాలనీ అన్నారు ఈ కార్యక్రమంలో జై భీమ్ అసోసియేషన్ అధ్యక్షులు ఎర్ర బాలరాజు కోశాధికారి రాపోలు రవి ఉపాధ్యక్షులు ఏసురి బలపొచ్చయ్య జై భీమ్ అసోసియేషన్ నేత నాగోల్ రమేష్ సలహాదారు జొన్నపల్లి క్రాంతి రాజు తదితరులు పాల్గొన్నారు

## అక్షయ ఐఐటి ఫౌండేషన్ స్కూల్ లో ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు

-స్కూల్ కరస్పాండెంట్ బి ఎల్ నరసింహారావు

కోదాడ : నవంబర్ 23 (తెలంగాణ పత్రిక)



బాలల దినోత్సవ వేడుకలను కోదాడ నయానగర్ అక్షయ ఐఐటీ ఫౌండేషన్ స్కూల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ బిఎల్ నరసింహారావు మాట్లాడుతూ. విద్యార్థులలో దాగివున్న ప్రతిభను గుర్తించుటకు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు చేస్తున్నటువంటి కృషి ప్రోత్సాహంతో విద్యార్థులు బాలల దినోత్సవ సందర్భంగా వివిధ తరగతుల విద్యార్థులు ఎస్.కె మర్జియా, శ్రీవిద్య, శ్రీజ, హాసిని, జ్యోత్స్న, ఎస్.కె సమీరా, సంజన అనే విద్యార్థులు ఉపాధ్యాయులుగా , విద్యాధికారి, ప్రిన్సిపాల్, ఎమ్మార్వో, ఎమ్మెల్యే, కలెక్టర్ గా ఇలా వివిధ రకాల అధికారుల ఉద్యోగస్తుల వేషధారణలో చేసినటువంటి విద్యార్థులను అభినందించి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎస్.కె వీరబాబు,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# యశోదా ఇండస్ట్రీ ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 23 తెలంగాణ పత్రిక

నాగారం లో నూతనంగా ఏర్పాటు చేసిన యశోద ఇండస్ట్రీ నీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ సందర్భంగా నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు వ్యాపార రంగంలో రాణించాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు నవీన్ గౌడ్ చల్ల అశోక్ రెడ్డి నర్సింహా రెడ్డి మాజీ సర్పంచ్ రమేశ్ ఆకుల మహేందర్ తదితరులు పాల్గొన్నారు

# మానవత్వం చాటుకున్న టిజిఐఐసి చైర్ పర్సన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి



సదాశివపేట, నవంబర్ 23, (తెలంగాణ పత్రిక)



8వ వార్డ్ హనుమాన్ నగర్ పర్యటనకు వచ్చిన సందర్భంలో మార్గ మధ్యలో బాపుజ్యోతిరావు పూలే బాలికల వసతి గృహం లో చదువుతున్న నారాయణ ఖేడ్ కు చెందిన చెన్న లక్ష్మీ 7వ తరగతి సెలవులు వచ్చిన తర్వాత తిరిగి స్కూల్ కు వెళ్ళను అని మొరాయిస్తున బాలికను బుజ్జగించి నీకు స్టడీ చైర్ మరియు ప్యాడ్ పరుపు తలగడ దుప్పట్లు రెండు బెడ్ షీట్,లు ఇప్పిస్తానని మాట ఇవ్వడం జరిగింది. నిర్మల జగ్గారెడ్డి ఆదేశాల మేరకు సదాశివపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు, శరత్ చంద్ర, వాజిద్ కలిసి విద్యార్థిని లక్ష్మికి ఇవ్వడం జరిగింది.

## అయ్యప్ప స్వామి మహాపడి పూజలో పాల్గొన్న మందముల పరమేశ్వర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 23 తెలంగాణ పత్రిక



రామంతాపూర్ సత్యనారాయణ స్వామి ఆలయం లో రామంతాపూర్ లక్ష్మీనారాయణ కాలనీ శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో లో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహాపడి పూజలో మందముల పాల్గొన్నారు రామంతాపూర్ మహేష్ అద్వర్యం లో నిర్వహించిన మహాపడి పూజకు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజ లో గరిక సుధాకర్ వళ్ళపు శ్రీకాంత్ యాదవ్ ఉపేందర్ రెడ్డి భాస్కర్ గంగపుత్ర షాగా శ్రీధర్ అంబికా బుల్లెట్ అశోక్ అశోక్ శోభ జంగయ్య ముత్యాల జంగయ్య ముత్యాల బాబు రాజు లక్ష్మీనారాయణ కాలనీ అధ్యక్షులు లూకాస్,నాగేశ్వర రావు వెంకట్ రెడ్డి చింటూ మధు బాబుశ్రీధర్ ప్రసాద్ వి న్ వి కె ప్రసాద్ బాబు రావు నాగరాజు యాదగిరి సురేందర్ రెడ్డి మీసాల రాములు పాల్గొన్నారు

# గోవా టూర్ కు బయల్దేరిన సిరిసిల్ల డిపో ఆర్టీసీ బస్



సిరిసిల్ల ప్రతినిధి, నవంబర్ 23, తెలంగాణ పత్రిక

టిజీఎస్ఆర్టీసీ సిరిసిల్ల బస్ డిపో నుండి డిలక్స్ బస్ నాలుగు రోజుల గోవా టూర్ ను డిపో మేనేజర్ ప్రకాశ రావు అధ్వర్యంలో శనివారం పట్టణంలోని సిరిసిల్ల కొత్త బస్టాండ్ నుండి ప్రయాణికులతో కొబ్బరికాయ కొట్టి బస్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ మురుడేశ్వర్, గోకర్ణ, గోవా, పండరీపూర్, తుల్జాపూర్, గానుగాపూర్, బీదర్ లోని నరసింహస్వామి ఆలయం, లు దర్శనం నిమిత్తం సిరిసిల్ల డిపో నుండి డీలక్స్ బస్ ను ఏర్పాటు చేసి శనివారం సాయంత్రం 4.00 గంటలకు సిరిసిల్ల కొత్త బస్టాండ్ నుండి బయలుదేరి పైన తెలిపిన ఆలయాల దర్శనాల అనంతరము మంగళవారం రాత్రికి సిరిసిల్ల కు చేరుకుంటుదాని ఇందుకుగాను ఒక్కరికి ఛార్జీ 3900/- రూపాయలు నిర్ణయించడం జరిగిందని డిపో మేనేజర్ ప్రకాశ రావు తెలిపారు. అలాగే ప్రయాణికుల సౌకర్యార్థం అతి త్వరలో ద్వారకా తిరుమల, అన్నవరం, సింహాచలం, అయోధ్య ,కాశి ,రామేశ్వరం, భద్రాచలం, ఈ దర్శనాలతో పాటు ప్రయాణికులు కోరుకున్న విధంగా కూడా ప్రత్యేక ప్యాకేజీలు కలవు. పూర్తి వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లు సంప్రదించాలని తెలిపారు 9959225929, 6304171291 9063403778,9440009059,9063152130 ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ వర్జిలాల్, ట్రాఫిక్ ఇంచార్జి బాపురెడ్డి, ఏడీసీలు ఆనందం శ్రీనివాసరావు, పాపారావు, టెంపుల్ టూర్ ప్యాకేజ్ ఇంచార్జ్ సంతోష్ నాయక్, ఆర్టీసీ ఉద్యోగులు, సిరిసిల్ల కొత్త బస్టాండ్ అభివృద్ధి కమిటీ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

## గంభీరావుపేటలో ఘనంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు

-స్పెరో మండల ఇంచార్జ్ ఎర్రోళ్ల బాలకిషన్ ఆధ్వర్యంలో



గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 23

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రం గాంధీ చౌక్ లోని ప్రధాన కూడలి వద్ద స్పెరో మండల ఇంచార్జ్ ఎర్రోళ్ల బాలకిషన్ ఆధ్వర్యంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు అనంతరం బాలకిషన్ మాట్లాడుతూ జ్ఞాన సమాజ నిర్మాణమే ధ్యేయంగా విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలనే లక్ష్యంతో అణగారిన పిల్లలకు విద్యా ప్రాముఖ్యతను తెలియజేసి చదువే ఆయుధంగా మలుచుకొని చదువుతోనే జీవితాలు బాగుపడతాయి అని ప్రతి ఒక్కరికీ విద్య అందాలి, ఎదగాలి, స్థిర పడాలనే నినాదంతో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విద్యార్థుల చదువుల కోసం కృషి చేశారని అన్నారు ఈ కార్యక్రమంలో స్పెరో కమిటీ మెంబర్లు సుధాకర్ ఉదయ్ ప్రణీత్ సాయితేజ తోపాటు ఇతరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా ఇనగాల

**-మర్యాదపూర్వకంగా కలిసిన ఆత్మకూరు మండల కాంగ్రెస్ నాయకులు**



**ఆత్మకూరు :నవంబర్ 23, (తెలంగాణ పత్రిక):**

కాంగ్రెస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులుగా ఇనగాల వెంకటరామిరెడ్డి ఎన్నికయ్యారు. కాగా ఆదివారం హనుమకొండలో ఆత్మకూరు మండల కాంగ్రెస్ నాయకులు ఇనగాల వెంకటరామరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇనగాలను కలిసిన వారిలో ఆత్మకూర్ మాజీ సొసైటీ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ మాజీ ఎంపీపీ మార్క సుమలత, రజినీకర్, మాజీ జెడ్పిటిసి కక్కెర్ల రాధిక రాజు, మాజీ సర్పంచ్ బూర రాజేందర్, మండల నాయకులు గఫూర్,శంకర్,బాబు తదితరులు ఉన్నారు.

# చలో హైదరాబాద్...?

**-రణభేరికి తరలిన మాలమహానాడు నాయకులు..**




**మణుగూరు నవంబర్ 23, తెలంగాణ పత్రిక.**

హైదరాబాదులో నిర్వహించే రణభేరి సభకు ఆదివారం మణుగూరు మాల మహానాడు నాయకులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మాల మహానాడు మండల అధ్యక్ష, కార్యదర్శులు వేర్పుల నరేష్, బూర్గుల సతీష్ లు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ వల్ల మాలలకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. వర్గీకరణ వలన ఉద్యోగాల విషయంలో చాలా ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుందని, ఉద్యోగ అవకాశాలు దక్కడం లేదన్నారు. ఉన్నత చదువులు చదువుకున్నప్పటికీ వర్గీకరణ కారణంగా మెరిట్ లేకున్నా ఇతరులకు ఉద్యోగాలు వస్తున్నాయని, చదువుకున్న విద్యార్థులు నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. సమస్యలను పరిష్కరించుకునే దిశగా హైదరాబాదులో రణభేరి సభను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మాల మహానాడు గౌరవ అధ్యక్షులు మద్దెల భద్రయ్య, ఉపాధ్యక్షులు బూర్గుల సంజీవరావు, సహాయ కార్యదర్శి పప్పుల ప్రసాద్, దాసరి పార్వతి, నాయకులు మయ్యా శ్రీనివాసరావు, ఉల్లోజు రామస్వామి, ఎడ్ల కాంతయ్య, కట్ట నరసింహారావు దేగలకృష్ణారావు, పప్పుల సామేలు, తడికల ప్రతాప్, గండిసురేష్, ఊట్ల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# నేస్తం ఫౌండేషన్ బాలోత్సవ్ లో జయ పాఠశాల విద్యార్థుల ప్రతిభ



**కోదాడ : నవంబర్ 23 (తెలంగాణ పత్రిక)**

నేస్తం ఫౌండేషన్ బజ్జూరి నర్సిరెడ్డి బాలోత్సవ్ సాంస్కృతిక ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి కోదాడ జయ పాఠశాల విద్యార్థులు క్విజ్ పోటీలో ప్రథమ బహుమతి, వకృత్వ పోటీలో ప్రథమ బహుమతి, సోలో డ్యాన్స్ లో ద్వితీయ బహుమతి, చిత్ర లేఖనంలో తృతీయ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా ప్రతిభను కనుబరిచి పోటీలలో పాల్గొన్న విద్యార్థులను కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ మరియు డైరెక్టర్ బింగి జ్యోతి, జేల్లా పద్మ, ప్రధానోపాధ్యాయులు వేణు లు అభినందిస్తూ మాట్లాడుతూ. జయ విద్యార్థులు అంటే కేవలం ఐఐటికే పరిమితం కాదు అన్ని రంగాలలో రాణిస్తారని తమ ప్రతిభను ఇతడితో ఆపకుండా భవిష్యత్తులో అనేక పోటీ పరీక్షలలో రాణించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న అధికారులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# యూజీడీ పనులకు శంకుస్థాపన చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 23 తెలంగాణ పత్రిక**

కాప్రా డివిజన్ పరిధిలోని ఎల్లారెడ్డి గూడ తాళ్ళ బాయు వద్ద 9 లక్ష రూపాయల నిధులతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఉప్పల్ నియోజకవర్గ అభవృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తాను అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు



బైరీ నవీన్ గౌడ్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు



కార్యకర్తలు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

# ఇస్లాం నగర్ లో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**-అన్ని వర్గాల సంక్షేమం రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం**
**-రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**
**-కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన ప్రభుత్వ విప్**

**వేములవాడ రూరల్, నవంబర్,23, తెలంగాణ పత్రిక.**

అన్ని వర్గాల సంక్షేమం రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంమని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు.ఆదివారం వేములవాడ పట్టణంలోని ఇస్లాం నగర్ కు చెందిన సుమారు 200 మంది కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.విప్ మాట్లాడుతూ.రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉంటూ అనేక పథకాలను అమలు చేస్తోందని తెలిపారు.రాష్ట్రంలో 200 యూనిట్లకు ఉచిత



విద్యుత్, ఆర్టీసీ బస్సుల్లో మహిళకు ఉచిత బస్సు సౌకర్యం, ఆరోగ్య శ్రీ 10 లక్షలకు పెంపు, నూతన రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామని తెలిపారు.ఉచిత బస్సు సౌకర్యం ద్వారా సుమారు ఇప్పటి వరకు 200 కోట్లు ఉచిత ప్రయాణలు పూర్తి చేసుకున్నట్లు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ లౌకిక పార్టీ అని అన్ని వర్గాల వారికి భరోసా కల్పిస్తుందని అన్నారు..ఇస్లాం నగర్ ప్రజలు అందరూ కలిసి కాంగ్రెస్ పార్టీకి మద్దతు పార్టీలో చేరడం సంతోషంగా



ఉందన్నారు..నేటీ నుండి వారి బాగోగులు కాంగ్రెస్ పార్టీ చూస్తున్నదని చెప్పారు..ప్రభుత్వం అందజేసే పథకాలకు ప్రజలకు చేరవేసేలా చూడాలని సూచించారు.త్వరలోనే ఇస్లాం నగర్ లో కళ్యాణ మండప నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు..పలు డ్రైనేజీ సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతామని తెలిపారు..రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# ఉట్నూరు గడ్డపై 'ఆదివాసీ' పోరు కవాతు.. హక్కుల కోసం కదం తొక్కిన అడవి బిడ్డలు!



**-"మా పొట్ట కొడుతున్నారు.. మా హక్కులు లాక్కుంటున్నారు": కోటక్ విజయ్ ఆవేదన**
**-ఎస్టీ జాబితా నుండి లంబాడీల తొలగింపే ఏకైక డిమాండ్**
**-జనసంద్రంగా మారిన ఉట్నూరు.. దిక్కులు పిక్కటిల్లేలా 'జై ఆదివాసీ' నినాదాలు**
**-కొమ్ముకోయ నృత్యాలు, భారీ ర్యాలీలతో దద్దరిల్లిన ఏజెన్సీ**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి జితేందర్ నవంబర్ 23:**

అడవి బిడ్డల ఆత్మగౌరవ పోరాటానికి ఉట్నూరు వేదికైంది. తమ అస్తిత్వాన్ని కాపాడుకునేందుకు, రాజ్యాంగం కల్పించిన హక్కులను దక్కించుకునేందుకు ఆదివాసీలు కదం తొక్కారు. ఆదివారం ఉట్నూరు మండల కేంద్రంలో నిర్వహించిన 'ఆదివాసీ ధర్మయుద్ధం' మహాసభ.. ఒక సభలా కాకుండా ఆదివాసీల ఆవేదనకు అద్దం పట్టిన పోరాట వేదికలా మారింది. ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్ జిల్లాల నుండి తొమ్మిది తెగలకు చెందిన వేలాది మంది గిరిజనులు తరలిరావడంతో ఉట్నూరు పట్టణం జనసంద్రంగా మారింది.

**"మా ఉనికికే ప్రమాదం.. ప్రభుత్వం కళ్లు తెరవాలి"**

సభలో ఆదివాసీ నాయకుడు కోటక్ విజయ్ ప్రసంగం అందరినీ ఆలోచింపజేసింది. ప్రభుత్వంపై, వ్యవస్థలోని లోపాలపై ఆయన నిప్పులు చెరిగారు. "ఆదివాసీలకు చెందాల్సిన ఫలాలను, ప్రభుత్వ



పథకాలను లంబాడీలే అక్రమంగా కాజేస్తున్నారు. మా బిడ్డలకు చదువులు లేవు, మా యువతకు ఉద్యోగాలు లేవు. మాకు రావలసినవన్నీ వాళ్లే లాక్కుంటున్నారు. ప్రభుత్వం మా గోడును ఎందుకు వినడం లేదు? ఆదివాసీల గురించి ఎన్నిసార్లు విన్నవించినా పాలకులు ఎందుకు మౌనం వహిస్తున్నారు? మా హక్కులను కాలరాస్తూ, మాకు అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకోం. లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించేంత వరకు ఈ ధర్మయుద్ధం ఆగదు," అని కోటక్ విజయ్ హెచ్చరించారు.

**సాంస్కృతిక వైభవం.. ఆత్మగౌరవ ప్రదర్శన**

కేవలం నిరసనగానే కాకుండా, తమ సంస్కృతిని చాటిచెప్పే వేదికగా కూడా ఈ సభ నిలిచింది. ఖమ్మం జిల్లా నుండి ప్రత్యేకంగా వచ్చిన ఆదివాసీ బృందాలు చేసిన 'కొమ్ముకోయ' నృత్యాలు చూపరులను కట్టిపడేశాయి. డప్పు చప్పుళ్ళు, సంప్రదాయ వాయిద్యాల నడుమ గిరిజన కళాకారులు తమ జీవన విధానాన్ని, కష్టాలను పాటల రూపంలో వివరించారు. నార్నూర్ నుండి ఉట్నూరు వరకు సాగిన భారీ బైక్ ర్యాలీ, ర్యాలీ పొడవునా మిన్నంటిన నినాదాలు ఏజెన్సీలో కొత్త అలజడిని సృష్టించాయి. కేబీ కాంప్లెక్స్ వద్ద కొమురం భీంకు, ఐబీ చౌరస్తా వద్ద అంబేడ్కర్ విగ్రహాలకు నివాళులర్పించి, రాజ్యాంగ బద్ధంగా తమ హక్కులు సాధించుకుంటామని శపథం చేశారు.




**స్వచ్ఛంద బంద్.. పటిష్ట బందోబస్తు**

ఆదివాసీల పోరాటానికి ఉట్నూరు వర్తక వాణిజ్య సంఘాలు సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. ఆదివారం దుకాణాలన్నీ స్వచ్ఛందంగా మూసివేసి, పట్టణాన్ని నిర్మానుష్యంగా మార్చారు. మరోవైపు, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, కరీంనగర్ సీపీ గౌస్ ఆలం స్వయంగా రంగంలోకి దిగి భద్రతను పర్యవేక్షించారు. గుడిహత్నూర్ ఎక్స్ రోడ్డు వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసి, ఇతర ప్రాంతాలకు వెళ్లే వాహనాలను నిర్మల్ మీదుగా మళ్లించారు. తుడుందెబ్బ, ఆదివాసీ సేన సంఘాలకు చెందిన సుమారు 600 మంది వాలంటీర్లు పోలీసులకు సహకరిస్తూ, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూశారు.

**తీర్మానం ఒక్కటే.. పోరాటం ఆగదు!**

లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని డిమాండ్ చేస్తూ సభ ఏకగ్రీవ తీర్మానం చేసింది. తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాలని, ప్రభుత్వ మెడలు వంచైనా న్యాయం సాధించుకోవాలని ఆదివాసీలు నిర్ణయించుకున్నారు. ఈ సభలో తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు పెందుర్ దాదిరావు, ఆదివాసీ సేన రాష్ట్ర అధ్యక్షుడు కోవ దౌలత్ రావు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ వ్యవస్థ లేక రాజంపేట కాలనీలో ప్రజల ఆందోళన

**సంగారెడ్డి నవంబర్ 23 (తెలంగాణ పత్రిక)న్యూస్ ప్రతినిధి.....**

సంగారెడ్డి జిల్లా మున్సిపాలిటీ పరిధిలోని రాజంపేట కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో మురుగునీరు ఇళ్ల మధ్య చేరి దోమలు, ఈగలు, కుక్కలు బెడద పెరిగిందని దీనివల్ల స్థానికులకు మలేరియా, డెంగ్యూ వంటి జ్వరాలు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఫోరం ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర, స్థానికులతో కలిసి కాలనీని పరిశీలించి మున్సిపాలిటీకి పన్నులు చెల్లిస్తున్న అభివృద్ధి జరగడం లేదని విమర్శించారు. ఎన్నిసార్లు విన్నవించినా మున్సిపల్ అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని తెలిపారు స్థానికులు వచ్చి చెప్పిన పరిశీలించి మున్సిపల్ కి పన్ను చెల్లించిన ఇలాంటి అభివృద్ధి పనులు చేయకపోవడం విడ్డూరమని కాలనీవాసులు దుమ్మెత్తి పోస్తున్నారు. మున్సిపల్ అనే సిబ్బంది ఏం చేస్తున్నారని కారణాలతో రాజంపేట కాలనీవాసులు నిలదీస్తున్నారు. ఉన్న ఒక కాలనీకి చేయలేకపోతే సంగారెడ్డి జిల్లా పట్టణం మరి ఎక్కడ పని చేస్తున్నారనేది ఎవరికి అర్థం కాకుండా ఉంది అని కాలనీవాసులు తెలుపుతున్నారు. ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు పట్టించుకోని ప్రత్యేక శ్రద్ధ వహించి కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ మురుగునీరు



పోయేలా చూడాలని స్థానికులు అందరూ కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఫోరం ఫర్ బెటర్ శ్రీకాంత్ మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

# పిడిఎస్ యు 23వ జిల్లా మహాసభను విజయవంతం చేయాలి

తెలంగాణ దిన పత్రిక : నవంబర్ 23.బోధన్ పట్టణం : నిజామాబాద్ జిల్లా పి డీ స్ యు. 23వ మహాసభను. 25వ తేదీన విజయవంతం చేయాలని బోధన్ పట్టణంలో పత్రికా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పి డీ స్ యు. జిల్లా ప్రధాన కార్యదర్శి కర్క గణేష్ మాట్లాడుతూ, ఉస్మానియా యూనివర్సిటీ న్యూక్లియర్ ఫిజిక్స్ గోల్డ్ మెడలిస్ట్ హైదరాబాద్ చేగువేరా కామ్రేడ్ జార్జిరెడ్డి అమరత్వంతో, పిడిఎస్ యు. నిర్మాత జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ పుట్టిన గడ్డమీద నిజామాబాద్ జిల్లా కేంద్రంలో పి డీ స్ యు. 23 వ మహాసభ ఉంటుందన్నారు. జంపాలా చంద్రశేఖర్ ప్రసాద్ ప్రాంగణం ( రాజీవ్ గాంధీ ఆడిటోరియం )లో బహిరంగ సభ, పాత కలెక్టరేట్ నుండి రాజీవ్ గాంధీ ఆడిటోరియం వరకు విద్యార్థి ప్రదర్శన ఉన్నదని తెలిపారు. పిడిఎస్ యు. జిల్లా మహాసభకు ముఖ్య వక్తగా పాశం యాదగిరి సీనియర్ జర్నలిస్ట్,కాంపాటి పృధ్వి,ఎస్. అనిల్ పిడిఎస్ యు రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వస్తున్నారన్నారు. దేశంలో, రాష్ట్రంలో పేద విద్యార్థులకు అందరికీ ఉచిత, నాణ్యమైన విద్యను అందించాల్సిన కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు తమ బాధ్యత నుంచి క్రమంగా తప్పుకుంటు న్నాయన్నారు గత ప్రభుత్వం నుండి నేటి ప్రభుత్వం వరకు ప్రభుత్వ విద్య సమస్యలతో కొట్టుమిట్టాడు




తుందన్నారు. అందరికీ కామన్ విద్య అందించాలని, శాస్త్రీయ విద్య సాధనకై, సమ సమాజ స్థాపనకై, గత 50 ఏళ్లుగా పిడిఎస్ యు. అలు పెరగనిపోరాటం చేస్తుందన్నారు ఉచిత విద్య,వైద్యం, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని నిరంతరం విద్యార్థులను చైతన్య వంతం చేయడంలో కీలక పాత్ర పి డీ స్ యు. పోషిస్తుందన్నారు. విద్యార్థులు, మేధావులు, అధిక సంఖ్యలో పాల్గొని పి డీ స్ యు. జిల్లా మహాసభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు. జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కే అషూర్, జిల్లా నాయకులు ఆర్.వినోద్, రెహాన్, గణేష్,కార్తీక్, శివ,కార్తీక్ విద్యార్థులు , తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెన్నార్ హాస్పిటల్లో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి బంధువుల ఆందోళన

సంగారెడ్డి నవంబర్ 23 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి సంగారెడ్డి మండలం పసల్వాది గ్రామ శివారులోని ఎమ్మెన్నార్ ఆసుపత్రిలో ఆదివారం నరసాపూర్ కు చెందిన సంతోష్ (46) మృతి చెందారు 18 ఏళ్లుగా ఆసుపత్రిలో పనిచేస్తున్న సంతోష్, ఈనెల 19వ తేదీన రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మరణించారు. వైద్యుల నిర్లక్ష్యం వల్లే మరణం సంభవించిందని కుటుంబ సభ్యులు ఆరోపిస్తూ ఆసుపత్రి వద్ద ఆందోళనకు దిగారు. ఆ నోట ఈ నోట విని చాలామంది ఆసుపత్రి వద్దకు చేరుకొని ఆసుపత్రి వైద్యులు సరైన వైద్యం చేయట్లేదని ఆరోపించారు. ఇదివరకు కూడా చాలా మంది ప్రాణాలు కోల్పోయారని ఇలాంటి హాస్పిటల్ లపై ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. కుటుంబ సభ్యులతో సహా అందరూ అదే రీతిలో మాట్లాడడం ఆసుపత్రి పై ఎంత నమ్మకం లేకుండా పోయిందో ప్రజలు చెప్పడంతో తెలుస్తుంది. సంగారెడ్డి లో ఉన్నటువంటి హాస్పిటల్లో అనేవి వ్యాపారమే గాని, రోగులను మంచి చూసే ఆలోచనలో లేరని ఇలాంటి ఆసుపత్రులు పెట్టుకొని ఎమ్మెన్నార్ హాస్పిటల్ అంటేనే దోచుకుంటుందని తెలియజేస్తున్నారు. ఒకటే కాకుండా విద్యార్థులతో చదువుకునే సంబంధం ఉన్నటువంటి పాఠశాలల్లో కూడా విద్యా బోధనలతో రుసుము ఎక్కువ తీసుకొని ఫీజులు ఎక్కువ తీసుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. మెడికల్ సీట్లను అమ్ముకొని మెడికల్ కళాశాలను నడుపుతున్నారని ఆరోపణలు కూడా చేస్తున్నారు.



ఇలాంటి అప్పుడు కాలేజీ సిబ్బంది గాని హాస్పిటల్స్ సిబ్బంది అని ఏమి చేయాలో తోచక వెనకడుగు వేయడం జరిగినది. ప్రస్తుతం ఆస్పత్రి వద్ద ఆందోళనకారులు ఆందోళన చేస్తున్నారు కాబట్టి అట్టి పరిస్థితిని ఎలా తెగించుకోవాలని విషయంలో తర్జనభజనలో ఉన్న సిబ్బంది.

# నా భూమి ఎవరికి అమ్మలేదు, ఎవరికి రిజిస్ట్రేషన్ చేయలేదు

– బుర్ర సుశీల.

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం నవంబర్ 23 . యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని అరూరు గ్రామంలో మీడియా సమావేశంలో. బుర్ర సుశీల మాట్లాడుతూ నా తల్లిదండ్రుల సంపాదించిన నాపేరు మీద ఉన్నటువంటి సర్వే నెంబరు 746, 747, లో 3 ఎకరాల 20 గుంటలు,భూమి అవసరానికి గ్రామంలో ఉన్నటువంటి బుర్ర నరసింహకు పెద్దల సమక్షంలో అమ్మినాను లక్ష రూపాయలు భయానా తీసుకున్నాను . అగ్రిమెంటు టైము దాటిన తర్వాత కూడా నాకు మిగతా అమౌంట్ కట్టలేదు. నేను అతనికి రిజిస్ట్రేషన్ చేయలేదు, ఆయన ఇచ్చిన భయానా లక్ష రూపాయలు రాసుకున్న కాగితము తిరిగి మాజీ సర్పంచ్ జీనుకాల దానయ్య సమక్షంలో ఇచ్చినాను. నా భూమిపైన బుర్ర నరసింహకు ఎలాంటి అధికారము లేదు, కొన్న భూమికి ఆరు లక్షల రూపాయలు ఇచ్చినానని అబద్ధాలు ఆడుతున్నారు. దానికి సాక్ష్యము ఆధారము ఉంటే గ్రామపంచాయతీ దగ్గరకి వచ్చి మాట్లాడవలెను, నన్ను అనేక ఇబ్బందులకు భయభ్రాంతులకు గురి చేస్తున్నారు, ఒకసారి నాపై దాడి కూడా రాయితోటి విసిరి కొట్టడం జరిగింది, ఇంకా అతనే కబ్జాలో ఉన్నారు అక్కడికి వెళ్లితే కొట్టి చంపుతా అంటున్నారు,ఈ విషయంపై పోలీస్ స్టేషన్లో కంప్లైట్ ఇచ్చినాను, ఎస్పీ దగ్గరికి కూడా వెళ్లి ఫిర్యాదు



చేసినాను, దీనికి సాక్షాధారము నా దగ్గర ఉన్నాయి దయచేసి పై అధికారులు రెవెన్యూ సిబ్బంది పోలీస్ సిబ్బంది నా సొంత భూమి నాకు వచ్చే విధంగా చేయాలని అధికారులను కోరుతూ మాట్లాడినారు.

# “ మహిళల ఆత్మగౌరవం పెంపొందుకే ఇందిరమ్మ చీరల పంపిణీ!





సదాశివనగర్, నవంబర్23(తెలంగాణ పత్రిక): సదాశివనగర్ మండలంలోని వివిధ గ్రామాల్లో మహిళల ఆత్మగౌరవాన్ని ఇనుమడింప జేసేలా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం 18 సంవత్సరాలు నిండిన ప్రతీ మహిళకు ఇందిరమ్మ చీర అందించాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామంలో చీరల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చేశామని అన్నారు.రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు తదితర వాటిని ప్రభుత్వం మహిళల పేరుతోనే మంజూరు చేస్తోందని,మహిళల అభ్యున్నతికి పెద్దపీట వేస్తోందని అన్నారు.అర్హులైన వారందరికీ చీరలు పంపిణీ జరుగుతుందని తెలిపారు.

# “జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను విజయవంతం చేయాలి”

–జిల్లా సైన్స్ అధికారి సిద్ది రాంరెడ్డి

సదాశివనగర్, నవంబర్23(తెలంగాణ పత్రిక): సదాశివనగర్ మండలం పద్మాజీవాడి స్ప్రింగ్ ఫీల్డ్ పాఠశాలలో సోమవారం,మంగళవారం జరిగే కామారెడ్డి జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన (సైన్స్ ఫెయిర్) ను విజయవంతం చేయాలని జిల్లా సైన్స్ అధికారి సిద్ది రాంరెడ్డి తెలిపారు. ఆదివారం పాఠశాల ఆవరణలో ఎంఈఓలు, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘ నాయకులతో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఎవరికి కేటాయించిన విధులు వారు సక్రమంగా నిర్వహించి సైన్స్ ఫెయిర్ విజయవంతానికి కృషి చేయాలి అన్నారు.



# నిరుపేద కుటుంబాలకు భరోసా కల్పిస్తున్న ఒడితల ప్రణవ్- డా” మౌటం కుమారస్వామి

కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి( నవంబర్ 23) హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన జంగిల్ మొగిలి ఇటీవల అనారోగ్యంతో మృతి మృతిచెందగా వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఒడితల ప్రణవ్ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ప్రణవ్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మౌటం కుమారస్వామి ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి యాభై కిలోల బియ్యన్ని అందజేశారు. ఈ సందర్భంగా డా”మౌటం కుమారస్వామి మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ మృతుల కుటుంబాలకు నిరుపేద కుటుంబాలకుసాయం చేస్తూ అండగ నిలబడుతున్నాడని ఆయన తెలియజేశారు . ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి అంకుస్ మాజీ వార్డ్ మెంబర్ మౌటం సాంబయ్య మత్స్య పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్లు మౌటం కుమారస్వామి, మౌటం బిక్షపతి కాంగ్రెస్ పార్టీ నాయకులు పుల్ల శ్రీనివాస్ శనిగరం పవన్ తదితరులు పాల్గొన్నారు.



# సాయి గణేష్ కాలనీలో పోచమ్మ, ఎల్లమ్మ దేవాలయాల భూమిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 23 తెలంగాణ పత్రిక సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు డివిజన్ పరిధిలోని సాయి గణేష్ కాలనీలో నిర్మించబోయే పోచమ్మ తల్లి, ఎల్లమ్మ తల్లి నూతన దేవాలయాల నిర్మాణం కోసం భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పటాన్చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, దేవాలయాల నిర్మాణానికి కావాల్సిన సహకారాన్ని సంపూర్ణంగా అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.



# భేల్ టౌన్‌షిప్‌లో సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న కార్పొరేటర్ సింధు ఆదర్శ రెడ్డి

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 23 తెలంగాణ పత్రిక భగవాన్ శ్రీ శ్రీ శ్రీ సత్యసాయి బాబా వారి శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని భేల్ టౌన్‌షిప్‌లో శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా హాజరైన భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి భక్తులకు తీర్థప్రసాదం అందజేశారు.ఈ సందర్భంగా సత్యసాయి సేవా సమితి భేల్ టౌన్‌షిప్ కన్వీనర్ రామ్‌గోపాల్, సత్యవతి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.తరువాత, ఎల్ఐజి కాలనీలో శేఖర్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ అయ్యప్ప మహా పడి పూజ కార్యక్రమంలో సింధు ఆదర్శ్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు విశేష సంఖ్యలో హాజరయ్యారు.



# వర్షాలతో రైతులకు నష్టం యువకుడు ఆర్థిక సాయం

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అన్న ఫౌండేషన్ ఛైర్మన్ శరత్ చంద్ర

సదాశివపేట,నవంబర్ 23,(తెలంగాణ పత్రిక ) అధిక వర్షాలతో పత్తి పంట సాగు చేసి నష్టపోయిన రైతులకు(కౌలుదారు) సదాశివపేట పట్టణానికి చెందిన తడకమళ్ళ కార్తీక్ తన జన్మదినాన్ని పురస్కరించుకొని ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచారు.ఆదివారం పట్టణంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్లో జరిగిన కార్యక్రమంలో వెంకటపూర్ గ్రామానికి చెందిన పలువురి రైతులకు సన్మానించి,తోచిన ఆర్థిక సహాయాన్ని చేసి వారికి మనో ధైర్యాన్ని కల్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ యువ నాయకుడు కోడూరు శరత్ చంద్ర హాజరై మాట్లాడారు.అధిక వర్షాలతో పత్తి పంట నష్టపోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న రైతులను ప్రోత్సహించేందుకు,వారిలో మనో స్థైర్యాన్ని నింపేందుకు యువకుడు కార్తీక్ తీసుకున్న నిర్ణయం హర్షణీయమన్నారు.దివంగత తన తల్లి ఆశీస్సులతో ఈ కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడమనేది తన సంకల్పమని చెప్పారు.ఈ సందర్భంగా కార్తీక్ తీసుకున్న చొరవను ప్రశంసించారు.ఈ చొరవ సమాజంలో ఉన్న ఎంతో మందికి స్ఫూర్తిగా నిలుస్తోందన్నారు.కార్తీక్ సమాజానికి నిజమైన ప్రేరణ అని అభివర్ణించారు.రైతుల పట్ల తన కున్న ప్రేమను చాటుకున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో యూత్ నాయకులు భరత్, సందీప్, సంగమేశ్వర్, సాయి సందీప్, తదితరులు పాల్గొన్నారు



# వివాహ వేడుకల్లో పాల్గొన ఎమ్మెల్యే మాణిక్ రావు డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్

జహీరాబాద్ ప్రతినిధి నవంబర్ 23(తెలంగాణ పత్రిక) జహీరాబాద్ పట్టణం లోని ఎస్వీ కన్వెన్షన్ లో జరిగిన ధనసిరి గ్రామ ప్రతాప్ కులకర్ణి కూతురి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం తట్టు పాక్స్ చైర్మన్ మచ్చెందర్ ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్ న్యాల్కల్ మాజి జెడ్పీటీసీ స్వప్న భాస్కర్ మాజి సర్పంచ్ రాజు మాజి కేతకీ సంగమేశ్వర ఆలయ చైర్మన్ నరసింహా గౌడ్ ఓంకార్ రాజేందర్ రెడ్డి చిన్న రెడ్డి చందర్ చౌహాన్ ప్రేమ్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## భూమి నాకే అమ్మాలంటూ సిద్దు రెడ్డి బెదిరింపులు

**- వైన్ షాప్ వద్దంటూ విద్యార్థులతో ధర్నాకు దిగుతున్నాడు.**
**-నాకుపోలీసులు రక్షణ కల్పించాలి**
**-శంషాబాద్ వాసి కుందేళ్ళ సిద్ధులు డిమాండ్**

రాజేంద్రనగర్ ప్రతినిధి, నవంబర్ 22,



కందగట్ల సిద్ధి రెడ్డి నన్ను బెదిరిస్తూ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని శంషాబాద్ వాసి కుందేళ్ళ సిద్ధులు అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ పురపాలక పరిధిలో శనివారం కుందేళ్ళ సిద్ధులు మాట్లాడుతూ శంషాబాద్ బస్టాండ్ వద్ద ఉన్న బీఎండబ్ల్యూ వైన్ షాప్ స్థలాన్ని తనకే అమ్మాలని గత కొన్ని రోజులుగా కందగట్ల సిద్దు రెడ్డి ఇబ్బందులకు గురి చేస్తు బెదిరిస్తున్నారని సిద్ధులు అన్నారు. అందులో భాగంగానే ఏబీవీపీ విద్యార్థులను రెచ్చగొట్టి ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నారని అన్నారు.కందకట్ల సిద్ది రెడ్డి నుంచి నాకు ఆపద పొంచి ఉన్నందున పోలీసులు రక్షణ కల్పించాలని కోరుతున్నాను అన్నారు.

## నేడు శంషాబాద్ లో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం

రాజేంద్రనగర్ ప్రతినిధి, నవంబర్ 23 తెలంగాణ పత్రిక.



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నేడు శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఎంపీడీవో కార్యాలయంలో జరగనుంది. ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ శాసనసభ సభ్యుడు ప్రకాష్ గౌడ్,మండల మాజీ జడ్పిటిసి వైస్ ఎంపీపీ, అధికారులు పాల్గొని ఇందిరమ్మ చీరల పంపిణీ చేయనున్నారు.

## మల్లారం గ్రామంలో చీరల పంపిణీ కార్యక్రమం



వేములవాడ రూరల్, నవంబర్,23, తెలంగాణ పత్రిక.

ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం లో భాగంగా వేములవాడ రూరల్ మండలం మల్లారం గ్రామంలో చీరాల పంపిన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు. రూరల్ మండల్ ప్రెసిడెంట్ వాకులభరణం శ్రీనివాస్ , మాజీ ఎంపిటిసి, వీరారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు రాధాకృష్ణ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, బుర్ల అనిల్ గ్రామ మహిళలు పాల్గొన్నారు. ఎక్స్ ఉప సర్పంచ్ కొంపల్లి శ్రీకాంత్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దళారుల చేతిలో ఇందిరమ్మ ఇసుక

**-ముందుకు సాగని ఇందిరమ్మ ఇండ్ల పనులు**
**-ట్రాక్టర్ యజమానులకు కాసుల వర్షం**
**-పర్యవేక్షించని అధికారులు**



గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 23

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల పనులు కొనసాగుతున్నాయి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇల్లు కట్టుకొని తన సొంత ఇంటి కలను సహకారం చేసుకుందామనీ ఎంతో ఆశతో పనులు మొదలు పెడితే దేవుడి వరం ఇచ్చిన పూజారి కనికరించలేదు అన్నట్లు కొంతమంది ట్రాక్టర్ యజమానులు ఇష్టానుసారం ఇసుక పర్మిషన్ ఉన్న తమకు పోయకుండా అధిక డబ్బులు ఇచ్చేవారికి ఇసుకను అమ్ముకుంటూ ట్రాక్టర్ యజమానులు సొమ్ము చేసుకుంటున్నారంటూ లబ్ధిదారులు వాపోతున్నారు పర్యవేక్షించాల్సిన అధికారులే పట్టించుకోకుండా ట్రాక్టర్ యజమనులతో కుమ్మక్కై అధికధరాలకు అమ్మేవారిని ప్రోత్సహిస్తు ఇందిరమ్మ ఇళ్లకు రావాల్సిన ఇసుకను పక్కదారి పట్టిస్తున్నారంటూ లబ్ధిదారులు వాపోతున్నారు గ్రామంలో కొన్ని ట్రాక్టర్ల కు మాత్రమే ఇసుకను తరలించే అవకాశం కొందరికి ఇవ్వడంపై పలు అనుమానాలకు తావిస్తున్నాయంటూ తోటి ట్రాక్టర్ యజమానులు అధికారులపై పెదవిరుస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి లబ్ధిదారులకు ఇసుక అందేలా చూసి ట్రాక్టర్ యూనియన్ లో ఉన్న అందరికీ ఇసుకను తరలించేందుకు అనుమతి ఇవ్వాలని కోరుచున్నారు

## మానేరు చెక్ డ్యామ్ నాసిరకం కాంట్రాక్టు పనులతో కూలిందా..?

**-ఇసుక మాఫియా కుట్ర చేసిందా....?**
**విచారణ జరిపి నిగ్గు తేల్చాలి....?**
**-శంభునపల్లి చెక్ డాం కూల్చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.**
**-ఇసుక మాఫియా అరాచకాలపై సమగ్ర విచారణ చేపట్టాలి..**
**- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...**

హుజురాబాద్ నవంబర్ 23 (తెలంగాణ పత్రిక)





జమ్మికుంట మండలంలోని గుంపుల- శంభునపల్లి వాగుపై నిర్మించిన మానేరు చెక్ డ్యామ్ కాంట్రాక్టర్ నాసిరకం పనుల వల్ల కూలిందా..? ఇసుక మాఫియా తమ వ్యాపారానికి అడ్డుగా చెక్ డ్యాం ఉందని కూల్చి వేసిందా ..? అనే విషయంపై నిజా లను నిగ్గు తేల్చాలని , ఈ ఘటనకు బాధ్యులైన వారిపై చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకొని , అట్టి వారిపై పిడి యాక్ట్ పెట్టాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. -శంభునపల్లి - గుంపుల చెక్ డ్యామ్ ను గుర్తుతెలియని దుండగులు కూల్చిన నేపథ్యంలో గంగాడి కృష్ణారెడ్డి ఆదివారం రోజున స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి చెక్ డ్యాం ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శంభునపల్లి - గుంపుల వాగుపై నిర్మించిన చెక్ డ్యాం ప్రారంభానికి ముందే కూల్చివేయడంతో ఆయకట్టు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. అసలు చెక్ డ్యాం కాంట్రాక్టర్ నాసిరకం పనుల వల్ల కూలిందా , లేకపోతే సంఘవిద్రోహులు కూల్చి వేశారా అనే విషయంపై సమగ్ర విచారణ , దర్యాప్తు చేపట్టాలన్నారు. కాంట్రాక్టర్ తప్పిదం వల్ల చెక్ డ్యామ్ కూలితే ఆ కాంట్రాక్టర్ను బ్లాక్ లిస్టులో పెట్టి , ఆయనపై పీడీ యాక్ట్ కింద కేసు డిమాండ్ చేశారు. ప్రధానంగా ఇసుక కోసం చెక్ డ్యాం బ్లాస్ట్ చేశారని ఆరోపణలు వినిపిస్తున్నందున ఇక్కడి ప్రాంతంలోని ఇసుక మాఫియా అరాచకాలపై సమగ్ర విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. చెక్ డ్యాం కూల్చివేతతో ఇక్కడి ప్రాంతంలోని అనేక గ్రామాల వ్యవసాయం , పంటల భవిష్యత్తు ప్రమాదంలో పడిందన్నారు. చెక్ డ్యాం కూల్చివేతతో ఆయా ప్రాంతాలలో వేల ఎకరాలకు అవసరమైన సాగునీటిసరఫరా నిలిచిపోయిందని తెలిపారు. కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించిన మానేరు చెక్ డ్యాం ను కూల్చాల్సిన అవసరం ఎవరికుంది..? కూల్చాలనే ఆలోచన ఎందుకు వచ్చింది..? ఎవరికి ఈ ధైర్యం ఉంది ..? అనే అంశాలపై లోతుగా విచారణ జరపాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ఘటనపై నీటిపారుదల శాఖ, రెవెన్యూ, పోలీసు అధికారులు తక్షణం రంగంలోకి దిగి సమగ్ర దర్యాప్తు, విచారణ జరిపి దుండగులపై కఠిన చర్యలు చేపట్టి చెక్ డ్యామ్ ను పునర్నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు.ఆయన వెంట బిజెపి బిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, మండల అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు, కొలకాని కొలకాని రాజు ,బత్తిని నరేష్, తూర్పాటి రాజు, రాముడి ఆదిరెడ్డి, రావుల సంపత్, మేడిపల్లి సంపత్, సమ్మిండ్ల విజేందర్, బచ్చు శివకుమార్, కొండల్ రెడ్డి, పొన్నగంటి రవికుమార్, రమణాకర్ రెడ్డి, సమ్మయ్య, హరీష్, సత్తయ్య, తిరుపతి, శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, శ్రీకాంత్, విజయ్, ప్రభాకర్, పూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపూర్ గ్రామంలో ఇందిరమ్మ చీరలు పంపిణి

మెదక్ జిల్లా చేగుంట మండల్ తెలంగాణ పత్రిక



చేగుంట మండల్ ఇబ్రహీ0పూర్ గ్రామంలో మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలను అందజేసిన.చేగుంట మండల్. కిసాన్ సెల్ అధ్యక్షులు. చౌదరి. శ్రీనివాస్ సందర్భంగా వారు మాట్లాడుతూ 11 సంవత్సరాలు దేశ ప్రధానిగా పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, భూములు పంచడంతోపాటు అనేక సంస్కరణలు చేపట్టిన ఉక్కు మహిళ, మాజీ ప్రధాని, భారతరత్న శ్రీమతి ఇందిరా గాంధీ పేరుపైన తెలంగాణలోని ప్రతి మహిళకు ఇందిరా మహిళా శక్తి చీరలను తెలంగాణ ప్రజా ప్రభుత్వం అందజేస్తుంది అని తెలిపారు. తెలంగాణ ఆడపడుచులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు సారే కానుక అందజేసినందుకు వారికి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిసి రామస్వామి. సిఏలు. ప్రభాకర్,నవీన్. ధనలక్ష్మి పంచాయతీ సెక్రెటరీ. చంద్రశేఖర్. పోచయ్య. శ్రీశైలం. యాదయ్య. ప్రభాకర్. యాదయ్య.పెద్ద ఎత్తున మహిళా సోదరీమణులు పాల్గొన్నారు.

## సత్యసాయిబాబా శతజయంతి సందర్బంగా ప్రత్యేక ప్రార్థనలు చేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 23 తెలంగాణ పత్రిక



సంగారెడ్డి జిల్లా పటాన్చేరు నియోజకవర్గం, పటాన్చేరు డివిజన్ పరిధిలోని శాంతినగర్ కాలనీలో గల సత్యసాయిబాబా దేవాలయాన్ని పటాన్చేరు శాసన సభ్యుడు గూడెం మహిపాల్ రెడ్డి దర్శించుకున్నారు. సత్యసాయి బాబా శతజయంతి వేడుకలను పురస్కరించుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, “మనుషుల్లో దేవుడిని చూసిన మహోన్నత వ్యక్తి సత్యసాయి బాబా. ప్రభుత్వాలు చేయలేని ఎన్నో సేవా కార్యక్రమాలు ప్రజల కోసం చేసిన మహానుభావుడు” అని కొనియాడారు. కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జనగామ డిసిసిగా ధన్వంతి నియామకమైనందుకు పెద్ది వర్గీయుల సంబురాలు

దేవరుప్పుల, నవంబర్ 23 తెలంగాణ పత్రిక):



దేవరుప్పుల మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కృష్ణమూర్తి వర్గీయులు ఆదివారం జరుపుకున్నారు. జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ జెడ్పి చైర్మెన్, టిపిసిసి ఉపాధ్యక్షురాలు లకావత్ ధన్వంతిని ఏఐసిసి నియమించినందుకు దేవరుప్పుల మండలకేంద్రంలోని జనగామ-సూర్యాపేట రహదారి లోని చౌరస్తా వద్ద పెద్ది కృష్ణమూర్తి గౌడ్ వర్గీయులు టపాసులు పేల్చి మిఠాయిలు పంచుకొని సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ యూత్ ఉపాధ్యక్షుడు ఉప్పుల సాయి ప్రకాష్, మండల యూత్ ఉపాధ్యక్షుడు ఉప్పుల అనిల్, మండల నాయకులు చిలుకూరి నర్సయ్య, తోటకూరి రమేష్, గోడిశాల శ్రీను, మాసంపెల్లి మహేందర్, తోటకూరి మహేష్, చిలుకూరి ఉమేష్, ఆకుల సంతోష్, పెద్ది రంజిత్, పెద్ది వినయ్, గోలి మోహన్ రెడ్డి, కారుపోతుల నరేష్, కారుపోతుల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి భక్తులు సహకరించాలి

**- శ్రీ లలితా మహా త్రిపుర సుందరి దేవి ఆలయఅర్చకులు**

కామారెడ్డి, నవంబర్ 23,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి కేంద్రంలో గలఎన్జీవోస్ కాలనీలో, శ్రీవారహీ రాజశ్యామలా - సమేత-శ్రీలలితా మహాత్రిపుం˘సుందరీదేవి- ఆలయ, అభివృద్ధి పనులకు భక్తులు సహకరించాలని ఆలయ అర్చకులు వినోద్ శర్మ, ఉమేశ్-శర్మ, రామశర్మ కోరారు. ఆదివారం ఆలయ పనులలో 'భాగంగా, అమ్మవారి దేవాలయము ముందు స్లాబు పనుల ప్రారంభమునకు అర్చకులు వినోద్ శర్మ, ఉమేశ్-శర్మ, రామశర్మ, ప్రవీణ్-శర్మ, దేవాలయకమిటీ అధ్యక్షులు సిద్ధిరెడ్డి, కార్యదర్శి దామోదర్, కోశాధికారి శ్రీనివాస్, -భక్తులు,దాతలు, అతిథులుగా ప్రముఖ వేదపండితులు బ్రహ్మశ్రీ గంగవరం ఆంజనేయ శర్మ ఆచార్యత్వంలో పూజా కార్యక్రమము నిర్వహించారు. వారాహి -రాజ్యశ్యామల లలితా త్రిపుర సుందరి క్షేత్ర అభివృద్ధి పనులలో భక్తులు తమ వంతు సేవచేసుకో గోరేవారు అర్చకులను, కమిటీ నీ ప్రదించాలని అర్చకులు తులను ఈ సందర్భంగా కోరారు.

## ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు పెద్దపీట

**-ఇందిరమ్మ చీరల పంపిణీ**
**-జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగరాజ్ గౌడ్**

కామారెడ్డి,,నవంబర్23 ,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా బీబీపేట్ మండలంలోని మాందాపూర్ గ్రామంలో ఆదివారం ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా డ్వాక్రా మహిళా సంఘ సభ్యులకు ముఖ్యమంత్రి రేవంతన్న కానుకగా గ్రామ మహిళా సంఘం ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, ఐకేపీ సిబ్బంది ఇందిరమ్మ చీరలు మహిళలకు పంపిణీ చేశారు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యకమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో కోటి మంది మహిళలకు చీరలు అందించడం మహిళల సాధికారతే లక్ష్యంగా, వారిని కోటీశ్వరులను చేయడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆశయమని అదే దిశగా ప్రజాపాలన కొనసాగుతుందని ఆయన అన్నారు.18 సం నిండిన ప్రతి ఆడపడుచుకు చీర అందనుందన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత బస్ సర్వీస్, రేషన్ కార్డులు, ఉచిత రేషన్ సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు,మహిళా క్యాంటీన్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, సోలార్ ప్లాంట్ల ఏర్పాటు వంటి అనేక సంక్షేమ పథకాల్ని ప్రారంభించి మహిళల ఆర్థికంగా ఎదగడానికి వారి అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం తోడ్పాటునందిస్తుందన్నారు. చీరల నాణ్యత విషయంలో రాజీ పడకుండా మహిళ మంత్రులు సీతక్క, సురేఖలు తయారీ పరిశీలించారన్నారు ఓకె రంగుతో నాణ్యతతో కూడిన చేనేత చీరలు అందించడం పట్ల మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు కోటి మహిళలకు చేనేత చీరలు అందించే ఉద్దేశంతో పథకాన్ని ప్రవేశపెట్టి చేనేత కార్మికులకు అండగా ప్రజా ప్రభుత్వం ఉందనడానికి ఇదే నిదర్శనమన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,మంత్రివర్గానికి, ప్రభుత్వ సలహాదారు



మహమ్మద్ షబ్బీర్ అలీకి ,పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రేవతి, అధ్యక్షుడు రాకేష్ రెడ్డి,ఇందిరమ్మ కమిటీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, రోడ్డ రాజు,కాంగ్రెస్ నాయకులు రాజిరెడ్డి, శ్రీనివాస్, సుధాకర్ రెడ్డి,నర్సింలు, ఐకేపీ ప్రతినిధులు లత,సుజాత,మౌనిక,వెంకట్ రాజ్ గౌడ్,స్వామి, విజయ తదితరులు పాల్గొన్నారు.

# పూడూరు శివారులో వాహనాల ఢీ- ఎమ్మెల్యే కి తప్పినప్రమాదం

-ఏమ్మెల్యే మేడిపల్లి సత్యం కాన్వాయ్‌కి ప్రమాదం
-ఎదురుగా వస్తున్న కారును ఢీకొన్న కాన్వాయ్‌లోని కారు
-వరుసగా ఢీకొన్న 3 కార్లు, ఎమ్మెల్యేకి తప్పినప్రమాదం

కొడిమ్యాల నవంబర్ 23. తెలంగాణ పత్రిక.







కొడిమ్యాల మండలం పూడూరు గ్రామ శివారులో రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది.జిల్లా కాంగ్రెస్ కమిటీ కొత్త అధ్యక్షుడిగా నియమితులైన సందర్భంగా కొండగట్టు అంజన్న దర్శనానికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఈరోజు భారీ కాన్వాయ్‌తో పయనమయ్యారు. కాన్వాయ్ పూడూరు గ్రామ శివారుకు చేరుకున్న సమయంలో రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. వివరాల ప్రకారం, ఎమ్మెల్యే అనుచరుల వాహనాల్లో ఒకటి అకస్మాత్తుగా సైడ్ కటింగ్ చేయడంతో,జగిత్యాల–కరీంనగర్ ప్రధాన రహదారిపై ప్రయాణిస్తున్న మరో వాహనాన్ని ఢీకొట్టింది. ఇందులో ఎటువంటి ప్రాణనష్టం సంభవించకపోయినా, నాలుగు వాహనాలు దెబ్బతిన్నాయని తెలిపారు."ప్రమాదానికి కారణం మా వాహనం కాదు.అయినా మేమే నష్టపోయాం" అని బాధితులలో ఒకరు పేర్కొన్నారు.ప్రమాదం జరిగిన తర్వాత కూడా కాన్వాయ్ ఆగకుండా ముందుకు వెళ్లిపోయిందని స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. "మా వాహనం పాడైంది... కానీ ఒక్కరూ ఆగలేదు. మా తప్పేమిటి?" అంటూ ఒక బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రాణనష్టం జరగకపోవడం అదృష్టకరమైనప్పటికీ, ఇద్దరికీ స్వల్ప గాయాలయాన్ని తెలిపారు. ప్రజాప్రతినిధుల కాన్వాయ్‌ల వేగం, నిర్లక్ష్యం కారణంగా ఇటువంటి ఘటనలు తరచూ జరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రహదారి వెడల్పు లేకపోవడం ప్రమాదానికి కారణమైందని వారు పేర్కొంటూ, ప్రజల సమస్యలను పరిగణలోకి తీసుకుని బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ప్రజాప్రతినిధులను కోరుతున్నారు.

# భక్తి భావంతో పాటు సేవ భావాన్ని పెంపొందించిన మహనీయుడు సత్యసాయిబాబా

## చంద్రశేఖర్, అదనపు కలెక్టర్( స్థానిక సంస్థలు)

-సంగారెడ్డి లో ఘనంగా శ్రీ సత్యసాయిబాబా 100 వ జన్మదినోత్సవ వేడుకలు.

సంగారెడ్డి నవంబర్ 23 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి





భక్తి భవంతో పాటు సేవా భావాన్ని పెంపొందించిన మహనీయులు సత్యసాయిబాబా అని సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం , సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన శ్రీ . సత్యసాయి బాబా 100వ జన్మ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథి గా హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ... భగవాన్ సత్యసాయి బాబా తన భక్తులలో ఒకవైపు భక్తి భావాన్ని పెంపొందిస్తూ మరోవైపు అనేక రకాల సేవా కార్యక్రమాల ద్వారా సేవలందించి కనిపించే దైవంగా గుర్తింపు పొందరని తెలిపారు. సత్య సాయి బాబా విద్య, వైద్య పరంగా చిన్నపిల్లల నుండి వృద్ధుల వరకు అనేక రకాల సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వంతో సమానంగా తాగునీటి సమస్య పరిష్కారం కోసం సత్య సాయి ట్రస్టు ద్వారా ఎన్నో వందల గ్రామాలకు తాగునీటి వసతిని కల్పించిన ఘనత సత్యసాయి బాబాకు చెందుతుందన్నారు. సత్య సాయి బాబా చూపిన భక్తి సేవా మార్గాలలో మనం నడవడమే ఆయనకు ఘన నివాళులు అని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి ఖాసీం బేగ్, ఈడీఎస్సీ కార్పొరేషన్ అధికారి రామాచారి, సత్యసాయి సేవా సమితి నాయకులు,కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# అగ్రో ఎంప్లాయిస్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం

కోదాడ : నవంబర్ 23 (తెలంగాణ పత్రిక)



కోదాడ ఆగ్రో ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశాన్ని రెడ్ చిల్లి యందు నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు గా శ్రీనివాసుల నర్సిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా షేక్ పాషా మరియు ఇతర సభ్యులను ఎన్నిక చేయడం జరిగింది.ఈ సందర్భంగా అధ్యక్షుడు నర్సిరెడ్డి మాట్లాడుతూ అసోసియేషన్ యొక్క అభివృద్ధి కి కృషి చేస్తానని రాజకీయాలకతీతంగా సంస్థను ముందుకు తీసుకెళ్తారని తెలియజేశారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు యరమాది దుర్గాప్రసాద్ ఉపాధ్యక్షులు చింతకుంట రామకృష్ణారెడ్డి, నంద్యాల వెంకటరెడ్డి కోశాధికారి మెట్టెల సురేష్ మరియు గంగిరెడ్డి అశోక్ రెడ్డి, జంగం సైదిరెడ్డి, మల్లు బిక్షారెడ్డి,మధు, సైదులు సోమశేఖరరెడ్డి మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# రహదారులపై పశువుల సంచారాన్ని అరికట్టడం లో గ్రామ పంచాయితీ అధికారుల వైఫల్యం

వాంకిడి,నవంబర్ 23 (తెలంగాణ పత్రిక):-



వాంకిడి మండల కేంద్రంలోని జాతీయ రహదారి 363తో పాటు సర్వీస్ రోడ్డు మీద రోజూ పగలు–రాత్రి తేడా లేకుండా పశువులు సంచరిస్తున్నాయి. ఈ పరిస్థితిని గ్రామపంచాయతీ అధికారులు పట్టించుకోకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.రాత్రి వేళల్లో రోడ్డుపై తిరిగే పశువుల వల్ల వాహనదారులకు ప్రమాద భయం ఎక్కువగా ఉందని వారు చెబుతున్నారుఇప్పటికే పలుమార్లు పశువుల కారణంగా వాహనదారులు కిందపడిపోయి గాయపడిన సంఘటనలు చోటుచేసుకున్నాయి.అయితే ఇప్పటివరకు పంచాయతీ అధికారులు పశువుల యజమానులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ప్రజల్లో అసంతృప్తిని కలిగిస్తోంది.పశువులను బంజార దొడ్డిలో బంధించడం గాని, యజమానులకు జరిమాన విధించడం గాని చేయకపోవడంపై వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.రోడ్లపై స్వేచ్ఛగా తిరుగుతున్న పశువుల వల్ల ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతోందని వాహనదారులు మండిపడుతున్నారు.ఇకనైనా పంచాయతీ అధికారులు కఠిన చర్యలు తీసుకుని ప్రమాదాలను అరికట్టి,పశువుల యజమానులకు జరిమానాలతో పాటు తగిన శిక్షలు విధించాలని వారు డిమాండ్ చేశారు.

# శ్రీ సత్య సాయి 100.వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన మెదక్ జిల్లా ఎస్పీ







-శ్రీ సత్య సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో సూపర్
-స్పెషాలిటీ హాస్పిటల్ ద్వారా లక్షలాది
-మంది ప్రజలు ఉచిత చికిత్స పొందుతున్నారు
-శ్రీ సత్యసాయి వాటర్ ప్రాజెక్టు ద్వారా లక్షలాదిమంది ప్రజలు తాగునీరు అందించడం మహోన్నత సేవలో భాగం
-శ్రీ సత్య సాయి భక్తులు అన్ని మతాలకు చెందిన వారు ఉన్నారు
-మెదక్ జిల్లా ఎస్పీ డి వి శ్రీనివాస్ రావు

వెల్దుర్తిమండల ప్రతినిధి,నవంబర్,23 (తెలంగాణ పత్రిక):

ఈ రోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, శ్రీ సత్య సాయి 100వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, మాట్లాడుతూ శ్రీ సత్య సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ ద్వారా వేలాది మందికి ఉచిత చికిత్స అందించడం విశేషమని, ఆరోగ్యం, విద్య, సేవ రంగాల్లో ఆయన స్థాపించిన సంస్థలు దేశవ్యాప్తంగా లక్షలాది మందికి ఆశాకిరణాలుగా నిలుస్తున్నాయని అన్నారు.అదేవిధంగా, సత్య సాయి భక్తులు అన్ని మతాలకు చెందిన వారు ఉన్నారని, ఆయన బోధనలు మానవ విలువలు, సేవాభావం, సర్వజన హితం మీద ఆధారపడి ఉండటం వల్ల సమాజానికి సమానత్వం, శాంతి, సేవ అనే సందేశాన్ని అందిస్తున్నాయని పేర్కొన్నారు. అయన ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవలను పొందిన ప్రముఖ హీరో కూడా ఉన్నారని అన్నారు అనంతపూర్ జిల్లాలో దీర్ఘకాలంగా ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యలను పరిష్కరించడానికి సత్య సాయి వాటర్ ప్రాజెక్ట్ ద్వారా భారీ స్థాయిలో నీటి సరఫరా చేసి లక్షలాది మందికి ఉపశమనం కలిగించడం ఆయన మహోన్నత సేవలో భాగమని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్ మహేందర్, ఆర్ఐ లు రామకృష్ణ, శైలందర్, ఆర్ఎసై లు నరేష్, మహిపాల్, హరీష్, సిబ్బంది పాల్గొన్నారు.

# సాంకేతిక పరిజ్ఞానం విస్తరిస్తున్న కొద్దీ సైబర్ నేరాలు కూడా వేగంగా పెరుగుతున్నాయని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని

-గుర్తుతెలియని లింకులను లేదా యాప్లను డౌన్లోడ్ చేయవద్దని.
-బ్యాంక్ ఓ.టీ.పీ.లు, వ్యక్తిగత వివరాలు ఎవరికీ ఇవ్వొద్దని.
-నమ్మదగని ఆఫర్ల కు ఆకర్షణీయమైన ఉద్యోగ ప్రకటనలను నమ్మొద్దు.
-మెదక్ జిల్లా ఎస్పీడీవి శ్రీనివాసరావు

వెల్దుర్తిమండల ప్రతినిధి,నవంబర్,23 (తెలంగాణ పత్రిక):



జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, మాట్లాడుతూ, రోజురోజుకీ సాంకేతిక పరిజ్ఞానం విస్తరిస్తున్న కొద్దీ సైబర్ నేరాలు కూడా వేగంగా పెరుగుతున్నాయని తెలిపారు. చిన్న పొరపాట్లు కూడా పెద్ద ఆర్థిక నష్టాలకు దారితీసే అవకాశం ఉన్నందున ప్రజలు ఇంటర్నెట్, సోషల్ మీడియా, ఆన్లైన్ ట్రేడింగ్ మరియు బ్యాంకింగ్ సేవలను వినియోగించే సమయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎస్పీ ప్రజలు ఎక్కువగా మోసపోతున్న మూడు ప్రధాన రకాల సైబర్ నేరాలపై జాగ్రత్తలు సూచించారు. తక్కువ సమయంలో అధిక లాభాలు వస్తాయని నమ్మబలికి ప్రజల డబ్బును దోచుకునే నకిలీ ట్రేడింగ్ యాప్స్, వెబ్సైట్లు విస్తరిస్తున్నాయని తెలిపారు. ప్రముఖ కంపెనీ పేరుతో నకిలీ IPOలను చూపించి పెట్టుబడులు దోచుకునే మోసపూరిత పద్ధతులు పెరుగుతున్నాయని చెప్పారు. ఆన్లైన్‌లో పార్ట్‌టైమ్ ఉద్యోగాల పేరిట మొదట చిన్న మొత్తాన్ని పెట్టుబడిగా అడిగి, అధిక లాభాలు వస్తాయని నమ్మబలికి తరువాత భారీ మొత్తాలు వసూలు చేసే మోసాలు విస్తరిస్తున్నాయని వివరించారు. ఎస్పీ ప్రజలు ఇలాంటి మోసాల బారిన పడకుండా ఉండేందుకు కింది జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు:సైబర్ మోసం జరిగితే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలి లేదా www.cybercrime.gov.in లో ఫిర్యాదు చేయాలి.

# నూతన దంపతులను ఆశీర్వదించిన జిల్లా కలెక్టర్

కామారెడ్డి ,నవంబర్ 23,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లారెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షుడు రాజన్న కుమారుడి వివాహ వేడుకలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆదివారం ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరై వధూవరులను ఆశీర్వదిస్తూ, వారి దాంపత్య జీవితం ఆనందం, సౌభాగ్యం సంపదతో నిండి ఉండాలని ఆకాంక్షించారు.

# వివాహా వేడుకలలో పాల్గొన్న ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మన్ వై.నరోత్తం

జహీరాబాద్ ప్రతినిధి నవంబర్ 23(తెలంగాణ పత్రిక)



జహీరాబాద్ పట్టణంలోని శుభం కన్వెన్షన్ లో జరిగిన జహీరాబాద్ పట్టణం అశోక్ సజ్జన్ కుమార్తె వివాహానికి, మరియు పట్టణంలోని ఎన్.కన్వెన్షన్ లో జరిగిన జహీరాబాద్ పట్టణం యస్.వెంకట్ రెడ్డి కుమార్తె వివాహానికి,మరియు పట్టణంలోని యస్.వి.కన్వెన్షన్ లో జరిగిన మొగుడంపల్లి మండలం ధనాసిరి గ్రామం ప్రతాప్ కులకర్ణి కుమార్తె వివాహానికి,మరియు న్యాల్ కల్ మండలం ముంగి చౌరస్తా యస్.ఆర్.కె.గార్డెన్ లో జరిగిన ఝరాసంఘం మండలం కప్పాడ్ గ్రామం ఆర్.బస్వరాజ్ కుమార్తె వివాహానికి,మరియు రాయికోడ్ మండలం నల్లంపల్లి చౌరస్తా వద్ద జరిగిన ఝరాసంఘం మండలం కొల్లూరు గ్రామం శ్రీకాంత్ పాటిల్,ఉమాకాంత్ పాటిల్ నూతన కాంప్లెక్స్ భవన పూజా కార్యక్రమంలో ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మన్ వై.నరోత్తం పాల్గొని నూతన వదువరు లను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో కె.సుభాష్ రెడ్డి,శికారి గోపాల్,సిద్దన్న పాటిల్,చెంగల్ జైపాల్,యం రాజు సాయన్న ప్రేమ్ కుమార్ కుత్బొద్దిన్ దిలీప్ దన్ను పవన్ రాథోడ్ రమేష్ నరేష్ పవన్ మేఘనాథ్ తదితరులు పాల్గొన్నారు

# మద్యం దుకాణాలను బస్ స్టాప్ లో నుండి వెంటనే తొలగించాలి

- విద్యార్థులతో కలిసి ధర్నలో పాల్గొన్న కంద కట్ల సిద్దు రెడ్డి.

రాజేంద్రనగర్ ప్రతినిధి నవంబర్ 23 తెలంగాణ పత్రిక.



శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో షాద్నగర్ వైపు వెళ్లే బస్ స్టాప్ వద్ద ఉన్న బీఎండబ్ల్యూ వైన్స్ ను వెంటనే తొలగించాలని సామాజికవేత్త కంద కట్ల సిద్దు రెడ్డి అన్నారు.విద్యార్థులు మహిళలు బస్సు ఎక్కే దగ్గర వైన్ షాపులు కొనసాగించడంపై తీవ్రంగా మండిపడ్డారు. విద్యార్థులతో కలిసి సిద్దు రెడ్డి ధర్నా నిర్వహించారు. బస్ స్టాప్ లో వైన్ షాప్ ను తొలగించాలని అధికారులను కోరగా వారు ఒకే చెప్పినప్పటికీ స్థానిక వాసి మాత్రం మద్యం షాపు అక్కడే కొనసాగించాలంటూ మొండికేయడం పట్ల ఆయన తీవ్రంగా మండిపడ్డారు. కొన్ని సంవత్సరాల క్రితం జరిగిన దిశ ఘటనను గుర్తు చేశారు. విద్యార్థులకు మహిళలకు ఇబ్బంది కలగకుండా అధికారులు వెంటనే స్పందించి బస్ స్టాప్ లో ఉన్న మద్యం దుకాణాలను తరలించాలని డిమాండ్ చేశారు. శనివారం నాడు జాతీయ రహదారిపై విద్యార్థులతో కలిసి ధర్నాను నిర్వహించారు. బస్ స్టాప్ నుంచి వైన్సు తరలించే వరకు పోరాటం చేస్తానని ఈ సందర్భంగా సిద్దు రెడ్డి అన్నారు.

## జిల్లా అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపిన ఎగదండి మహేష్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 23



రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగానూతనంగా నియమింపబడినసంగీతం శ్రీనివాసును గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ పట్టణ యువజన అధ్యక్షులు ఎగదండి మహేష్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం తోపాటు తన ఫోటో మెమెంటోను అందించి శుభాకాంక్షలు తెలిపారు

## నూతన రామాలయంకు అపురూప ఘట్టం!

## పూడూరు గ్రామంలో కన్నుల పండుగగా గడప పూజ

- ఆలయానికి గడప అందించిన దాత కదారి రఘుపతి రెడ్డి





కొడిమ్యాల నవంబర్ 23. తెలంగాణ పత్రిక.

జగిత్యాల జిల్లా,కొడిమ్యాల మండలం,పూడూర్ గ్రామ శివారులో నూతనంగా కొలువుదీరనున్న శ్రీరాముని ఆలయ నిర్మాణం దిశగా మరో ముందడుగు పడింది.ఆదివారం అత్యంత వైభవంగా, భక్తి శ్రద్ధలతో గడప పూజ కార్యక్రమం నిర్వహించబడింది. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య, విశిష్ట పూజలతో ఈ గడప పూజ మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. శ్రీరామచంద్రుని సాక్షిగా జరిగిన ఈ పవిత్ర ఘట్టంలో ఆ చుట్టుపక్కల ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, భక్తి పారవశ్యాన్ని చాటారు.రామాలయానికి గడప అందించిన దాత కదారి రఘుపతి రెడ్డికి రాముని ఆశీస్సులు ఉండాలని.ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు ?ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలు ఉత్సాహంగా పాల్గొన్నారు. కమిటీ సభ్యులు వడ్లకొండ నర్సయ్య, కదారి మల్లేష్, కాశాని లచ్చన్న.పాల్గొన్న ప్రముఖులు: అన్వేష్ రెడ్డి, రవి, ప్రభాకర్ రెడ్డి, పైడిపల్లి సతీష్ రావు, అబ్బిడి శ్రీనివాస్ రెడ్డి, బండ లింగ రెడ్డి, కుంట శ్రీనివాస్, బండ మనోహర్ రెడ్డి, యూసుఫ్, వి. గణేష్ తదితరులు. రామనామ స్మరణతో పూడూర్ గ్రామ శివారు ఆధ్యాత్మిక శోభతో వెలిగిపోయింది. నూతనంగా నిర్మించబడుతున్న ఈ రామాలయం త్వరలోనే భక్తులందరికీ దివ్య దర్శనాన్ని అందించాలని స్థానికులు ఆకాంక్షిస్తున్నారు.

## ఫేక్ కరెన్సీ ముఠా ముగ్గురు సభ్యుల అరెస్ట్

-జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

కామారెడ్డి, నవంబర్ 23, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



అంతర్రాష్ట్ర నకిలీ నోట్ల ముఠా సభ్యుల్లో మరో ముగ్గురు సభ్యులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర వెల్లడించారు. నకిలీ నోట్ల ముఠా సభ్యుల్లో మరి కొంతమంది తప్పించుకొని తిరుగుతుండగా ఛత్తీస్ గఢ్‌లో మరో ముగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు చెప్పారు. వీరి వద్ద నుంచి 1,70,500 ఫేక్ కరెన్సీని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అంతర్రాష్ట్ర ఫేక్ కరెన్సీ నోట్ల తయారీ ముఠా పై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఈ కేసులో పోలీసులు గతంలో ఢిల్లీ, రాజస్థాన్, యూపీ, మహారాష్ట్ర రాష్ట్రాల్లో గాలింపు చేపట్టి 8 మంది నిందితులను ఇప్పటికే అరెస్టు చేసి జైలుకు తరలించారు. ఇందులో ప్రధాన నిందితుడు అయిన కరెన్సీ కాట్నీపై ఇటీవల పీడీ యాక్ట్ కూడా ప్రయోగించారు. తాజాగా ఈ ముఠాలోని మరో ముగ్గురిని పోలీసులు అరెస్ట్ చేశారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులు, జీతాలు విడుదల చేయాలి

వాంకిడి, నవంబర్ 23 (తెలంగాణ పత్రిక):-



వాంకిడి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాలల్లో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు గత కొన్ని నెలలుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కార్మికులకు ఏడు నెలలుగా సరుకుల, గుడ్ల బిల్లులు చెల్లించకపోవడంతో పాటు మూడు నెలలుగా జీతాలు కూడా విడుదల కాలేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బిల్లులు, జీతాలు రాకపోవడంతో వారు ఇతరుల నుంచి అప్పు చేసి సరుకులు కొనుగోలు చేసి వంటవండాల్సి వస్తుందని తెలియజేశారు. ఈ అప్పులు రోజురోజుకు పెరిగి తమ జీవితం భారంగా మారిందని విచారిస్తున్నారు. సరుకు సరఫరాదారులు కూడా బకాయిల విషయంలో ఒత్తిడి పెంచుతున్న నేపథ్యంలో తమపై మానసిక భారం అధికమైందని వారు పేర్కొన్నారు. ఇంట్లో పరిస్థితి కూడా భారమైందని పిల్లల పాఠశాల ఫీజులు, జబ్బులు వస్తే హాస్పిటల్ కు తీసుకోలేని పరిస్థితి ఏర్పడిందని,ఈ పరిస్థితుల్లో సంబంధిత అధికారులు తమ సమస్యలను అర్థం చేసుకొని పెండింగ్‌లో ఉన్న బిల్లులు, జీతాలను వెంటనే విడుదల చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. తమలాంటి కార్మికుల కుటుంబాలు ఇబ్బందుల్లో ఉండకుండా చర్యలు తీసుకోవాలని అధికారులు వెంటనే స్పందించాలని కార్మికులు కోరుతున్నారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికలలో 100% గిరిజనులు ఉన్న పంచాయితీలను గిరిజనులకు కేటాయించడాన్ని స్వాగతిస్తున్నాం

జాదవ్ రమేష్ నాయక్.

డోర్నకల్ నవంబర్ 24(తెలంగాణ పత్రిక)

మా తండాలలో మా రాజ్యం నినాదాన్ని తుంగలో తొక్కుతున్న పార్టీలు జాదవ్ రమేష్ నాయక్,ఈరోజు డోర్నకల్ నియోజకవర్గ స్థాయి లంబాడీల ఐక్య వేదిక సమావేశం నియోజకవర్గ ఇన్చార్జి బానోత్ ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య సమన్వయకర్త యాదవ్ రమేష్ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని భవిష్యత్ కార్యాచరణ గురించి చర్చించడం జరిగింది .ఈ సందర్భంగా ఈ నెలలో మళ్లీ దశ తెలంగాణ తొలి అమరుడు భూక్య ప్రవీణ్ నాయక్ అలియాస్ భూక్య మంగ్యా నాయక్ 16 వ వర్ధంతిని కార్యక్రమాన్ని మరిపెడ లో నిర్వహించాలని తీర్మానించడం జరిగింది.లంబాడీల ఐక్య వేదిక స్థానిక సంస్థలపై అలుపెరుగని పోరాటాన్ని చేస్తూ మా తండాలలో మా రాజ్యం పేరిట తెచ్చుకున్న తండా పంచాయతీలలో కేవలం గిరిజన లంబాడీలకే రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తా ఉంది అనే విషయం మనందరికీ తెలిసినదే, ఈరోజు వెలువడిన స్థానిక సంస్థల రిజర్వేషన్లలో 50 శాతం కంటే ఎక్కువ లంబాడీలు ఉన్న తండా పంచాయతీలను లంబాడీలకే కేటాయించాలని ఎక్కి వేదిక డిమాండ్ చేస్తుంది.అలాగే ఈ యొక్క స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీల జనాభాను 2024 ప్రాతిపదికన తీసుకుంటే కేవలం ఎస్సీల జనాభా ఎస్టీల జనాభా 2011 ప్రకారం తీసుకుని మాకు రావాల్సిన వాటాను మాకు ఇవ్వకుండా అడ్డుపడుతున్నారని మేము భావిస్తా ఉన్నాము ఇలా చేయడం వల్ల మరల చట్టపరమైన అవరోధాలు వచ్చే అవకాశం ఉంది కావున ఎస్సీలకు ఎస్టీలకు ఎలాగైతే బీసీలకు 2024 జనాభా లెక్కల ద్వారా రిజర్వేషన్లు కేటాయిస్తున్నారు ఆ విధంగా ఎస్సీలకు ఎస్టీలకు



2024 జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్లు కేటాయించాలని లంబాడీల ఐక్యవేదిక కోరుతా ఉంది అని లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయకర్త తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డోర్నకల్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి బానోత్ ప్రవీణ్ నాయక్ , మండల సమన్వయకర్త గూగుల్లో దేవేందర్ నాయక్, మండల ఇన్చార్జి దేవేందర్ నాయక్, అలాగే జిల్లా విద్యార్థి విభాగ సమన్వయకర్త గూగులోత్ బాసు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## మాధన్నపేట చెరువులో చేపపిల్లల విడుదల చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద

వరంగల్ జిల్లా/నర్సంపేట నవంబర్ 23 తెలంగాణ పత్రిక

నర్సంపేట నియోజకవర్గ కేంద్రంలోని మాధన్నపేట చెరువులో చేప పిల్లలను ఆదివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద తో కలిసి శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి విడుదల చేశారు. మొత్తం 6 లక్షల 81 వేల చేప పిల్లలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని పెద్ద చెరువైన మాధన్నపేట మత్స్య సహకార సంఘంలోని ప్రతీ సభ్యుడు చేపల పెంపకం లో నైపుణ్యం పెంపొందించుకొని ప్రైవేట్ వ్యక్తులకు చేపల ఉత్పత్తిని అప్పగించకుండా వారే నిర్వహించాలని కోరారు. మొత్తం 11 లక్షల 50 వేల విలువైన చేప పిల్లలు విడుదల చేసినట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ఆర్థికాభివృద్ధిలో మత్స్యోత్పత్తి చాలా కీలక పాత్ర పోషిస్తుందని, ఈరోజు చేప పిల్లలను చెరువులో



వదిలించడం ద్వారా స్థానిక మత్స్యకారుల ఆదాయం పెరగడమే కాకుండా, ప్రజలకు పోషకాహార భద్రతను కూడా మెరుగుపరచడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ప్రభుత్వం చేపల పెంపకానికి అవసరమైన అన్ని రకాల సహాయాలు, ప్రోత్సాహకాలు అందిస్తోందని తెలిపారు.రైతులు, యువకులు, మహిళా సంఘాలు ఈ కార్యక్రమాలను



సద్వినియోగం చేసుకుని, ఆదాయాన్ని పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ రాంరెడ్డి , మత్స్యశాఖ జిల్లా అధికారి శ్రీపతి ,మార్కెట్ చైర్మెన్ పాలాయి శ్రీనివాస్, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళల అభివృద్ధి, సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి






-రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

భీమదేవరపల్లి మండల ప్రతినిధి బుగ్గ సుదీర్ కుమార్

నవంబర్ 23(తెలంగాణ పత్రిక)

భీమదేవరపల్లి మండలం ములుకనూరు లో మహిళా సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ రాష్ట్రంలోని మహిళల అభివృద్ధి, సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరులోని రైతు వేదిక లో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పక్షాన 18 సంవత్సరాల పైన ఉన్న మహిళలందరికీ సారే చీరలను అందిస్తుందన్నారు. సిరిసిల్ల లో నాణ్యమైన చీరలను రాష్ట్ర ప్రభుత్వం తయారు చేయించిందన్నారు. మహిళలకు ఐక్యత కి చిహ్నంగా ఈ చీరలు ఉపయోగపడనుందన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం మహిళలకు అనేక పథకాలు అమలు చేస్తుందని పేర్కొన్నారు. మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో పెట్రోల్ బంకులు, సోలార్ పవర్ ప్లాంట్, ఆర్టీసీ బస్సులకు యజమానులవుతున్నారని తెలిపారు. మహిళలకు ఆర్థికంగా నిలదొక్కుంటారనే సంకల్పం తో ప్రభుత్వం ఈ కార్యక్రమాలు ప్రభుత్వం చేస్తుందన్నారు. మహిళలకు వడ్డీలేని రుణాలు ప్రభుత్వం అందిస్తుందని పేర్కొన్నారు. ఇటీవల ఎల్కతుర్తి లో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశామని, భీమదేవరపల్లి లో కూడా త్వరలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఎంఎన్జే కాన్సర్ హాస్పిటల్ నుండి మండలంలో కాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ లు,కరీంనగర్ లయన్స్ క్లబ్ నుండి కంటి పరీక్షలు నిర్వహిస్తామన్నారు. మహిళలు, వారి కుటుంబాలు ఆరోగ్యంగా ఉండాలననే స్టీల్ బ్యాంక్ పంపిణీ చేశామని చెప్పారు. ప్రభుత్వం ఇంటింటికి చేసిన సర్వే లో ఉన్నత స్థాయిలో ఉన్న కుటుంబాలు ఆ స్థాయికి చేరుకోవడానికి గల కారణాలు చూస్తే ఆ ఇంట్లో ఉన్నత చదువులు చదివిన వారు ఉంటేనే ఆ ఇల్లు అభివృద్ధి చెందిందనే విషయం తేలిందన్నారు. మీరు తిన్నా తినకున్న మీ పిల్లలను మంచిగా చదివించాలని కోరారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం తరుపున అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. భీమదేవరపల్లి , ఎల్కతుర్తి సెరీ కల్చర్ హబ్ గా ఉండేది దానిని పట్టు కోల్పోకుండా మరింత అభివృధి చేసేలా కృషి చేస్తామన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, అప్పుడే ఆ ఇల్లు అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఇందిరమ్మ ఉక్కు మహిళ అని, ఆమె కుటుంబాన్నే కాదు దేశాన్ని ఐక్యంగా నడిపిందని పేర్కొన్నారు. ఇందిరమ్మ స్ఫూర్తితో మనమంతా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. భీమదేవరపల్లి , ఎల్కతుర్తి మధ్య సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, పత్తి విక్రయించేందుకు వరంగల్ ఎనుమాముల మార్కెట్ కు వెళ్లకుండా ఇక్కడే కొనుగోలు కేంద్రాన్ని రైతులకు అందుబాటులోకి తెచ్చామన్నారు. మహిళా సంఘాలు ఇంటింటికి వెళ్ళి బొట్టు పెట్టి సారే అందించాలని సూచించారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఆరోగ్యంగా ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ

మహిళల ఆర్థిక ప్రగతికి రాష్ట్ర ప్రభుత్వం వివిధ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. జిల్లాలో సెరికల్చర్ యూనిట్లను మహిళా సమాఖ్యల ద్వారా ప్రారంభిస్తున్నామని పేర్కొన్నారు. మహిళా సమాఖ్యలు వరి ధాన్యం కొనుగోలు మాత్రమే చేసేవారని, కానీ ఇప్పుడు మహిళలకు ప్రత్యేక గుర్తింపు రావాలని ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత నాణ్యతతో చీరలను తయారు చేయించి అందిస్తుందన్నారు. 18 ఏళ్ల పైబడిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. మహిళలు భిన్న రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. జిల్లాలో మహిళల కోసం వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మహిళ సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరలను రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ మేన శ్రీను, స్థానిక తహసిల్దార్ రాజేష్, ఎంపీడీవో వీరేశం, ఎల్కతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ సంతాజీ , వైస్ చైర్మన్ స్రవంతి, పలువురు అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ప్రగతితోనే తెలంగాణ ప్రగతి

-మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలు, కళ్యాణ లక్ష్మీ చెక్కులు అందించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ,జిల్లా కలెక్టర్ సత్యశారద

వరంగల్ జిల్లా/నర్సంపేట నవంబర్ 23 తెలంగాణ పత్రిక

ఆదివారం నర్సంపేట నియోజకవర్గం కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదతో కలిసి ఇందిరా మహిళా శక్తి చీరలు, కళ్యాణ లక్ష్మీ చెక్కులు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకొని మహిళలు తమకు అనుభవం, నైపుణ్యం ఉన్న రంగాలను ఎంచుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం అనేక పథకాలను రూపొందించి అమలు చేస్తున్నామని అన్నారు. అదే విధంగా నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన 317 మంది లబ్ధిదారులకు 3 కోట్ల 17 లక్షల విలువైన కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులు అందించారు.కలెక్టర్ డాక్టర్ సత్య శారదా మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన “కోటి



మహిళలు %-% కోటీశ్వరులు” లక్ష్యానికి ప్రతి మహిళా సంఘం భాగస్వామిగా మారాలని అన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు గ్రామీణాభివృద్ధికి ఎంతో దోహదం చేస్తున్నాయని పేర్కొన్నారు. నర్సంపేట మండలంలో ఇప్పటికే పలు మహిళా సంఘాలు విశేష ఆర్థికాభివృద్ధి సాధించి విజయవంతమైన ఆదర్శంగా నిలిచాయి అని తెలిపారు. కొత్త ఆలోచనలు, వినూత్న వ్యాపార నమూనాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, అలాంటి ప్రతీ మంచి ప్రయత్నానికి తగిన సహాయాన్ని అందించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉంటుందని అన్నారు.



అలాగే, సాలిడ్ వెస్ట్ మేనేజ్మెంట్ రంగంలో మహిళా సంఘాలు చూపుతున్న చొరవను ప్రశంసిస్తూ, ప్రస్తుతం ఒక మహిళా సంఘం మెగా టెక్స్టైల్ పార్క్‌కు ప్లాస్టిక్ వ్యర్థాల పంపిణీ చేస్తూ మంచి ఆదాయావకాశాలను సృష్టించుకున్న ఉదాహరణను వివరించారు. ఈ విధంగా ప్రతి గ్రామంలో మహిళా సంఘాలు స్థానిక వనరులను వినియోగించుకుని ఆదాయ వృద్ధికి దోహదపడాలని సూచించారు.కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ రాంరెడ్డి,ఏపీడీ రేణుకాదేవి, నర్సంపేట మార్కెట్ కమిటీ ఛైర్మన్ పాలయి శ్రీనివాస్, తాహసిల్దార్ రవిచంద్ర రెడ్డి,పీఏసీఎస్ ఛైర్మన్ రమణా రెడ్డి, అన్ని మండలాల తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# జన్నారంలో ‘ఇందిరమ్మ’ కానుకల సందడి.. మహిళల మోములో ఆనందం

-ఘనంగా సాగిన చీరల పంపిణీ కార్యక్రమం..

పాల్గొన్న ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు

-మహిళా సంక్షేమానికి పెద్దపీట.. జన్నారంలో ఘనంగా చీరల పంపిణీ

తెలంగాణ ప్రతినిధి జితేందర్ నవంబర్ 23:

జన్నారం మండలంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ‘ఇందిరమ్మ చీరల పంపిణీ’ కార్యక్రమంతో జన్నారం మండల కేంద్రం కళకళలాడింది. పండుగ పూట ఆడబిడ్డలకు ప్రభుత్వం అందిస్తున్న ఈ కానుకలు మహిళల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకుల చేతుల మీదుగా అర్హులైన మహిళలకు చీరలను అందజేశారు. ?ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ ఎంపీటీసీ మహ్మద్ రియాజొద్దీన్, మాజీ సర్పంచ్ నందు నాయక్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అజ్మత్ ఖాన్ మాట్లాడుతూ.. మహిళా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందుతాయని భరోసా కల్పించారు. ?కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు: ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ అజహరుద్దీన్, పాక్స్ డైరెక్టర్ ఎల్లా లావణ్య, నాయకులు కట్టెకోల మహేష్, పాపగౌడ్ గంగన్న,



జహీరోద్దీన్, వెలుగు సీసీ మహేందర్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు. వీరితో పాటు పెద్ద ఎత్తున తరలివచ్చిన మహిళా సంఘాల నాయకులు, డ్వాక్రా మహిళలు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చీరలను అందుకున్న మహిళలు ప్రభుత్వానికి, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజా అవసరాల కేంద్రాలు కమ్యూనిటీ హాళ్లు

-బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్..

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, నవంబర్ 23:

స్థానిక ప్రజల సమావేశాలు, సామూహిక కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల పంపిణీ నుంచి అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు ఆశ్రయం లాంటిదిగా ం కమ్యూనిటీ హాల్‌లు ప్రతి కాలనీ, ప్రతి బస్తీకి కీలక వేదికలుగా నిలుస్తున్నాయని కేపీ వివేకానంద అన్నారు. అనంతరం గాజుల రామారం డివిజన్ ఎన్టీఆర్ నగర్ బి లో మాజీ మున్సిపల్ ఛైర్మన్ కెఎం.పాండు జ్ఞాపకార్థం వారి తనయుడు, బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ తన సొంత ఖర్చులతో నిర్మింప చేసిన యువ చైతన్య వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్ ను ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ముఖ్య అతిథిగా హాజరై ఎమ్మెల్యే తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని ప్రతి కాలనీ, బస్తీల అభివృద్ధే లక్ష్యంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి పరుస్తున్నామని, ప్రజా



శ్రేయస్సు, సంక్షేమానికి వేదికగా కమ్యూనిటీ హాల్ నిలవాలన్నారు. రోజువారీ ప్రజా అవసరాలను తీర్చడంలో ఇవి మరింత ప్రాధాన్యత సంతరించుకుంటున్నాయన్నారు. గత పన్నెండేళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి ప్రతి బస్తీలో కమ్యూనిటీ హాల్ లో నిర్మించామని, రానున్న రోజుల్లో అన్ని బస్తీలో కమ్యూనిటీ హాల్స్ నిర్మించి అభివృద్ధి పరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్



యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, తెలంగాణ సాయి, ఇమ్రాన్ బేగ్, సుంకరి చందు, రాములు గౌడ్, బోయిని మహేష్, ప్రసాద్, శ్రవణ్, శివ నాయక్, యువ చైతన్య వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శెట్టి శివ కుమార్, ఉపాధ్యక్షులు రుద్ర దూలప్ప, సభ్యులు తిరుపతి రెడ్డి, అశోక్, నరసింహ, రమేష్ రఘుపతి రాములు, నర్సింగ్ యాదవ్, చారి, వెంకటేష్, శివకుమార్, శివారెడ్డి, సోమయ్య, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా మల్లికార్జున్

కామారెడ్డి ,నవంబర్ 23, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల నియామకం ఎట్టకేలకు ఖరారైంది. ఈ మేరకు ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ కేసీ వేణుగోపాల చారి ఉత్తర్వులు జారీ చేశారు. కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఆ పార్టీ నిజాంసాగర్ మండల అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ను ప్రకటించారు. డీసీసీ అధ్యక్ష పదవికి కామారెడ్డి జిల్లా నుంచి 28 మంది దరఖాస్తు చేశారు. ఇందులో ప్రధానంగా మాజీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్ రావు, ఏలే మల్లికార్జున్ మధ్యనే పోటీ ఉంటుందని అందరూ భావించారు. దీంతో ఏఐసీసీ పరిశీలకుడు రాజ్ పాల్ నిర్వహించిన సమావేశంలో కైలాస్ శ్రీనివాస్ రావునే తిరిగి నియమించాలని ఏకగ్రీవ తీర్మానం చేశారు. అలాగే ఆయనకు రాని పక్షంలో ఇతర ఏదైనా పోస్టు ఇచ్చిన తర్వాతే కొత్త అధ్యక్షుడిని నియమిస్తామని షబ్బీర్ అలీ తెలిపారు. అయితే కైలాస్ శ్రీనివాస్ రావుకు డీసీసీ రావడం కష్టమేననే అనుమానంతో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ తనయుడు ఇలియాజ్తో చివరి నిమిషంలో దరఖాస్తు చేయించారని ప్రచారం సాగింది. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులతో ఒక్కొక్కరి అభిప్రాయం సేకరించిన సమయంలో కూడా సెకండ్ ఆప్షన్ కింద కైలాస్ శ్రీనివాస్ రావు పేరు చెప్పించారని ప్రచారం సాగింది.

**ఇద్దరు ఎమ్మెల్యేల సపోర్టు**

జిల్లా కాంగ్రెస్లో గ్రూపు రాజకీయాలు కొనసాగుతున్నాయని ఇప్పటికే ప్రచారంలో ఉంది. డీసీసీ అధ్యక్షుడి నియామకం విషయంలో మరోసారి గ్రూపు రాజకీయాలు నడిచాయనే ప్రచారం సాగింది.



# కలెక్టర్ గారు ఇదేమి చోద్యం

పాలకీడు తెలంగాణ పత్రిక నవంబర్ (23)



సూర్యాపేట జిల్లా పాలకవీడు మండల వ్యాప్తంగా సర్పంచ్ ఎన్నికల్లో ఒక్క బీసీ కి కూడా రిజర్వేషన్ లభించకపోవడం విడ్డూరంగా ఉందని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ఆశ్చర్య వ్యక్తం చేశారు.. ఆదివారం నాడు మండల వ్యాప్తంగా జరిగిన బీసీ రిజర్వేషన్ల ఎంపికల్లో 42% బీసీలకు రిజర్వేషన్ కావాలని ఒకపక్క బీసీ సంఘాలు రాష్ట్ర వ్యాప్తంగా గగ్గోలు పెడుతుంటే పాలకవీడు మండల వ్యాప్తంగా ఉన్న 22 గ్రామపంచాయతీలో కనీసం ఒక్క గ్రామ పంచాయతీ కూడా బీసీలకు కేటాయించకుండా ప్రభుత్వం....జిల్లా కలెక్టర్... ఆర్డిఓ ప్రవర్తించిన తీరు బహు చిత్రంగా ఉందని బహుశా రాష్ట్రంలో ఈ చిత్ర పరిస్థితి ఏ మండలంలో కూడా లేకపోవచ్చని జిల్లా కలెక్టర్ నైతిక బాధ్యత వహించి తక్షణమే ఇక్కడ నుంచి బదిలీ చేయించుకొని వెళ్లాలని ఆయన తన అభిప్రాయాన్ని వెళ్లబుచ్చారు. మొత్తం మండల వ్యాప్తంగా ఒక్క బీసీని కూడా ఎంపిక చేయక పోవడం ఏమిటని ఎందుకు స్థానిక ఆర్డిఓ నైతిక బాధ్యత వహించి తక్షణమే తన ఉద్యోగానికి రాజీనామా చేయాలని ఉద్యోగ బాధ్యతలు సక్రమంగా నిర్వహించలేని వారు ఎందుకు ఎన్నికల్లో బాధ్యతలు నిర్వహిస్తున్నారని దీనిపై జిల్లా వ్యాప్తంగా బీసీ సంఘాలతో చర్చించి మంగళవారం నాడు హుజూర్నగర్ ఆర్డీవో కార్యాలయం ముందు భారీ ఎత్తున ధర్నా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం బీసీలను మోసం చేసిందని ఈ ప్రభుత్వమే కాదు గత ప్రభుత్వాలు కూడా బీసీలకు ద్రోహం చేస్తూనే వస్తున్నాయని పైగా అధికారులు కూడా మరింత మోసానికి గురి చేస్తున్నారని బీసీల ఆగ్రహానికి గురి కాక ముందే తిరిగి పాలకవీడు మండలంలో రిజర్వేషన్ల ప్రక్రియ చేపట్టి బీసీలకు తగు న్యాయం చేయాలని కనీసం ఒక్క పంచాయతీ కూడా బీసీలకు కేటాయించక పోవడం వెనుక ఉన్న హస్త%శీ%ఎవరిదో ప్రజలకు వివరించాలని బీసీ జాతికి వేషరతుగా క్షమాపణ చెప్పి ఉద్యోగ బాధ్యతలు నుంచి తప్పుకోవాలని ఆయన సూచించారుద

# గూడ మున్నారు కాపు యూత్ కార్యవర్గం ఎన్నిక



బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-నవంబర్ 23 :-

అన్ని కులమతలను గౌరవిస్తూ మన మున్నూరు కాపు సంఘాన్ని కూడా బలోపేతానికి కృషి చేస్తామని అధ్యక్ష ప్రధాన కార్యదర్శి అనిల్ ప్రవీణ్ లు అన్నారు. బోరజ్ మండలంలోని గూడ గ్రామ మున్నూరు కాపు నూతన యువజన సంఘం ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీ అధ్యక్షులుగా చిన్నం అనిల్ కుమార్ ప్రధాన కార్యదర్శి ప్యాలపు ప్రవీణ్ కార్యవర్గం సభ్యులు కుంట సచిన్, శ్రీకాంత్, బదరి దత్తు, గజానన్ లను ఎన్నుకోవడం జరిగింది.అనంతరం స్థానికులు నూతన కార్యవర్గాన్ని శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# మహిళా సంఘాలకు ఇందరమ్మ చీరలు పంపిణీ

సదాశివ నగర్, నవంబర్ 23, ( తెలంగాణ పత్రిక )



కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండల్ భూంపల్లి గ్రామంలో మహిళ సంఘంలో ఉన్న ప్రతి ఒక్కరికి ఇందరమ్మ చీరలు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల సాధికారత కోసం తెలంగాణ ప్రభుత్వం కోటి మహిళా శక్తి చీరలను పంపిణీ చేసినట్టు తెలిపారు సమాజంలో మహిళల గౌరవం ఆత్మవిశ్వాసం పెంపొందించే దిశగా ప్రభుత్వం తీసుకున్న ప్రగతిశీల పథకం అని వెల్లడించారు మొదటి విడత నవంబర్ 19 నుంచి డిసెంబర్ 9 వరకు గ్రామీణ ప్రాంతంలో పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో మహిళా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా నూతన డిసిసి అధ్యక్షులకు సన్మానం

తెలంగాణ పత్రిక నవంబర్ 23 జగిత్యాల జిల్లా ప్రతినిధి



జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీ గాజంగి నందయ్య గారిని తారకరామా నగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జెల్ల రవీందర్ కలిసి శాలువాతో సన్మానించి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు నందన్న గారి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ రానున్ననందన్న గారి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిక స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంటుందని పార్టీ బలోపేతానికి నందన గారు కృషి చేస్తారని ఆశిస్తున్నామని తెలియజేశారు.

## నూతన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే జారె

అశ్వరావుపేట ఆర్ సి, నవంబర్ 23, తెలంగాణ పత్రిక.



భద్రాద్రికొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ కమిటీ జిల్లా కాంగ్రెస్ నూతన అధ్యక్షురాలిగా తోట దేవి ప్రసన్న ఎన్నికైన సందర్భంగా, అశ్వరావుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి గ్రామీణ ప్రాంతాల్లో పార్టీ సిద్ధాంతాలు ప్రజలకు చేరేలా కృషి చేసినందుకు ప్రసన్న కి ఇంత చక్కని అవకాశం దక్కిందన్నారు ఆమె అధ్యక్షతన జిల్లా కాంగ్రెస్ కమిటీ మరింత చురుకుగా పని చేసి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముందడుగు వేస్తుందని పేర్కొన్నారు అలాగే పార్టీ కార్యకర్తలకు నాయకులకు అందుబాటులో ఉంటూ కాంగ్రెస్ పార్టీని జిల్లా వ్యాప్తంగా మరింత బలోపేతం చేసే దిశగా నూతన అధ్యక్షులు ముందడుగు వేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు..

## కన్నీటితో ఆ పైలట్‌కు అంతిమ వీడ్కోలు పలికిన భార్య..

**–మొదటి పేజీ తరువాయి:** దుబాయ్ ఎయిర్ షోలో తేజస్ ప్రమాదంలో మృతిచెందిన పైలట్, వింగ్ కమాండర్ నమాన్ష్ సియాల్ మృతదేహాన్ని హిమాచల్ ప్రదేశ్‌లోని ఆయన స్వగ్రామమైన కాంగ్రా లోని పాటియాల్కర్ ప్రాంతానికి తరలించారు. ఆయన భార్య, వింగ్ కమాండర్ అఫ్షాన్.. ఆయనకు తుది వీడ్కోలు పలికారు. ఈ సందర్భంలో ఆమె కన్నీటిపర్యంతమవుతూనే భర్తకు సెల్యూట్ చేశారు. అనంతరం ప్రభుత్వ లాంఛనాలతో సైన్యం గౌరవ వందనాల నడుమ ఆయనకు అంతిమ సంస్కారాలు నిర్వహించారు. మృతిచెందిన పైలట్, వింగ్ కమాండర్ భార్య అఫ్షాన్ కూడా అదే విభాగానికి చెందిన వారే. వీరికి ఐదేళ్ల కుమార్తె ఉన్నారు. భర్త అకాల మృతితో ఆమె విషాదంలో మునిగిపోయారు. కన్నీళ్లను దిగమింగుకుంటూనే భర్త మృతదేహానికి చివరిసారి సెల్యూట్ చేశారు. అయినప్పటికీ ఆమె రోదిస్తుండగానే సహచరులు అక్కడి నుంచి తీసుకెళ్లారు. పైలట్ కమాండర్ సియాల్ మృతిపట్ల భారత వైమానిక దళం దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. పూర్తిస్థాయి ప్రొఫెషనల్ అయిన వింగ్ కమాండర్ సియాల్.. అంకితభావం, నిబద్ధత, అసాధారణ నైపుణ్యం, అలుపెరుగని దృఢ సంకల్పంతో దేశానికి సేవ చేశారని కొనియాడింది. 'సేవకు అంకితమైన ఆయన జీవితం.. నేడు ఆయనకు ఎంతో గౌరవప్రదమైన వ్యక్తిత్వాన్ని తెచ్చిపెట్టింది. ఈ విచారకర సమయంలో ఆయన కుటుంబానికి ఐఎఎఫ్ సంఘీభావంగా నిలుస్తుంది.' అని పేర్కొంది. ఈ కార్యక్రమానికి ఐఎఎఫ్ సిబ్బంది సహా యూఏఈ అధికారులు , భారత రాయబార కార్యాలయ అధికారులు సహచరులు తదితరులు హాజరయ్యారు. వింగ్ కమాండర్ నమాన్ష్ మృతి పట్ల హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్వీందర్ సింగ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. భారత్ ఓ ధైర్య పుత్రుడిని కోల్పోయిందని ఆయన అన్నారు.

తేదీ 18.11.2025 రోజున ఉదయం దాదాపు 11 గంటలకు నేను నా యొక్క గ్రామం ఆత్మకూరు నుండి గొల్లపల్లికి నా యొక్క బైక్ పైన వెళ్తుండగా మార్గ మధ్యలో నా యొక్క బైక్ లో పెట్టిన నా యొక్క ఇండియన్ పాస్పోర్ట్, నెంబర్ %ూ%0541731 ఎక్కడో పడిపోయినది. దొరికిన వారు ఈ క్రింది నెంబర్లకు ఫోన్ చేసి తెలుపగలరు..

ఇట్లు/ –
ఈర్ల సుమన్
గ్రామం ఆత్మకూరు (దమ్మన్నపేట)
సెల్ నెంబర్ : 9000735471

On 18.11.2025 at around 11:00 AM, while I was traveling on my bike from my village Atmakur to Gollapalli, my Indian Passport, Number P0541731, which I had kept on my bike, accidentally fell off somewhere on the way. Whoever finds it is requested to please call the numbers given below.

Yours sincerely,
Earla Suman
Village: Atmakur
(Dammanapet)
Cell Number: 9000735471

# ఉప్పల్ మినీ శిల్పారామం లో సాంస్కృతిక కార్యక్రమాలు

–అలరించిన కూచిపూడి నృత్యం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 23 తెలంగాణ పత్రిక





ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం నల్గొండ జిల్లా నుండి విచ్చేసిన కూచిపూడి నాట్య గురువు కస్తూరి సాయి సుధా శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో మహాగణపతిమ్ ముషిక్ వాహన అదిగో అల్లదిగో నారాయణతే ఓమ్ నమశ్శివాయతేయ్ రామాయణ శబ్దం వినాయక కౌతం తాండవ నృత్యకారి లలిత హారతి జతిస్వరం తాండవ నృత్యకారి గరుడ గమన మొదలైన అంశాలను అక్షిత తేజో అనన్య, సహస్ర మోక్ష లిథిక శ్రీలక్ష్మి వాసవి వర్షిణి తన్మయి హాస్య మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు

## స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ ప్రాధాన్యతనిస్తుంది

–ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో ఎమ్మెల్యే జారె

అశ్వరావుపేట ఆర్ సి, నవంబర్ 23, తెలంగాణ పత్రిక.





అశ్వారావుపేట నియోజకవర్గంలో ఇందిర మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రభుత్వం తరఫున చీరల పంపిణీ కార్యక్రమం అశ్వారావుపేట మండలం వినాయకపురం మరియు ములకలపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించారు ఈ కార్యక్రమాలకు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముఖ్య అతిథిగా హాజరై స్వయంగా మహిళలకు చీరలు అందజేశారు మహిళల అభ్యున్నతికి వారి కుటుంబాల ఆర్థిక స్థిరత్వానికి మహిళా సంఘాలు ఎంతగానో తోడ్పడుతున్నాయన్నారు రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం తీసుకొస్తున్న పలు సంక్షేమ పథకాల గురించి వివరించారు అన్ని రంగాలలో మహిళలు మరింతంగా అభివృద్ధి పథంలో ముందుకు సాగాలన్నదే తమ సంకల్పమని తెలిపారు అదేవిధంగా ములకలపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల నూతన కార్యాలయాన్ని ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమాలలో మండల అధ్యక్షులు తుమ్మా రాంబాబు, తాండ్ర ప్రభాకర్ రావు, ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్ర రావు, దమ్మపేట మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి, జూపల్లి రమేష్, బత్తుల అంజి, కారం సుధీర్, ప్రజాప్రతినిధులు అధికారులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్రం గూడెం పంచాయితీ లో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం

–చీరలను అందజేసిన మండల అధ్యక్షులు దారం గోవింద రెడ్డి

అశ్వరావుపేట ఆర్ సి, నవంబర్ 23, తెలంగాణ పత్రిక.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,అశ్వరావుపేట నియోజకవర్గం, చంద్రుగొండ మండలం, గుర్రం గూడెం గ్రామ పంచాయతీలో ఇందిరమ్మ చీరలను అందజేసిన మండల నాయకులు అశ్వరావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ ఆదేశానుసారం చంద్రుగొండ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దారం గోవింద రెడ్డి ద్వారా గ్రామ ఆడపడుచులకు ఈ ఇందిరమ్మ చీరలను అందజేయటం జరిగింది.. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మాజీ వార్డు సభ్యులు రామి శెట్టి వెంకటేశ్వర్లు,గ్రామ శాఖ అధ్యక్షులు సిద్దారపు శ్రీధర్ రెడ్డి,శీలం శ్రీనివాసరెడ్డి,గొడుగునూరి తిరుపతి రెడ్డి,వీర మోహన్ రెడ్డి,మహిళా సంఘాలు తదితరులు పాల్గొన్నారు...

## వాసవి లేఅవుట్ ఉన్ని కృష్ణన్ పార్క్ అభివృద్ధి పనులకు ఊరట

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, నవంబర్ 23:



కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కె.పి. వివేకానందనంద సహకారంతో నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ 22వ డివిజన్‌లోని వాసవి లేఅవుట్ ఉన్ని కృష్ణన్ పార్క్‌లో అభివృద్ధి కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయని బిఆర్ఎస్ నాయకులు సాంబశివరెడ్డి అన్నారు. మున్సిపల్ అధికారులు పార్కులో పిల్లల ఆటసామాగ్రి, సెంట్రల్ లైటింగ్‌ను ఏర్పాటు చేశారన్నారు. మున్సిపల్ శాఖ సమకూర్చిన జెసిబి సహాయంతో పార్క్ అసోసియేషన్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పార్క్ పరిసరాల లెవెలింగ్ పనులు పూర్తి అయ్యాయని అన్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నిరంతరంగా పనిచేసిన కమిటీ సభ్యులు, ట్రాక్టర్‌ల సాయంతో రాళ్లను పూర్తిగా తొలగించి మట్టి సదును చేసే కార్యక్రమాన్ని పూర్తి చేశారన్నారు. అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్న నేపథ్యంలో కాలనీవాసులు సంతృప్తి వ్యక్తం చేశారని సాంబశివరెడ్డి అన్నారు.

## అదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ నూతన అధ్యక్షుడి గా డా. నరేష్ జాదవ్ నియామకం

–ఘనంగా సన్మానించిన పలు మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి–తెలంగాణ పత్రిక– నవంబర్ 23:–





అదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ కొత్త అధ్యక్షుడిగా డా. నరేష్ జాదవ్ నియమితులైన సందర్భంగా బోథ్ నియోజకవర్గం లోని నేరడిగొండ మండలం టోల్‌ప్లాజా వద్ద జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు కలిసి ఘన సన్మానం చేశారు. శాలువా కప్పి, పుష్పగుచ్ఛాలు అందిస్తూ ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. బడుగు%–%బలహీన వర్గాల సమస్యలకు ఎల్లప్పుడూ అండగా నిలిచే, అందరితో స్నేహపూర్వకంగా మెలిగే నాయకుడిగా డా. నరేష్ జాదవ్ కు పార్టీ శ్రేణుల్లో మంచి గౌరవం ఉంది. కొత్త అధ్యక్షుడిగా నియమితులవడం జిల్లా కార్యకర్తల్లో ఉత్సాహం నింపిందని నేతలు పేర్కొన్నారు. జిల్లాలో పార్టీ బలోపేతం, గ్రామ స్థాయి కార్యకర్తలకు చైతన్యం తీసుకురావడంలో డా. జాదవ్ నాయకత్వం కీలకంగా ఉంటుందని స్థానిక కాంగ్రెస్ నేతలు విశ్వాసం వ్యక్తం చేశారు. కార్యక్రమం మొత్తం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. ఈ సన్మాన కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, మండల ఇచ్చోడ మండల ఉపాధ్యక్షులు గోపుల శివకుమార్ తోపాటు పలు మండలాల , యువకార్యకర్తలు వివిధ గ్రామాల నుండి వచ్చిన కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ జిల్లా నూతన కమిటీ లో ఎన్నికైన అభ్యర్థుల ఘన సన్మానం

కోదాడ : నవంబర్ 23 (తెలంగాణ పత్రిక)





సూర్యాపేట జిల్లా బిజెపి పార్టీ నూతన కమిటీ లో ఎన్నికైన అభ్యర్థుల సన్మాన కార్యక్రమాన్ని ఆదివారం కోదాడ పట్టణంలోని బిజెపి రాష్ట్ర నాయకులు మల్లెబోయిన అంజి యాదవ్ నివాసంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీ ఎన్నికలలో ఎన్నికైన పార్టీ నాయకులు ప్రధాన కార్యదర్శి గా వంగవీటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మల్లెబోయిన వెంకటేష్ బాబు, కార్యదర్శి ఎరగాని కళావతి రాధాకృష్ణ కార్యదర్శి శ్రీను నాయక్ లను శాలవాకప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎన్నికై బాధ్యతలు చేపట్టిన నాయకులు మాట్లాడుతూ. పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తామని. సభ్యుల మధ్య ఐక్యత సంస్థాగత పెరుగుదలకు కృషి చేస్తామని ఆసక్తి వ్యక్తం చేశారు. శ్రేణుల సహాయంతో జిల్లా అభివృద్ధికి పార్టీ ఉద్దేశాల సాధనకు కృషి చేస్తామన్నారు. రాబోయే స్థానిక ఎన్నికలకు పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి కార్యకర్తకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ సీనియర్ నాయకులు బొలిశెట్టి కృష్ణయ్య, ఓరుగంటి పురుషోత్తం, సుంకర లింగారెడ్డి, రవి నాయక్, రాధాకృష్ణ, దేవునూరీ లక్ష్మి, నాగేంద్ర చారి, గాదరి పుల్లారావు, వంగాల పిచ్చయ్య, అంబటి సుధాకర్ రెడ్డి, కనుమర్లపూడి శ్రీహరి, మీసాల మార్కండేయ, బొమ్మ శ్రీను, సంపేట భాగ్యరాజు మరియు తదితరులు నాయకులు పెద్దలు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# అర్హత లేని బిల్డర్లు అక్రమ నిర్మాణం చేస్తే..

**-సికింద్రాబాద్ సర్కిల్ అధికారులు సహకరిస్తుంటే**
**-ప్రభుత్వ నిబంధనలు కాగితాల కేనా...?**
**-ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవడం మర్చిపోయారా.?**
**-సికింద్రాబాద్ సర్కిల్ అధికారుల అవినీతి దందా.?**
**-సీతాఫలమండి, బౌద్ధ నగర్ డివిజన్లో జోరుగా బిల్డర్ల అక్రమ నిర్మాణాల దందా**

సికింద్రాబాద్/కంటోన్మెంట్/ తెలంగాణ పత్రిక నవంబర్ 23:
ప్రభుత్వ అధికారులు అక్రమాలు చేస్తే చర్యలు తీసుకోవాలి. అక్రమాలకు అవినీతికి అడ్డుకట్ట వేయాలి. కానీ ప్రభుత్వ అధికారులే అక్రమాలకు అవినీతికి సహకరిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంలో అక్రమాలు దర్జాగా చేస్తున్నారు. చర్యలు తీసుకునే నాధుడే లేకపోవడంతో వాళ్లు ఆడిందే ఆట పాడిందే పాటగా సాగుతోంది పాలన. గతంలో ప్రభుత్వ అధికారులు ఏదైనా అవినీతి అక్రమాలకు పాల్పడితే ప్రజలు ఫిర్యాదు చేసిన పత్రికల్లో కథనాలు వచ్చిన వాళ్లపైన విచారణ చేసి శాఖపరమైన చర్యలు తీసుకునేవారు.కానీ ప్రస్తుత రేవంత్ రెడ్డి సర్కార్ లో అధికారులు అనేక అక్రమాలు చేస్తున్న పత్రికలో కథనాలు వచ్చిన సాక్షాత్ ముఖ్యమంత్రి కార్యాలయం లో ఏసీబీ కార్యాలయంలో విజిలెన్స్ కార్యాలయంలో సాక్షాదారాలతో ఫిర్యాదులు చేసిన చర్యలు తీసుకునే పరిస్థితి లేక పోవడంతో ప్రభుత్వ అధికారులలో భయం లేకుండా పోయింది. మేము ఎన్ని అక్రమాలు చేసిన అవినీతికి పాల్పడ్డ పట్టుకునే వాడు లేడు అన్నట్లుగా మారింది పరిస్థితి. దీనికి అంతా కారణం ప్రభుత్వ వైఫల్యమే అని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు.



**అవగాహన లేని వాడు బిల్డర్ గా మారి అక్రమ నిర్మాణం చేస్తే..**
జిహెచ్ఎంసి అధికారి జిహెచ్ఎంసి కే కుచ్చుటోపి పెడుతున్నాడు.ప్రభుత్వ నియమ నిబంధనలను పాటించవలసిన అధికారులు వాటిని తుంగలో తొక్కి అక్రమ నిర్మాణం చేయడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సీతాఫలమండి డివిజన్ పరిధిలో పక్కింటి నెంబర్ 11%-2-%472, రెండు అంతస్తులకు అనుమతి తీసుకుని అదనపు అంతస్తులు నిర్మించడంతోపాటు ఎలాంటి సెట్ బ్యాక్ లు బిల్డర్ పాటించడం లేదని దీనిపై సికింద్రాబాద్ సర్కిల్ అధికారులకు ఫిర్యాదు చేసిన స్పందన లేకపోవడంపై ఫిర్యాదుదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బిల్డర్ ఇచ్చే లంచాలకు అధికారులు తలొగ్గి చర్యలు తీసుకోవడం మానేశారని మండిపడుతున్నారు.



**జోనల్ కమిషనర్ రవికిరణ్ ఎందుకు స్పందించడం లేదు.?**
సర్కిల్ అధికారులు అవినీతికి అక్రమాలకు పాల్పడుతుంటే స్థానికులు ఎన్ని ఫిర్యాదులు చేసినా జోనల్ కమిషనర్ రవి కిరణ్ ఎందుకు స్పందించడం లేదని శాఖ పరమైన చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కిందిస్థాయి అధికారులు సిబ్బంది,తప్పు చేస్తే ఉన్నతాధికారు చర్యలు తీసుకోవాలి.మరి జోనల్ కమిషనర్ రవి కిరణ్ చర్యలు తీసుకోకుంటే వ్యవస్థలో అందరు అవినీతి అక్రమాలు చేసుకుంటూ పోతే ప్రభుత్వ నియమనిబంధాలను ఎందుకని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.ప్రజల కోసమే నా ప్రభుత్వ నియమనిబంధనలను అధికారులకు వర్తించవా అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇలా మున్సిపల్ శాఖలో పనిచేసే అధికారి మున్సిపల్ శాఖకి కుచ్చు టోపి పెట్టి నష్టం చేస్తుంటే మరి జోనల్ కమిషనర్ రవి కిరణ్, జిహెచ్ఎంసి కమిషనర్ చర్యలు తీసుకోరా.?

# రాష్ట్రంలో అసమర్ధత పాలన జీవో 46 ను వెనక్కి తీసుకోవాలీ

**-బీఎస్పీ జిల్లా అధ్యక్షులు ఆకేపోగు రాంబాబు**

నవంబర్, 23 అల్లంపూర్/ఎర్రవల్లి (తెలంగాణ పత్రిక)
జోగులాంబ ఎర్రవల్లితెలంగాణ రాష్ట్రంలో అసమర్ధత ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తామని చెప్పి నేడు పాత రిజర్వేషన్లకు జీవో జారీ చేయడం చేతకాని పనితనానికి నిదర్శనమని ఆయన అన్నారు. ఆదివారం ఆయన ఎర్రవల్లి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తలతో కలిసి మాట్లాడారు. అమలు కానీ హామీలను బీసీలకు ఇచ్చి నేడు రాష్ట్ర ప్రభుత్వం మాట తప్పిందన్నారు. కేంద్రం,రాష్ట్రాలలో ఏర్పడిన ప్రతి ప్రభుత్వం బీసీలను మోసం చేస్తూనే



వచ్చాయన్నారు. అసమర్ధత పాలకులు, అసమర్ధత రాజకీయ పార్టీలను బహుజనులు ఎప్పటికప్పుడు పసిగట్టాలని ఆయన అన్నారు. మనం మోసపోతున్నంతకాలం ఆధిపత్య రాజకీయ పార్టీలు మోసం చేస్తూనే ఉంటాయని ఆయన అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తామని నిట్ట నిలువునా కాంగ్రెస్ ప్రభుత్వము మోసం చేస్తుందని విమర్శలు చేశారు. ప్రస్తుత సామాజిక, రాజకీయ పరిస్థితులను రాష్ట్ర ప్రభుత్వము అధ్యయనం చేయకుండా ఏసీ గదులలో కూర్చొని నివేదికలను సిద్ధం చేయడం సమంజసం కాదన్నారు. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సూచించిన మార్గదర్శకాలను పాటించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వము శనివారం విడుదల చేసిన జీవో నెంబర్ 46 ను వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీలు ఇప్పటికైనా మేల్కొని బీఎస్పీలోకి రావాలని ఆయన అన్నారు.సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు గద్దెపాగ మణికుమార్, ఎర్రవల్లి మండల అధ్యక్షుడు ధర్మవరం రాముడు శివన్న,ఇతరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి ఎస్పీ కార్యాలయంలో సత్యసాయిబాబా జయంతి ఉత్సవాలు

సంగారెడ్డి నవంబర్ 23 తెలంగాణ పత్రిక ప్రతినిధి...
సంగారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆదివారం భగవాన్ సత్య సాయి బాబా 100వ జయంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సత్యసాయిబాబా చిత్రపటానికి డిఎస్పి సత్తయ్య గౌడ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. భగవాన్ సత్య సాయిబాబా భక్తితో పాటు అనేక సేవా కార్యక్రమాలు భక్తి భావాన్ని పెంపొందిస్తూ మరోవైపు అనేక రకాల సేవా కార్యక్రమాల ద్వారా సేవలందించి కనిపించే




దైవంగా గుర్తింపు పొందాలని తెలిపారు సత్యసాయిబాబా చిన్నపిల్లల నుండి ఉద్దల వరకు అనేక రకాల సేవ కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మొదటిసారిగా ఆయన జయంతిని అధికారికంగా నిర్వహించిందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అందరిలో భక్తి భావం సేవాభావం కలిగి ఉండాలని సాయిబాబా ఆశీస్సులు అందరిపై ఉంటాయని ఆయన తెలిపారు.

# డిసిసి పదవికి ఎన్నికైన ఎమ్మెల్యే సత్యం



**-ఉత్కంఠానికి తెర, హర్షిస్తున్న నాయకులు...**

మల్యాల 23 నవంబర్ తెలంగాణ పత్రిక
జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ఆదివారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడి గా ఎన్నికైన సందర్భంగా ఆంజనేయస్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు,అర్చకులు పూర్ణ కుంబంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ ఈవో శాలువాతో సన్మానించి స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. అర్చకులు వేదోక్త మంత్రాలతో ఆశీర్వచనం అందజేశారు.

**ఉత్కంటానికి తెర...**



మేడిపల్లి సత్యం ఎంపికలో ప్రధానంగా అంశాలు కీలకంగా మారాయి. ఆయనకున్న ఉద్యమ పోరు, గతంలో ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థి జేఏసీ నాయకుడు, రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర పలు కార్యక్రమాలు చేపట్టాడు. చొప్పదండిలో రెండుసార్లు ఓడిపోయినా, ప్రజాక్షేత్రం వీడకుండా పోరాడి ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన పట్టుదలను హైకమాండ్ గుర్తించింది. సీఎం రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడిగా ఉండటం ప్రధాన అంశం గా ఉండటం, అందరినీ కలుపుకుపోయే నాయకుడు కావాలని పార్టీ భావించింది.

**నాయకుల హర్షం...**
జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఎన్నికైన సందర్భంగా పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మొదటినుండి ప్రభుత్వ విప్పు పదవి ఆశించిన ఆశిస్తూ వచ్చారు. అయితే ఆయనకు విప్ పదవి కాకుండా డీసీసీ అధ్యక్ష పదవి దక్కింది. డీసీసీ అధ్యక్ష పదవిలో ఆరు సంవత్సరాలుగా మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఉన్నారు. ఆయన ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వారు. ప్రస్తుతం అదే సామాజిక వర్గానికి చెందిన సత్యంకు మళ్లీ ఆ పదవి దక్కింది. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు దొంగ ఆనంద రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరిశ్రీనివాస్, దారం ఆది రెడ్డి, మ్యాక లక్ష్మణ్, వెల్మ లక్ష్మారెడ్డి, శనిగారపు తిరుపతి, ముత్యం శంకర్, ముత్యాల రామలింగ రెడ్డి , కంచర్ల లక్ష్మణాచారి, అల్లూరి రాజేశ్వర్ రెడ్డి, ఎడి పెల్లి రాజిరెడ్డి,నేరెలా సతీష్ రెడ్డి, మిలిటరీ శ్రీనివాస్ నులుగొండ సురేష్ నక్క అనిల్,బక్క శెట్టి శ్రీనివాస్, ప్రతాప్,బట్టు విజయ్ ఆగంతపు వంశీ, ముద్దం శ్రీనివాస్, సంత ప్రకాష్ రెడ్డి, నరసింహారెడ్డి, తిరుపతిరెడ్డి, మారంపల్లి గంగాధర్, శ్రీకాంత్, బండి రవి, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుని గా పద్మశాలి నాయకుడికి అరుదైన గౌరవం



తెలంగాణ పత్రిక సిరిసిల్ల
సిరిసిల్ల పద్మశాలి వర్గానికి గర్వకారణంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని అందుకున్న సంగీతం శ్రీనివాస్ గారికి సిరిసిల్లలో ఘన సన్మానం జరిగింది. పట్టణంలోని పద్మశాలి సంఘం నూతన అధ్యక్షుడు దూడం శంకర్ మాజీ అధ్యక్షుడు గోలి వెంకటరమణ మరియు కార్యవర్గ సభ్యులు కలిసి శాలువా కప్పి అభినందనలు తెలిపారు.

**దూడం శంకర్ మాట్లాడుతూ పద్మశాలి**
సంఘం నాయకులు ఆయనకు పూర్తి మద్దతు ప్రకటిస్తూ, పద్మశాలి సమాజం నుంచి జిల్లా స్థాయి నాయకత్వం రావడం అభినందనీయం అభివృద్ధి మార్గంలో మా సమాజానికి ఇది కొత్త వెలుగు అని పేర్కొన్నారు.

## మహిళా సంఘాలకు ఇందరమ్మ చీరలు పంపిణీ



సదాశివ నగర్, నవంబర్ 23, ( తెలంగాణ పత్రిక )
కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండల్ భూంపల్లి గ్రామంలో మహిళ సంఘంలో ఉన్న ప్రతి ఒక్కరికి ఇందరమ్మ చీరలు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల సాధికారత కోసం తెలంగాణ ప్రభుత్వం కోటి మహిళా శక్తి చీరలను పంపిణీ చేసినట్టు తెలిపారు సమాజంలో మహిళల గౌరవం ఆత్మవిశ్వాసం పెంపొందించే దిశగా ప్రభుత్వం తీసుకున్న ప్రగతిశీల పథకం అని వెల్లడించారు మొదటి విడత నవంబర్ 19 నుంచి డిసెంబర్ 9 వరకు గ్రామీణ ప్రాంతంలో పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో మహిళా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కోదండ రామాలయం లో అభివృద్ధి పనులు



భీమారం, నవంబర్ 23, తెలంగాణ పత్రిక
భీమారం మండల కేంద్రం లోని కోదండ రామాలయం లో ఆలయ అభివృద్ధి పనులలో భాగంగా ఆలయ ప్రహారి గోడ నిర్మాణనానికి భూమి పూజ కార్యక్రమం జరిగింది. ఈ ఆలయ అభివృద్ధి పనులకు చెరుకు భారతి - సర్వోత్తమ రెడ్డి 1,11,116/- రూపాయల చెక్ ను ఆలయ కమిటి సభ్యులకు అందజేశారు. ఆలయ అభివృద్ధి కోరకు దాతలు స్పందించి వారి సహాయ సహకారాలు అందించాలనీ ఆలయ చైర్మన్ కొత్తపోటు రాజేశ్వర్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమం లో ఆలయ ప్రధాన అర్చకులు తిరుణగరి ప్రవీణ్ చార్యులు, కమిటీ డైరెక్టర్లు, ఆలయ కమిటి కార్యవర్గ సభ్యులు, గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డిసిసి అధ్యక్షులుగా ఎన్నికైన నూతి సత్య నారాయణ కు ఘన సన్మానం

**- కోసూరి శ్రీనివాసరావు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు**

నవంబర్ 23 కొణిజర్ల (తెలంగాణ పత్రిక)
ఖమ్మం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గా నూత నంగా ఎన్నికైన నూతి సత్యనారాయణను వారి నివాసం వైరా నందు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కోసూరి శ్రీనివాస రావు, మద్దిన్ని ఆది నారాయణ, నల్లమోతు లక్ష్మయ్య, పర్సా రవి తదితరులు పాల్గొన్నారు.



## ఎం.వెంకటాయపాలెంలో కాంగ్రెస్‌కు కొత్త ఊపు

**- తుంబూరు దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో 50 కుటుంబాల చేరిక**



(తెలంగాణ పత్రిక నవంబర్ 23 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఖమ్మం రూరల్ : పాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ మండలం ఎం. వెంకటాయపాలెం గ్రామంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో పలు పార్టీలకు చెందిన 50 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ తంబూరు దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. చేరిక సభలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు, రూరల్ మండల అధ్యక్షుడు కళ్లెం వెంకటరెడ్డి, అజ్మీర అశోక్ నాయక్, కందుకూరి వెంకట్ నారాయణ, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, నాగమణి, బేతంపూడి రాయుడు, నాగండ్ల ఉపేందర్, కొమ్ము వెంకన్న, కొమ్ము నాగయ్య, వడ్లమూడి భాస్కర్, మద్దెల నాగయ్య, బేతంపూడి మధు, రామగిరి సత్యం, పడియాల వెంకట్ నారాయణ, జంపయ్య, రాజు, సుందర్ రావుతో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తల పాల్గొన్నారు.

## అయిజ పట్టణ కేంద్రంలో పలు వివాహ వేడుకలలో పాల్గొన్న విజయుడు ఆలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు



నవంబర్, 23 అల్లంపూర్ (తెలంగాణ పత్రిక)

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం అయిజ పట్టణ కేంద్రంలో బి ఆర్ ఎస్.పార్టీ సీనియర్ నాయకులు మాజీ జోగులాంబ ఆలయ కమిటీ మెంబర్ బోయ శ్రీనుఆహ్వానం మేరకు శ్రీశ్రీశ్రీ స్వయంభు కట్టకింద తిమ్మప్ప స్వామి ఆలయం నందు బి రాముడు వెడ్స్ సహస్ర వావిలాల ఉప్పరి సుమిత్రమ్మ వావిలాల ఉప్పరి నాగరాజు కుమారుడు భారత్ వెడ్స్ పరిమళ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులకు తలంబ్రాలు వేసి ఆశీర్వదించిన ఆలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు విజయుడు వావిలాల రంగారెడ్డి అయిజ మండలం బిఆర్ఎస్,ఆర్ కిషోర్ ఆలంపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు,మాల నర్సింహులు మాజీ వైస్ చైర్మన్ అయిజ మున్సిపాలిటీ మరియు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దేవరుప్పులకు చేరిన సిపిఐ బస్సుజాత



దేవరుప్పుల, నవంబర్ 23 (తెలంగాణ పత్రిక):

సిపిఐ పార్టీ వార్షిక ఉత్సవాలను పురస్కరించుకొని బాసర నుండి ఖమ్మం వరకు తలపెట్టిన బస్సు యాత్ర ఆదివారం నాడు దేవరుప్పులకు చేరు కుంది. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు జాతకు ఘన స్వాగతం పలికారు. దేవరుప్పుల మండలంలో కడవెండి సీతారాం పురం, కామారెడ్డి గూడెం, దేవరుప్పులలో బస్సు జాత కొనసాగింది. ఈ జాతకు సిపిఐ మండల కార్యదర్శి జీడి ఎల్లయ్య అధ్యక్షత వహించారు. సిపిఐ జాతీయ కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ పశ్య పద్మ, కామ్రేడ్ వలి ఉల్లాఖాద్రి ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ డీజి నరేందర్ ప్రసాద్ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కోశాధికారి మాట్లాడారు. కార్యక్రమంలో జనగామ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి కఆది సాయన్న, రాష్ట్ర సమితి సభ్యులు పాతూరి సుగుణమ్మ, ఏసన్నం జిల్లా నాయకులు బిల్లా తిరుపతిరెడ్డి, ఏఐటిసి నాయకులు బెజగం ఎల్లయ్య, నాయకులు గాదెపాక ఆగయ్య, ఎడ్ల సోమనారాయణ, మోత్కు పల్లి సుజిత్, ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షులు మామిడాల ప్రశాంత్, ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# జన్మభూమి కి నేను సైతం

(తెలంగాణ పత్రిక నవంబర్ 23 ఉమ్మడి ఖమ్మం బ్యూరో)

ఖమ్మం జిల్లా బోనకల్ మండలం నారాయణపురం గ్రామంలో గ్రామస్తులందరి సహాయ సహకారాలతో నిర్మింపబడుతున్న శ్రీ సీతారామచంద్ర స్వామి వారి నూతన ఆలయ నిర్మాణానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్న ఆలయ కమిటీని డీఎస్పీ శ్రీ చింతోజు మాధవరావు అభినందించారు. గత 125 సంవత్సరాలు గా శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో ధూపదీపనైవేద్య క్రతువు ను స్థిరపరచిన ఊటుకూరు వంశజులైన శ్రీ ఊటుకూరు అనంతరామారావు గోపాల కిషన్ రావు మురళీ మోహన్ రావు గారి ని మరియూ చివరి వరకూ ఆలయానికి సేవలందించిన స్వర్గీయ శ్రీ ఊటుకూరు సుబ్బారావు గారి కృషిని మరియూ ఆలయం తో ఉన్న చిన్న నాటి అనుభవాలను గుర్తు చేసుకుని తన వంతు సహకారం గా కృషి చేస్తానని హామీ ఇవ్వడం తో పాటు తన స్నేహితులైన కొందరు దాతలను కూడా కొందరిని పరిచయం చేసి తన



సంతోషాన్ని వ్యక్తం చేశారు. తన తల్లి దండ్రులైన శ్రీ చింతోజు గురుబ్రహ్మం - రాజ్యలక్ష్మి గార్ల కనిష్ఠ కుమారుడైన శ్రీ చింతోజు మాధవరావు గారు చేసిన సేవలను గుర్తించి 2018 లో భారత ప్రభుత్వం ఉమ్మడి తెలుగు రాష్ట్రాల తరపున అప్పటి కేంద్ర హెూంమంత్రి శ్రీ రాజ్ నాథ్ సింగ్ చేతులమీదుగా ఇండియన్ పోలీస్ మెడల్ ను కూడా బహూకరించింది... పేద ప్రజలకు అందుబాటులో ఉండటమే కాక వివిధ సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనే శ్రీ చింతోజు మాధవరావు గారు



మరియూ వారి సతీమణి రాధా రమణి గారు రెండు రోజుల క్రితమే బోనకల్ మండల తహసీల్దార్ ఆఫీసుకి కూలింగ్ వాటర్ డిస్పెన్సర్ ని బహుకరించారు.శ్రీ సీతారామ చంద్రస్వామి వారి ఆలయ నిర్మాణమునకు గాను ప్రతిరోజూ ప్రచారం చేస్తున్న శ్రీ ఫణి ఊటుకూరు ని అభినందిస్తూ మాధవరావు గారి దంపతులు భద్రాచలం శ్రీ సీతా రామ చంద్ర స్వామి వారి శేష వస్త్రాన్ని ఫణి కి బహుకరించారు...

# మొక్కజొన్నల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**-అల్లంపూర్ చౌరస్తా వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన**
**-అల్లంపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్డప్ప వైస్ చైర్మన్ పచర్ల కుమార్**

నవంబర్, 23 అల్లంపూర్ (తెలంగాణ పత్రిక)

జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని ఉద్దేశంతో ప్రతి రైతు నష్టపోకుండా ప్రభుత్వం నిర్ణయించిన ధరకు రైతులు అమ్ముకొని లబ్ధి చేకూరాలని రేవంత్ రెడ్డి కాంగ్రెస్



ప్రజాపాలన ప్రభుత్వం సంకల్పించింది కనుక రైతులందరూ ప్రభుత్వం నిర్ణయించిన సెంటర్లకు వెళ్లి అమ్ముకోవాలని మొక్కజొన్నలు క్వింటాలు 2400 రూపాయలు చెల్లిస్తుంది మరియు పత్తి రైతులు కూడా నష్టపోకుండా అల్లంపూర్ చౌరస్తా దగ్గరలోసిద్ధి వినాయక కాటన్ మిల్ నందు ప్రభుత్వం క్వింటాలు 8100 కొనుగోలు చేస్తున్నారు కావురా రైతులందరూ గమనించి ప్రభుత్వ నిబంధన ప్రకారం పండించిన పంట ఆమ్ముకోవాల్సిందిగా తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో డీఎంవో పుష్ప మార్కెడ్ డిఎం చంద్రమౌళి మార్కెట్ సెక్రెటరీ ఎల్ల స్వామి మరియు మార్కెట్ డైరెక్టర్లు పుల్లూరు శ్రీకాంత్ మరియు బుక్కాపురం లక్ష్మణ్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గజసింగవరం సర్పంచ్ గా నన్ను ఏకగ్రీవం చేయండి

**-గ్రామ అభివృద్ధికి పది లక్షలు విరాళం ఇస్తా....**
**-దుంపటి యేలందర్**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 23

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం గజసింగవరం గ్రామానికి చెందిన దుంపటి యేలేందర్ స్థానిక సంస్థల ఎన్నికలలో తనను సర్పంచిగా ఏకగ్రీవంగా ఎన్నుకుంటే గ్రామ అభివృద్ధి కోసం పది లక్షలు విరాళంగా ఇస్తానని తెలిపారు గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ప్రజలకు సేవ చేస్తానని గ్రామస్తులు అందరూ కలిసి తనను సర్పంచిగా తనకు అవకాశం ఇవ్వాలని తెలిపారు గ్రామ ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉండి సేవ చేస్తానని గ్రామ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి



చేస్తానని ఇది కేవలం ఎన్నికల కోసం కాదని గ్రామం మీద తనకు ఉన్న ప్రేమ మమకారంతో ముందుకు వచ్చానని నా గ్రామ అభివృద్ధి చెందుతుంది అని ఆలోచనతో ఈ నిర్ణయం తీసుకున్నానని తెలిపారు ఎన్నికలలో వృధా ఖర్చు పెట్టడం కన్న గ్రామ అభివృద్ధి కోసం ఈ డబ్బులు ఉపయోగపడతాయని ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నానని తన గురించి ప్రజలు ఆలోచించి ఒక మంచి నిర్ణయం తీసుకొని గ్రామ సేవ చేసుకునే భాగ్యం కలిగిస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు.

## సాత్విక గుణాన్ని పెంపొందించుకుంటే మన జీవనంలో శాంతి, జ్ఞానం, భక్తి సహజంగానే వికచిస్తాయి

**-భగవద్గీత ప్రవచనాలు 14వ రోజు ఘనంగా నిర్వహించారు**

సూర్యాపేట జిల్లా బ్యూరో, (తెలంగాణ వత్రిక) నవంబర్ 23

హుజూర్‌నగర్ పట్టణ వర్ధక సంఘం భవనంలో, భగవద్గీతా ప్రవచనాల శ్రేణిలో భాగంగా ఈ ఆదివారం 14వ అధ్యాయం ప్రశాంతమైన ఆధ్యాత్మిక వాతావరణంలో విజయవంతంగా నిర్వహించబ డింది. మహిళా భక్తుల ఆధ్వర్యంలో జరిగిన విష్ణు సహస్రనామ పారాయణం, దామోదర హారతి కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భగవంతుని అనుగ్రహాన్ని పొందారు. ఈ సందర్భంగా ప్రవచనకర్త మన్ హృషీకేశ్ దాస్ 14వ అధ్యాయం యొక్క ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను స్పష్టంగా మరియు హృదయానికి హత్తుకునే రీతిలో వివరించారు మనిషి ప్రవర్తన, ఆలోచనలు,



స్వభావం ఇవన్నీ సత్వం, రజసం, తమసం అనే మూడు గుణాల ప్రభావంతో రూపుదిద్దుకుంటాయి. సాత్విక గుణాన్ని పెంపొందించుకుంటే మన జీవనంలో శాంతి, జ్ఞానం, భక్తి సహజంగానే వికసిస్తాయని ఆయన ప్రసంగంలో వివరించారు కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించిన మట్టపల్లి శ్రీమన్నారాయణ కార్యక్రమానికి హాజరైన భక్తులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు ప్రసాద దాతలు శ్రీ కంబంపాటి వెంకట సత్య



రమేశ్ ధర్మపత్ని కవిత తమ కుటుంబ సభ్యులతో కలిసి భక్తులకు రుచికరమైన ప్రసాదాన్ని సమర్పించి, భగవంతుని సేవలో భాగమయ్యారు.ఈ కార్యక్రమంలో తమ్మన సుజాత నాగలక్ష్మి శ్రీదేవి గాయత్రి కాటేపల్లి నర్సింహరావు శ్రీ భోగ్గవరపు రాధ లక్ష్మణ్ కామిశెట్టి చిరంజీవి వెంకటేశ్వర్లు హరీశ్ వెంకటలక్ష్మిపోలిశెట్టి వెంకటేశ్వర్లు బండి నాగేశ్వరరావు చారి ముషం సత్యనారాయణ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## పాత పద్ధతిలోనే స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహిస్తామనడం బీసీలను మోసం చేయడమే జీవో నెంబర్ 46 వెనక్కి తీసుకోవాలి

మిర్యాలగూడ ప్రతినిధి//నవంబర్ 23:(తెలంగాణ పత్రిక):-



పంచాయతీరాజ్ ఎన్నికలకు సంబంధించిన 46జీవో పత్రలను చించి నిరసన వ్యక్తం చేసిన బీసీ జేఏసీ పట్టణ కన్వీనర్ బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్, బీసీ జేఏసీ మిర్యాలగూడ నియోజకవర్గం అధ్యక్షులు గుండెబోయిన నాగేశ్వరావు యాదవ్ పాత పద్ధతిలోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామనడం బీసీలను మోసం చేయడమేనని బీసీ జేఏసీ పట్టణ కన్వీనర్ బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ బీసీ జేఏసీ మిర్యాలగూడ నియోజకవర్గం అధ్యక్షులు గుండెబోయిన నాగేశ్వరావు యాదవ్ అన్నారు. సర్పంచ్ ఎన్నికలకు సంబంధించిన 46 జీవో ప్రతులను మిర్యాలగూడ పట్టణం లోని రాజీవ్ చౌరస్తాలో చించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ మరియు గుండెబోయిన నాగేశ్వరావు యాదవ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లను చట్టబద్ధంగా కల్పిస్తామని అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని తుంగలో తొక్కిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం పైన ఒత్తిడి, పోరాటం చేయకుండానే పార్లమెంట్లో గట్టిగా పోరాడకుండానే రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలకు ఎన్నికలకు వెళ్లడం బీసీలను నమ్మించి మోసం చేయడమే. కాంగ్రెస్ పార్టీ ఉదయపూర్ డిక్లరేషన్ దగ్గర నుంచి కామారెడ్డి డిక్లరేషన్ వరకు బీసీలను ఎప్పుడూ మోసం చేస్తూనే ఉందన్నారు. 100సంవత్సరాలనుండి నుంచి ఇవ్వని బీసీ రిజర్వేషన్లు ఇప్పుడైనా ఇస్తారు అనుకున్నాం కానీ రిజర్వేషన్ల పార్టీ వ్యతిరేకులు ఉన్నతకాలం మనకు బీసీ రిజర్వేషన్లు దక్కేలా లేవు బీసీల ఓట్లు కావాలి కానీ బీసీలు విద్య, ఉద్యోగ ఆర్థిక సామాజిక రాజకీయ లలో ముందు ఉండడం బీసీ వ్యతిరేకులకు ఇష్టం అని అన్నారు. అందుకోసమే మనము ఓటు ద్వారా ఈ వ్యతిరేకులకు ఎలక్షన్ టైమ్ లో నోటా ద్వారా మన హక్కులను మనమే కాపాడుకుందాం. ఈ కార్యక్రమంలో: ప్రముఖ సామాజికవేత్త జాడి రాజు, బీసీ యువజన సంఘం పట్టణ కార్యదర్శి దోనేటి శేఖర్ ముదిరాజ్, బీసీ మహిళా సంఘం జిల్లా కార్యదర్శి బంటు కవిత, వడ్డెర సంఘం నాయకులు వద్దిరాజ్ రాజ్ కుమార్, బంటు సైదులు ముదిరాజ్, నక్క యాదగిరి, దాసరి వంశీ, మండల నాగరాజు, బన్నీ రవిచందర్,దోనేటి నాగయ్య, నాగార్జున్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# భీమదేవరపల్లి మండలంలో సర్పంచ్ రిజర్వేషన్లు విడుదల

భీమదేవరపల్లి మండల ప్రతినిధి నవంబర్ 23(తెలంగాణ పత్రిక)

భీమదేవరపల్లి మండల పరిధిలో సర్పంచ్ పదవుల రిజర్వేషన్లను అధికారులు తుది నిర్ణయంగా ప్రకటించారు. గ్రామాల వారీగా ఎస్సీ, ఎస్టీ, బీసీతో పాటు మహిళా రిజర్వేషన్ మరియు సాధారణ కేటగిరీలను స్పష్టంగా పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో రిజర్వేషన్ల ప్రకటనకు గ్రామాల వద్ద విశేష ప్రతిస్పందన లభిస్తోంది. మండలంలో ఎస్సీ రిజర్వేషన్ కింద గట్లనర్సింగపూర్ (ఎస్సీ జనరల్), కొత్తకొండ (ఎస్సీ మహిళా), కొత్తపల్లి (ఎస్సీ జనరల్), రాంనగర్ (ఎస్సీ జనరల్), వంగర (ఎస్సీ మహిళా) గ్రామాలు ఉన్నాయి. ఎస్టీ రిజర్వేషన్ కింద చంటయ్యపల్లి (ఎస్టీ మహిళా), వీరభద్రనగర్ (ఎస్టీ జనరల్)ను నిర్ణయించారు. బీసీ రిజర్వేషన్ లో బొల్లానపల్లి (బీసీ మహిళా), కొప్పూర్ (బీసీ జనరల్), మాణిక్యపూర్ (బీసీ మహిళా), రసులపల్లి (బీసీ జనరల్), సాయినగర్ (బీసీ జనరల్) గ్రామాలు ఉన్నాయి. అన్‌రిజర్వ్డ్ / సాధారణ కేటగిరీలో భీమదేవరపల్లి, ధర్మారం, ఎర్రబెల్లి, గాంధీనగర్, గొల్లపల్లి, మల్కానూర్, విశ్వనాథకాలనీ గ్రామాలు ఉన్నాయి. మహిళా రిజర్వేషన్ కింద మల్లారం, ముస్తాపూర్, ముత్తారం, రంగయ్యపల్లి, రత్నగిరి, వీర్లగడ్డ తండా గ్రామాలు ఉన్నాయి. గ్రామాల వారీగా రిజర్వేషన్ ప్రకటన రావడంతో సర్పంచ్ అభ్యర్థులు తమ ప్రచార వ్యూహాలను సిద్ధం చేసుకుంటున్నారు.

# ఏన్కూర్ మండలంలో ఇందిరమ్మ చీరలు పంపిణీ

ఏన్కూర్ తెలంగాణ పత్రిక నవంబర్ 23:

ఇందిరమ్మ చీరలు పంపిణీ తెలంగాణ రాష్ట్రంలో తాజాగా ప్రారంభించిన కీలక మహిళా సంక్షేమ పథకం. రాష్ట్ర ప్రభుత్వం కోటి మంది మహిళలకు ఈ పథకం కింద ఉచితంగా చీరలు ఇచ్చేందుకు నూతన మార్గదర్శకాలు రూపొందించడం జరిగింది. ఏన్కూర్ మండలం రేపల్లెవాడ గ్రామంలో ఇందిరమ్మ చీరలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో రేపల్లెవాడ గ్రామ కాంగ్రెస్



నాయకులు పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నవంబర్ 19 నుంచి డిసెంబర్ 9 వరకు పట్టణ ప్రాంతాల్లో మార్చి 1 నుంచి మార్చి 8 వరకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేస్తారు. ఇందమ్మ చీరలను మహిళలకు అందజేయడంతో వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏనుకూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మల నాగేశ్వరావు, అజ్మీర సురేష్ నాయక్, నిమ్మల నరేందర్, చిన్న స్వామి, సామేలు, శాంతారావు, ప్రకాష్, విజయరావు, గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం దుకాణం ప్రారంభానికి వ్యతిరేకంగా అఖిలపక్ష నాయకులు

- ఉప్పల్ భగాయత్ వాసులు ఉప్పల్ భగాయత్ పూర్వపు రైతు సంఘం నాయకుల ఆధ్వర్యంలో నిరసన
- మా ఈ నిరసన కార్యక్రమం ప్రభుత్వ మద్యం దుకాణాల పాలసీకి వ్యతిరేకంగా కాదు! ఈ మద్యం దుకాణం ప్రారంభింపదలచిన (లొకేషన్)ప్రాంతానికి వ్యతిరేకంగా నిరసన

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 23 తెలంగాణ పత్రిక

సోమవారం 10:30 గంటలకు 8 ఎకరాల పార్క్ రోడ్డు సృజనలయ (ఐ ఫోకస్) ఎదురుగా ఉప్పల్ భగాయత్ హెచ్ఎండిఏ లేఔట్ లో కొత్తగా ప్రారంభింపదలచిన మద్యం దుకాణనికి వ్యతిరేకంగా ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ ధర్నా కార్యక్రమం



చేపట్టదలిచింది ఈ ధర్నా కార్యక్రమానికి మద్దతుగా ఉప్పల్ మాజీ శాసనసభ్యులు శ్రీ ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు మేకల శిల్పా రెడ్డి అదేవిధంగా రైతు సంఘం నాయకులు దుబ్బ నరసింహారెడ్డి మేకల శివారెడ్డి మేకల హనుమంత్ రెడ్డి సల్ల రాజిరెడ్డి సల్ల వీరారెడ్డి గోనె అర్జున్ రెడ్డి బొమ్మగొని దాస్ గౌడ్ షామీర్పేట్ ధర్మారెడ్డి ఉప్పల్ బిఆర్ఎస్ నాయకులు అరటికాయల భాస్కర్ ముదిరాజ్ పలువురు బిఆర్ఎస్ నాయకులు భగాయత్ వాసుల తరపున స్పందించి నిరసన కార్యక్రమానికి విచ్చేయు చున్నారు కావున భగాయత్ వాసులు ప్రతి ఒక్కరూ వారి వ్యక్తిగత సమస్యగా భావించి ఈ సమస్యను మొదటిలోనే ఎదురుకోకపోతే భవిష్యత్తులో మరిన్ని సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలియజేస్తూ పెద్ద ఎత్తున ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొని మద్యం దుకాణం ప్రారంభ నిర్ణయాన్ని విరమించుకునేల నిరసన తెలియజేయాలని కోరుకుంటున్నామని అధ్యక్షులు మేకల మధుసూదన్ రెడ్డి వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు తెలిపారు.

# నూతన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎన్నికైన, దేవీ ప్రసన్నను అభినందించిన రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

- దేవి ప్రసన్నను శాలువా బొకేలతో సత్కరించిన కొత్వాల

కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 23 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఇటీవల ఏఐసిసి ప్రకటించిన జిల్లా కాంగ్రెస్ కమిటీలలో,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలుగా ఎన్నికైన తోట దేవి ప్రసన్న, ను,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, అభినందించారు. ఆదివారం ఆమె స్వగృహంలో,దేవి ప్రసన్న ను శాలువా బొకేలతో, కొత్వాల,తో పాటు కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. నిబద్ధత వలనే దేవి ప్రసన్నను అధిష్టానం ఎంపిక-కొత్వాల,నిబద్ధతతో పార్టీలో ఉంటూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కి కృషి చేసి నందువలనే, దేవి ప్రసన్న ను, డిసిసి అధ్యక్షురాలుగా అధిష్టానం ఎంపిక చేసిందని,కొత్వాల, అన్నారు.రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో ఆమె నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించాల న్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ సుజాతనగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు



కొండం వెంకన్న గౌడ్, చింతలపూడి రాజశేఖర్, నాయకులు ఏనుగుల అర్జున రావు, వై వెంకటేశ్వరరావు,కాపర్తి వెంకటాచారి, డిష్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఎన్నికల్లో గతంలో కంటే తగ్గిన బీసీ రిజర్వేషన్లు

- బీసీలు సర్పంచ్ లు కాకుండా అగ్రకుల రాజకీయ నాయకుల కుట్ర
- బీసీ జేఏసీ కన్వీనర్ లింగం గౌడ్

మిర్యాలగూడ ప్రతినిధి నవంబర్ 23:(తెలంగాణ పత్రిక):-



సర్పంచ్ ఎన్నికల్లో తీసుకొచ్చిన జీవో 46 వల్ల గతంలో కంటే బీసీలకు సర్పంచ్ ఎన్నికల్లో రిజర్వేషన్లు తగ్గాయని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక పద్ధతి ప్రకారం కుట్రతోనే బీసీలకు రిజర్వేషన్లు తగ్గించారని అన్నారు. గతంలో బీసీకి రిజర్వ్ అయిన సర్పంచులు కూడా ఇప్పుడు జనరల్‌గా లేదా ఎస్సికో మరియు ఎస్టీకి రిజర్వ్ అయ్యాయని అన్నారు. కావాలనే అందరూ అగ్రకుల రాజకీయ నాయకులు బీసీలు సర్పంచులు కాకుండా ఒక ఎత్తుగడతోనే జీవో నెంబర్ 46 తీసుకొచ్చారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇలా నమ్మించి గొంతు కోస్తుందని అనుకోలేదనారు. రేవంత్ రెడ్డి, కిషన్ రెడ్డిలకు బీసీల ఉసురు తగులుతుంది.

# డిసిసి నూతి సత్యనారాయణకు శుభాకాంక్షలు

- పరికిపల్లి శ్రీను జిల్లా కాంగ్రెస్ నాయకులు

నవంబర్ 23 కొణిజర్ల (తెలంగాణ పత్రిక)



ఖమ్మం జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులుగా నూతి సత్యనారాయణకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ జిల్లా నాయకులు మాజీ సర్పంచ్ పరికపల్లి శ్రీను రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు ప్రజా బాంధవుడు పేదల పక్షపాతి రేవంత్ రెడ్డి బీసీలకు పెద్దపీట వేయడం చాలా హర్షణీయం సంతోషకరమని తెలిపారు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ నిలబెట్టుకుందని పేదలకు మంచి జరిగేలా ప్రభుత్వం అడుగులు వేస్తుందని బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ లకు మంచి రోజులు వచ్చాయని కాంగ్రెస్ అంటేనే పేదల పార్టీ అని కాంగ్రెస్ పార్టీ లో క్రమశిక్షణగా పనిచేసిన ప్రతి ఒక్కరికి అవకాశాలు వస్తాయని తెలిపారు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రులందరికీ వైరా శాసన సభ్యులు రాందాస్ నాయక్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో గెలిపే లక్ష్యంగా పనిచేయాలి

- బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు ఎడబోయిన రత్నాకర్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 23

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల బిఆర్ఎస్ యువజన అధ్యక్షులు రత్నాకర్ మండల బిఆర్ఎస్ యువజన సమావేశం నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ విజయమే లక్ష్యంగా మండల యూత్ విభాగం పనిచేయాలని పిలుపునిస్తూ మహిళలలో, రైతులలో వృద్ధులలో క్షేత్ర స్థాయి లో మంచి పేరు ఉన్న బిఆర్ఎస్ పార్టీని అధికారం లోకి తీసుకురావడానికి ఈ సమావేశంలో నిర్ణయించినట్లు తెలిపారు యూత్ నాయకులు లే పార్టీకి పట్టుకొమ్మలని మండల యూత్ అధ్యక్షులు రత్నాకర్ అన్నారు కార్యక్రమంలో వివిధ గ్రామ యూత్ నాయకులు సుమన్ సందీప్ దిలీప్ వెంకటేష్ శంకర్ రమేష్ బాలకృష్ణ శ్రీమాన్ నాగరాజు జిల స్వామి తోపాటు విధ గ్రామాల యూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.



## వలస కార్మికుల మనవత్వం - బాలుడు చికిత్సకు వెలిగిన ఆశాకిరణం!





తెలంగాణ పత్రిక నవంబర్ 23 దండేపల్లి

దండేపల్లి మండలంలోని గుడిరేవు ప్రాంతానికి చెందిన ఇజ్రాయెల్ భవన నిర్మాణ కార్మికులు మానవత్వం మెరిపించారు. గుడిరేవు వాసులైన జి. సురేష్ మరియు రాయశెట్టి సతీష్ చొరవతో, చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న దొంతమల్లు నరేష్ కుటుంబానికి 50,000 సహాయం అందజేశారు.విదేశాల్లో కష్టపడి సంపాదిస్తున్నప్పటికీ స్వగ్రామ ప్రజల కష్టసుఖాల్లో తోడుగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది. మరియు దండేపల్లి మండలం చల్కగూడా గ్రామానికి చెందిన పత్తిపాక శ్రీను ఆయన తోటి మిత్రులకు బాలుడి చికిత్స కోసం తెలియజేయగా మిత్రులందరూ 20వేల రూపాయలు నగదు ఆర్థిక సహాయం కుటుంబానికి ఇవ్వడం జరిగింది.

## మా అనాధ వృద్ధులకు దుప్పట్ల వితరణ




గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 23

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని మా అభాగ్యుల వృద్ధాశ్రమంలో కోరుట్లపేట గ్రామానికి చెందిన కొండె రాజవ్వ జ్ఞాపకార్థం వారి మనువరాల్లు, మనుమలు వృద్ధులకు 35 దుప్పట్ల తో పాటు దుస్తులు, నిత్యావసర సరుకుల నిమిత్తం 2500 నగదును అందించారు ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమ వ్యవస్థాపకులు మల్లుగారి నర్సయ్య గౌడ్ రాజవ్వ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పురస్కారంతో నాగేశ్వర్ రావ్‌కు ప్రత్యేక గుర్తింపు..

- శాలువాతో సన్మానించిన బీసీ జేఏసీ నాయకులు




మిర్యాలగూడ ప్రతినిధి నవంబర్ 23:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడకు చెందిన ఫోటో పత్రిక ఎడిటర్ పుట్ల నాగేశ్వర్ రావ్ కు జాతీయ స్థాయి పురస్కారంతో మిర్యాలగూడకు జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు వచ్చిందని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్, బీసీ సంఘం మిర్యాలగూడ డివిజన్ కో కన్వీనర్లు దాసరాజు జయరాజు, చెగొండి మురళి యాదవ్, సామాజికవేత్త జాడి రాజు చెప్పారు. జాతీయ పత్రిక దినోత్సవం సందర్భంగా భువనేశ్వర్‌లో తెలంగాణా రాష్ట్రం నుండి సీనియర్ జర్నలిస్ట్ ఫోటో పత్రిక ఎడిటర్ నాగేశ్వర్ రావ్ ను ఎంపిక చేసి సన్మానించన సందర్భంగా ఆదివారం మిర్యాలగూడలో వివిధ సంఘాలు, జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగేశ్వర్ రావ్‌కు జాతీయ స్థాయిలో అవార్డులు రావడం అభినందనీయమన్నారు.అనంతరం పూలదండలు, శాలువాలతో ఘనంగా సన్మానిచ్చారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు అస్లాం, జంగా లక్ష్మణ్ యాదవ్, నాగేశ్వర్ రావ్, బీసీ సంఘం నాయకులు పోగుల సైదుల గౌడ, శిరసాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేటలో హరీశ్‌రావును పరామర్శించిన బీఆర్ఎస్ యువనేత సాయిచరణ్ గౌడ్



పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 23 తెలంగాణ పత్రిక

మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావును పటాన్చెరు బీఆర్ఎస్ యువ నాయకుడు బాలాగోని సాయిచరణ్ గౌడ్ సిద్దిపేటలో కలిసి పరామర్శించారు. ఇటీవల హరీశ్‌రావు తండ్రి సత్యనారాయణ గారి మరణం నేపథ్యంలో ఆయన కుటుంబ సభ్యులను సాయి చరణ్ గౌడ్ ఆత్మీయంగా ఓదార్చారు. సత్యనారాయణ గారి జ్ఞాపకార్థంగా పెంబర్తి ఇత్తడి నాణెంతో విశేషంగా రూపొందించిన ఫోటోను హరీశ్‌రావుకు అందజేశారు. ఈ సందర్భంగా తండ్రి మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని సాయిచరణ్ గౌడ్ వ్యక్తం చేశారు. హరీశ్‌రావు కుటుంబానికి తన వంతు ఆదరణ ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.

## నూతన వదూ వరులను ఆశీర్వదించిన మోకు దెబ్బ రమేష్ గౌడ్



వరంగల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 23 తెలంగాణ పత్రిక

వరంగల్ పట్టణ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు నారగోని స్వప్న-మురళి గౌడ్ దంపతుల కూతురు అనిక-అనిల్ గౌడ్ వివాహం హంటర్ రోడ్డు లోని పద్మావతి ఫంక్షన్ హాల్ లో ఆదివారం జరిగింది. ఈ వివాహం లో పాల్గొని నూతన వదూవరులను గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ హాజరై ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణా గౌడ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు గట్టు నరేష్ గౌడ్, ఓబీసీ జిల్లా నాయకులు బండారి జనార్దన్ గౌడ్, కొయ్యేడి ప్రవీణ్ గౌడ్, నాగపూరి సంజయ్ గౌడ్, మడ్డి చేరాలు గౌడ్, నాగపూరి క్రాంతి గౌడ్, వరంగల్ డీసీసీ అధ్యక్షులు ఎండి.అయూబ్ పాషా, చిర్ర అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం.






శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక నవంబర్ 23.

శేరిలింగంపల్లి నియోజకవర్గం మాదాపూర్ డివిజన్‌లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ గౌడ్ నూతనంగా ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవంలో కూకట్‌పల్లి శాసన సభ్యులు మాధవరం కృష్ణారావు తో కలిసి పాల్గొన్న శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు మరియు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా. కార్యక్రమంలో భాగంగా శ్రీ కృష్ణా రావుని మరియు సాయిబాబాని శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాధవరం రంగారావు, చందానగర్ మాజీ కార్పొరేటర్ శ్రీమతి నవత రెడ్డి , మారబోయిన రవియాదవ్, వాళ్ళ హరీష్, బాబూ మోహన్ మల్లేష్,సంగా రెడ్డి,రమేష్ గౌడ్,పార్ నంది శ్రీకాంత్, రోజా, గోప రాజు శ్రీనివాస్, జమీర్,అల్లాఉద్దీన్ పటేల్ మరియు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు ,ఉద్యమ కారులు, బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొనడం జరిగింది.

# జన్మభూమి కి నేను సైతం

తెలంగాణ పత్రిక నవంబర్ 23 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

ఖమ్మం జిల్లా బోనకల్ మండలం నారాయణపురం గ్రామంలో గ్రామస్తులందరి సహాయ సహకారాలతో నిర్మింపబడుతున్న శ్రీ సీతారామచంద్ర స్వామి వారి నూతన ఆలయ నిర్మాణానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్న ఆలయ కమిటీని డీఎస్పీ శ్రీ చింతోజు మాధవరావు అభినందించారు. గత 125 సంవత్సరాలు గా శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో ధూపదీపనైవేద్య క్రతువు ను స్థిరపరచిన ఊటుకూరు వంశజులైన శ్రీ ఊటుకూరు అనంత రామారావు గోపాల కిషన్ రావు మురళీ మొహన్ రావుని మరియూ చివరి వరకూ ఆలయానికి సేవలందించిన స్వర్గీయ శ్రీ ఊటుకూరు సుబ్బారావు కృషిని మరియూ ఆలయం తో ఉన్న చిన్న నాటి అనుభవాలను గుర్తు చేసుకుని తన వంతు సహకారం గా కృషి చేస్తానని హామీ ఇవ్వడం తో పాటు తన స్నేహితులైన కొందరు దాతలను కూడా కొందరిని



పరిచయం చేసి తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. తన తల్లి దండ్రులైన శ్రీ చింతోజు గురుబ్రహ్మాం – రాజ్యలక్ష్మి గార్ల కనిష్ఠ కుమారుడైన శ్రీ చింతోజు మాధవరావు చేసిన సేవలను గుర్తించి 2018 లో భారత ప్రభుత్వం ఉమ్మడి తెలుగు రాష్ట్రాల తరపున అప్పటి కేంద్ర హెూంమంత్రి శ్రీ రాజ్ నాథ్ సింగ్ చేతులమీదుగా ఇండియన్ పోలీస్ మెడల్ ను కూడా బహూకరించింది. పేద ప్రజలకు అందుబాటులో ఉండటమే కాక వివిధ సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనే శ్రీ చింతోజు మాధవరావు



మరియూ వారి సతీమణి రాధా రమణి రెండు రోజుల క్రితమే బోనకల్ మండల తహసీల్దార్ ఆఫీసుకి కూలింగ్ వాటర్ డిస్పెన్సర్ ని బహుకరించారు.శ్రీ సీతారామ చంద్రస్వామి వారి ఆలయ నిర్మాణమునకు గాను ప్రతిరోజూ ప్రచారం చేస్తున్న శ్రీ ఫణి ఊటుకూరుని అభినందిస్తూ మాధవరావు దంపతులు భద్రాచలం శ్రీ సీతా రామ చంద్ర స్వామి వారి శేష వస్త్రాన్ని ఫణి కి బహుకరించారు.

## గుత్తా అంటేనే సేవ సేవా కార్యక్రమాలు అంటే గుత్తా

– గుత్తా వెంకటేశ్వర్లు సేవలు కొనసాగుతున్నాయి.

ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో నవంబర్ 23 (తెలంగాణ పత్రిక)



ఖమ్మం జిల్లా. రఘునాథపాలెం మండలం: చిమ్మపూడి గ్రామంలో ఎవరైనా నిరుపేదలు మరణిస్తే వారి కుటుంబాన్ని పరామర్శించి తనవంతు సహాయంగా 50 కేజీల బియ్యాన్ని అందిస్తున్న ఖమ్మం జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి చిమ్మపూడి గ్రామ మాజీ ఉపసర్పంచ్ గుత్తా వెంకటేశ్వర్లు, ఈమధ్యనే మరణించిన కాంపాటి కమలమ్మ కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యాన్ని అందించడం జరిగింది ఇంకా ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ వార్డు నెంబర్లు. గుండ్ల ముత్తయ్య, కాలింగి వీరబాబు, రాచర్ల రామ్మూర్తి, కమలమ్మ, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు నారపాక సిల్వా రాజు, ఆరెంపుల. వెంకన్న, ఏసోబు, కాంపాటి వెంకన్న, శ్రీను,మోదుగు భాస్కర్ రావు,సుందర్ రావు, ఆనందరావు, వీరయ్య, కన్నం. కృష్ణయ్య, మరియదాసు, మధు పాల్గొనడం జరిగింది ఎప్పటినుంచో ఎంతో మందికి ఏదో విధంగా సహాయపడుతున్న ఉప సర్పంచ్ సేవలను గ్రామ ప్రజలు అభినందించడం జరిగింది.

## చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్ట భూమి పూజ ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ ప్రతినిధి నవంబర్ 23:(తెలంగాణ పత్రిక):-



ఈరోజు మిర్యాలగూడ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్ట భూమి పూజ కార్యక్రమంలో మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహా వీరుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ కీర్తినీ భవిషత్తు తరాలకు తెలియజేసేలా వారి విగ్రహాన్ని ప్రతిష్టించడం అభినందనీయం అన్నారు. సనాతన ధర్మం కోసం వారు చేసిన పోరాటం ప్రతిఒక్కరికి స్ఫూర్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త గుడిపాటి నవీన్, ధర్మశాస్త్ర పీఠం గురుస్వామి మాధవ రాజు స్వామి, మరియు విజయ్ స్వామి, వెంకటేష్ స్వామి, ఉదయ్ స్వామి, సందీప్ స్వామి, నాగేశ్వరరావు స్వామి, శ్రీను స్వామి, మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవం, ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ

– పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- నవంబర్ 23. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):

మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండల కేంద్రం ఎంపిడిఓ కార్యాలయం రైతు వేదికలో ఇందిరమ్మ మహిళా శక్తి చీరలను పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 18 ఏళ్ళు నిండిన ప్రతి మహిళ కు తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ మహిళా శక్తి చీరలను అందిస్తుందని మంత్రి సీతక్క అన్నారు. తదానంతరం స్థానిక కొత్తగూడ మండల కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భం గా మంత్రి సీతక్క మాట్లాడుతూ... రైతులు పండించిన ప్రతి గింజను కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొంటుందని,



కొనుగోలు కేంద్రాల ద్వారా కొన్న ప్రతి కింటాకు 2389 రూపాయలతో పాటుగా, బోనస్ 500 కలిపి మొత్తం 2889 రూపాయలను, తెలంగాణ రాష్ట్ర రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లిస్తుందని అన్నారు. రైతులందరూ మధ్య దళారుల బారిన పడకుండా ఈ కొనుగోలు కేంద్రాలను సక్రమంగా ఉపయోగించుకోవాలని రైతులకు తెలియజేశారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలోని వరి ధాన్యాన్ని,



17% తేమ శాతం నుండి దిగువ కలిగిన, తేమ శాతం వరి ధాన్యాన్ని రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రం వారికి సూచించారు. ఈ కార్యక్రమాలలో ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, గ్రామాల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్ర స్థాయి లోకి వేళ్లి క్షుద్ర పూజలపై అవగాహన కార్యక్రమం

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక- నవంబర్ 23:-

ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గంలోని ఇచ్చోడ మండల కేంద్రంలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో భాగంగా ఆదివారం రోజునా ఇటివల నిమ్మకాయలు, గుడ్డు, పసుపు, కుంకుమ, అడ్డదిడ్డమైన ముగ్గులు గీసి, దానిలో అవి వేసి కాలనీ వాసులను భయభ్రాంతులకు గురి సేసె చేతబడి ఆనవాళ్ళతో ప్రజలు భయాందోళనకు గురి అవుతుంటే జనవిజ్ఞాన వేదిక జిల్లా కమిటీగా వెళ్లి అక్కడ అవగాహన కల్పించి ప్రజలలో ఉన్న భయాందోళన తొలగించడం జరిగింది. మాయలు మంత్రాలు లేవు ఉన్నదంతా సైన్స్ మాత్రమే అని చెప్పి అలాంటి వాటికి భయపడకుండా ధైర్యంగా ఉండాలని చెప్పి ఇలాంటి సంఘటలు మనల్ని భయపెట్టడానికి కొందరు కావాలని చేస్తారు తప్ప అలాంటి వాటికి ఎలాంటి శక్తులు లేవని చెప్పిన జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి నూతుల రవీందర్




అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెంటపర్తి ఊశన్న ,జిల్లా నాయకులు యు గంగన్న, ఎస్ గంగయ్య, శ్యాంసుందర్ ,గ్రామ పెద్దలు అన్నేల లక్ష్మణ్ మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కార్ ప్రతిష్టాత్మకంగా చేపట్టినఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం

నవంబర్, 23 ఆముదాలపాడు (తెలంగాణ పత్రిక)

జోగులంబ జిల్లా మనపాడు మండలంలో ఆముదాలపాడు గ్రామంలో ఇందిరమ్మ చీరల పంపిణీఏఐసీసీ సెక్రటరీ మాజీ ఎమ్మెల్యేఎస్ ఏ సంపత్ కుమార్ ఆదేశాల మేరకు పెద్ద ఆముదాలపాడు గ్రామంలోయూత్ కాంగ్రెస్ మానపాడు మండల అధ్యక్షులు కే శేఖర్ గ్రామ అధ్యక్షులు కే రవి చేతుల మీదుగా ప్రారంభం



చేయడం జరిగింది మహిళలకు పెద్దపీట వేసిన ప్రభుత్వం ఏదైనా ఉంది అంటే అది కేవలం కాంగ్రెస్ మాత్రమే అని మహిళలకుఎన్నో విధాలుగా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని గ్రామ అధ్యక్షుడు తెలియజేశారు ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ గ్రామనాయకులు కే నాగరాజు కాంట్రాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి మహిళాసంఘాల బుక్ కీపర్ కాంతయ్య గ్రామ మహిళలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఇందిర మహిళా శక్తి చీరలు పంపిణీ

**నార్సింగి నవంబర్ 23 తెలంగాణ పత్రిక**

మెదక్ జిల్లా నార్సింగి మండలంలోని అన్ని గ్రామలలో ఆదివారం ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా డ్వాక్రా మహిళా సంఘ సభ్యులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కానుకగా గ్రామ మహిళా సంఘం,మండల కాంగ్రెస్ నాయకులు,ఐకేపీ సిబ్బంది ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరలు మహిళలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో కోటి మంది మహిళలకు చీరలు అందించడం మహిళల సాధికారతే లక్ష్యంగా,వారిని కోటీశ్వరులను చేయడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆశయమని అదే దిశగా ప్రజాపాలన కోనసాగ ుతుందని వారు అన్నారు.18 సం నిండిన ప్రతి ఆడపడుచుకు చీర అందనుందన్నారు.కాంగ్రెస్



ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల కు ఉచిత బస్ సర్వీస్,రేషన్ కార్డులు,ఉచిత రేషన్ సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు,మహిళా క్యాంటీన్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు,సోలార్ ప్లాంట్ల ఏర్పాటు వంటి అనేక సంక్షేమ పథకాల్ని ప్రారంభించి మహిళల ఆర్థికంగా ఎదగడానికి వారి అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం తోడ్పాటునందిస్తుందన్నారు. చీరల నాణ్యత విషయంలో రాజీ పడకుండా మహిళ మంత్రులు సీతక్క, సురేఖలు తయారీ పరిశీలించారన్నారు.ఓకె రంగుతో నాణ్యత తో కూడిన చేనేత చీరలు అందించడం పట్ల మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు.కోటి మహిళలకు చేనేత చీరలు అందించే ఉద్దేశంతో పథకాన్ని ప్రవేశపెట్టి చేనేత కార్మికులకు అండగా ప్రజా ప్రభుత్వం ఉందనడానికి ఇదే నిదర్శనమన్నారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి యాదగిరి యాదవ్,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి,మాజీ టెలికాం బోర్డు మెంబర్ రాజేష్,వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ లకు సర్పంచ్ ఎన్నికల రిజర్వేషన్ లలో తీరని అన్యాయం

**భీమారం,నవంబర్ 23, తెలంగాణ పత్రిక:**

సర్పంచ్ ఎన్నికల్లో బీసీ ల రిజర్వేషన్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని భీమారం మండల కేంద్రానికి చెందిన బీసీ నాయకులు ఆందోళన చెందారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీల జనాభా 60 శాతం పైగా ఉన్న,బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 9ని మొన్నటికి మొన్న విడుదల చేసిందనీ, ఈ రిజర్వేషన్లను రాజ్యాంగబద్ధంగా అమలకు ఎలాంటి ప్రయత్నాలు చేయకుండా మళ్లీ ఇప్పుడు తొమ్మిది జీవోను రద్దు చేసి బీసీ రిజర్వేషన్లను 22% పరిమితం చేస్తూ 46 జీవో తీసుకొచ్చి బీసీల రాజకీయ అంచవేతకు పాల్పడుతున్నారు అని రాష్ట్రంలో రెడ్లను ఎక్కువ మంది సర్పంచులుగా చేసి, సర్పంచ్ నుండి ముఖ్యమంత్రులుగా, కేంద్ర మంత్రులుగా ఉన్న వారి ప్రయోజనాల కోసమే జీవో నెంబర్ 46 ఉపయోగపడుతుందని ఈ జీవో బీసీలకు రాజకీయంగా ఉరితాడు లాంటిదని బిజెపి,కాంగ్రెస్ పార్టీలు రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల బిల్లుకు అసెంబ్లీలో మద్దతు పలికారని, రాష్ట్ర బంద్



లో భాగస్వామ్యం అయ్యారని, ఇదే స్ఫూర్తితో జాతీయ పార్టీలు అయిన వీరు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పార్లమెంటులో 42 శాతం రిజర్వేషన్ల బిల్లును ఆమోదింప చేయడానికి ప్రయత్నం చేసి ఉంటే రాజ్యాంగ సవరణ ద్వారా బీసీలకు పెద్ద అబద్ధంమైన రిజర్వేషన్లు అమలు జరిగే అవకాశం ఉండేదని, కానీ ఏమి ప్రయత్నించకుండా రిజర్వేషన్ల విషయంలో రెండు పార్టీలు కలిసి బీసీలను బలి పశువు చేశారని అన్నారు. జీవో నెంబర్ 46 ను తక్షణమే రద్దు చేయాలని, జీవో నెంబర్ 9 మాత్రమే అమలు చేయాలి జీవో నెంబర్ 46 విడుదలను వ్యతిరేకిస్తూ జీవో ప్రతులను దగ్ధం చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తమ నిరసనను తెలియజేయడం జరిగింది. అంతేకాకుండా మంచిర్యాల జిల్లాలో 306 గ్రామ పంచాయతీలకు 23 గ్రామ పంచాయతీలను, చెన్నూరు నియోజకవర్గంలో 101 గ్రామ పంచాయతీలకు గాను కేవలం 3 గ్రామ పంచాయతీలను మాత్రమే బీసీలకు రిజర్వేషన్లు కేటాయించారు. ఈ లెక్కక న కనీసం 3% కూడా బీసీలకు కేటాయించలేదు ఇక బీమారం మండలంలో 11 గ్రామ పంచాయతీలకు గాను ఒక్క గ్రామ పంచాయతీని కూడా బీసీకి కేటాయించకుండా బీసీలకు తీవ్రమైన అన్యాయం చేయడం జరిగిింది. ఈ విషయంలో భీమారం మండలంలోని అన్ని బీసీ కులాల బీసీ నాయకులంతా ఒక్కటిగా పోరాడి బీసీలకు జనాభా ప్రకారం విద్యా ఉద్యోగ రాజకీయంగా అన్ని రంగాలలో రిజర్వేషన్లను అమలుచేసేదాకా ఈ పోరాటం జరుగుతుందని భవిష్యత్తు కార్యచరణ రూపొందించడం జరిగింది.ఈ కార్యక్రమం లో బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# వ్యక్తి పై బూతులు తిడుతూ దాడికి పాల్పడిన గుడిహత్నూర్ పిఎసిఎస్ సెక్రటరీ పై కేసు నమోదు

**-శుక్రవారం అర్ధ రాత్రి జరిగిన సంఘటన.**

**బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-నవంబర్ 23 :-**

అదిలాబాద్ టు టౌన్ ఇన్స్పెక్టర్ కె నాగరాజు మద్యం సేవించి బాధితునితో విచక్షణారహితంగా ప్రవర్తించిన నిందితుని వివరాలు కేంద్రే పండరి (45) తండ్రి. రాంహరి, అగ్రికల్చర్ సెక్రటరీ. మార్కెట్ యార్డ్.శుక్రవారం రాత్రి మార్కెట్ యార్డ్ నందు జైనథ్ కు చెందిన సండే మహేష్ అనే వ్యక్తితో మద్యం సేవించి దుర్భాషలాడి గొడవకు దారితీసిలా ప్రవర్తించిన గుడిహత్నూర్ పిఎసిఎస్ సెక్రటరీ



కేంద్రే పండరి పై బాధితుని ఫిర్యాదు మేరకు ఆదిలాబాద్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయిందని సీఐ కె నాగరాజు తెలిపారు. నిందితునిపై అర్ధరాత్రి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ చేయగా మద్యం సేవించినట్లు తెలిసిందన్నారు. మద్యం సేవించి రైతులతో హిస్టారీతిగా ప్రవర్తించే వారిపై పోలీసు చర్యలు తప్పవు అన్నారు.

# కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే ఎత్తి వేయాలి

**-కార్పొరేట్లకు కొమ్ముకాసేలా 4 లేబర్ కోడ్లు**

**-తెలంగాణ మున్సిపల్ సంఘం రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి**

**రాజేంద్రనగర్ ప్రతినిధి నవంబర్ 23 తెలంగాణ పత్రిక.**

తెలంగాణ రాష్ట్ర కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) మండల కార్యదర్శి టి.ఆనంద్ ఆధ్వర్యంలో అరంఘర్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు.అనంతరం నరేంద్ర మోడీ దిష్టిబొమ్మని దహనం చేసారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ మున్సిపల్ సంఘం రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి హాజరై వారు మాట్లాడుతూ భారతదేశం లోని గత పది సంవత్సరాలుగా ఏఐటియుసి మరియు ఇతర కార్మిక సంఘాలను కలుపుకొని 106 సంవత్సరాలుగా భారతదేశంలో కార్మికులు పెద్ద ఎత్తున పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి.నాలుగు లేబర్ కోడులను తీసుకువచ్చి అన్ని రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు మరణ శాపంగా విధించడాని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు . దేశంలో ఎనిమిది గంటల పని విధానం అమలవుతున్న సందర్భంలోనే ప్రైవేటు రంగంలో 12 నుంచి 14 గంటలు పని ప్రైవేటు రంగాలలో చేయించుకుంటున్న విషయం భారతదేశంలోని అందరికీ తెలిసినదే.



కార్మికులకు ఎలాంటి రక్షణ లేకుండా పని భద్రత లేకుండా గుర్తింపు లేకుండా ఉన్న సందర్భంలో చట్టాలని తొలగించి లేబర్ కోడ్ల ద్వారా దేశంలోని 12 గంటలు పని చేయాలని చెప్పడం దేశ ప్రధానమంత్రి కి సిగ్గుచేటు అని అన్నారు. దేశంలోనీ మహిళలు ఉదయం విధులు నిర్వహించిన సందర్భంలోనే మహిళల పైన అఘాయిత్యాలు జరుగుతున్న ఈ పరిస్థితులలో మూడు పూటలు పనిచేయాలని చెప్పడం మంచి పద్ధతి కాద అన్నారు. కార్మికులకు వారాంతపు సెలవులను రద్దు చేసి నెలకు 30 రోజులు పని చేస్తేనే బోనస్ కు అరవులని చెప్పటం అంటే కార్మికుల సెలవులను కాల రాయడమే అని అన్నారు. ఈ యొక్క కోడ్లు కార్మికుల వ్యతిరేక చర్య అని అన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం భారతదేశంలోని కార్మికులకు మేలు చేయాలని అనుకుంటే వారి వేతనాలు పెంచి పని భద్రత కల్పించి యూనియన్ పెట్టుకునే హక్కులను కల్పిస్తూ ఈపీఎఫ్, ఈఎస్ఐ లాంటి సౌకర్యాలను కల్పించే పద్ధతిలో ఉండాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని కేంద్ర ప్రభుత్వానికి కార్మికులు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఏ.రాజు, ఈ.సాయిలు, నరేష్, రంజిత్, శ్రీను, సంతోష, శంకరమ్మ, పద్మమ్మ, అనిత, లక్ష్మి, కమలమ్మ, మంగమ్మ, తదితరులు కార్మికులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక ఉన్నతితో రాష్ట్ర ప్రగతి సాధ్యం

**- రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీ**



**కామారెడ్డి ,నవంబర్ 23, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి నియోజకవర్గం మాచారెడ్డి మండల కేంద్రంలో "మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి" కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ మహిళలకు చీరలు అంద చేశారు. మహిళల ఆర్థిక, సామాజిక ప్రగతి రాష్ట్ర అభివృద్ధికి బలమైన పునాది అని తెలిపారు.

## రైలు పట్టాలు దాటుతుండగా గొర్రెలను ఢీకొన్న రైలు

**కామారెడ్డి , నవంబర్ 23, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

రోజు మాదిరిగానే గొర్రెలను మేతకు తీసుకుపోయిన కాపారులు రైలు పట్టాలు దాటిస్తుండగా ఎక్స్ ప్రెస్ రైలు వచ్చి గొర్రెల మందను ఢీ కొనడంతో సుమారు వంద గొర్రెలు మృత్యువాత పడ్డాయి. కాగా గొర్రెలు మేపుతున్న వాటి యజమాని రైలు వస్తున్న విషయాన్ని గమనించి ఆకస్మాత్తుగా పక్కనే గల వాగులో దూకేశాడు. ఈ ఘటన ఆదివారం మధ్యాహ్నం కామారెడ్డి జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లి కి చెందిన దర్శపు సుధాకర్ (35) అనే వ్యక్తి మరో వ్యక్తితో కలిసి గొర్రెలు మేపడానికి కామారెడ్డి శివారులోని ఫైర్ స్టేషన్ సమీపంలో గల రైల్వే బ్రిడ్జి (గరండాల్) వద్ద మేపుతున్నారు. రైలు వచ్చే విషయాన్ని పసిగట్టకుండానే గొర్రెలను పట్టాలను దాటిస్తుండగా ఒక్కసారిగా రైలు వచ్చి గొర్రెల మందను ఢీకొంది. దీంతో పక్కనే ఉన్న సుధాకర్ రైలు తనను కూడా ఢీకొంటుందేమోనని భయపడి పట్టాల పక్కనే గల వాగులో ఆకస్మాత్తుగా దూకేశాడు. ఈ ప్రమాదంలో సుమారు వంద వరకు గొర్రెల మృతి చెందాయి. అయితే సుధాకర్ వాగులో పడిపోవడంతో అతని ఆచూకీ కోసం గజ ఈతగాళ్లతో గాలించగా సాయంత్రం శవం లభ్యమైంది. ఈ మేరకు రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నారు.

## శ్రీ సత్య సాయి బాబా జన్మదిన వేడుకలు



**తెలంగాణ దినపత్రిక. బోధన్ నవంబర్ 23.**

బోధన్ పట్టణంలోని శ్రీ సత్య సాయి బాబా సేవ సమితి ఈరోజు ఉదయం 5 గంటలకు ఓంకార సుప్రభాతం నగరంలోని పలు వీధులలో తిరుగుతూ చేయడం జరిగింది. అనంతరం సత్సంగంలో పల్లకి సేవ నిర్వహించారు. అలాగే సత్య సాయి బాబా జన్మదిన సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో జన్మదిన సందర్భంగా రోగులకు పులిహోర, పండ్ల పంపిణీ చేయడం జరిగింది. సాయంత్రం సంస్కృత కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందరు. ఈ కార్యక్రమంలో సత్యసాయి బాబా ట్రస్ట్ భక్తులు పాల్గొన్నారు.

## నియోజకవర్గం లో పలు వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు



**మిర్యాలగూడ ప్రతినిధి// నవంబర్ 23:(తెలంగాణ పత్రిక):-**

మిర్యాలగూడ నియోజకవర్గం పరిధిలో పట్టణంలో జరిగిన వివిధ ఫంక్షన్ హాల్ లో వివాహ మరియు శుభకార్యాలకు మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్ రావు మరియు తిప్పన విజయసింహారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దుర్గంపూడి నారాయణరెడ్డి, ఎడవెల్లి శ్రీనివాసరెడ్డి, ఆంగోతు హాతిరాం నాయక్, పడగపాటి పెద్ద కోటిరెడ్డి, కటికం సైదులు రెడ్డి, ఎండి. షోయబ్, బాల సత్యనారాయణ, సోము సైదిరెడ్డి, ధనావత్ బాలాజీ నాయక్, కుర్ర శ్రీను నాయక్, రఫీ భాయ్, రామావత్ వినోద్ నాయక్, బైరం గోపి, మాలావత్ రవీందర్ నాయక్, గోపాలకృష్ణ, హనీమిరెడ్డి, అనిల్ నాయక్, గజ్జల వెంకటరెడ్డి తదితరులు ఉన్నారు.